WWW.nindam.co.in

తెలుగు దినపత్రిక

# నినాదం

నిఖార్సైన జర్నలిజం

గురువారం, ఏప్రిల్ 25, 2024 | సంపుటి - 20 | సంచిక 224 | వెల - 6 | పేజీలు - 12

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar.

## ఇంటర్ ఫలితాలు వెల్లడి

- ఫస్టియర్‌లో 60.01 శాతం, సెకండియర్‌లో 64.19 శాతం ఉత్తీర్ణత

### మళ్లీ బాలికలదే పైచేయి

- మే 24 నుండి అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ
- ఏప్రిల్ 25 నుంచి మే 2వ తేదీ వరకు ఫీజు చెల్లింపు
- ఇంటర్‌లో ఫెయిల్.. ఇద్దరు అమ్మాయిల బలవన్మరణం




హైదరాబాద్(నినాదం): తెలంగాణలో ఇంటర్మీడియట్ పరీక్షల ఫలితాలు వెల్లడయ్యాయి. బుధవారం ఉదయం 11 గంటలకు నాంపల్లిలోని ఇంటర్మీడియట్ బోర్డు కార్యాలయంలో విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం, బోర్డు కార్యదర్శి శృతి ఓజా ఇంటర్ ఫలితాలను వెల్లడిరచారు. ఇంటర్మీడియట్ ఫస్ట్, సెకండ్ ఇయర్స్‌కు సంబంధించిన ఫలితాలను ఒకేసారి విడుదల చేశారు. ఫస్టియర్‌లో 60.01 శాతం, సెకండియర్‌లో 64.19 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు.

తరువాయి 3లో..

## నేడు అమిత్ షా రాక

సిద్ధిపేటలో ప్రచార సభ ఖరారు

నెలాఖరులో ప్రధాని మోడీ పర్యటన



వివరాలు 3లో..

# రంజిత్ రెడ్డిపై రగులుతున్న క్యాడర్





## చేవెళ్లలో కాంగ్రెస్‌కు ఎదురుగాలి

- కొండా వైపు అందరి చూపు
- ప్రతీకారానికి బిఆర్ఎస్ వ్యూహం
- పట్నం మద్దతుదార్లు అటేనా..?

వికారాబాద్ జిల్లా ప్రతినిధి, నినాదం న్యూస్:

ఏడు ముఖ్యమైన అసెంబ్లీ నియోజకవర్గాలతో ఎంతో కీలకమైన పార్లమెంటు నియోజకవర్గం గా పేరుపొందిన చేవెళ్ల లోక్ సభ స్థానంలో ఈసారి గెలిచేదెవరు.. అటు ఇటు తిరుగుతూ మళ్లీ బరిలో ఉన్న రంజిత్ రెడ్డి ఒకవైపు.., బిజెపి నుండి బరిలో ఉన్న కొండా విశ్వేశ్వర్ రెడ్డి మరోవైపు.. బీసీ నేతగా గుర్తింపు ఉండి టిఆర్ఎస్ నుంచి బరిలో ఉన్న కాసాని జ్ఞానేశ్వర్ ఇంకోవైపు రంగంలో దిగారు. గత ఎన్నికల్లో తమ పార్టీ నుండి గెలిచిన రంజిత్ రెడ్డి తమను మోసం చేసి కాంగ్రెస్ లో చేరి ఇప్పుడు టికెట్ సంపాదించి కాంగ్రెస్ అభ్యర్థిగా బరిలో ఉండడంతో ప్రతీకారం కోసం టిఆర్ఎస్ పావులు కదుపుతోంది. రంజిత్ రెడ్డి గతంలో వ్యవహరించిన తీరు, మొన్న అసెంబ్లీ ఎన్నికల్లో ప్రస్తుత స్పీకర్ ప్రసాద్ కుమార్ పట్ల అవలంభించిన తీరు క్యాడర్ ను అయోమయానికి గురిచేసింది. ఈ క్రమంలో రంజిత్ రెడ్డి పై క్యాడర్ చాలా గుర్రుగా ఉన్నట్టు తెలుస్తున్నది.

### వర్గపోరు షురూ..

పార్లమెంటు ఎన్నికలు సమీపించిన వేళ చేవెళ్ల నియోజకవర్గం లో రాజకీయ సమీకరణలు ఆశ్చర్యానికి గురిచేస్తున్నాయి. వికారాబాద్, తాండూర్ కాంగ్రెస్ లో వర్గపోరు మొదలైంది. సీనియర్లు పార్టీ అధికారంలోకి రావడానికి ఎంతో కష్టపడ్డామని కొత్తగా చేరికలను జీర్ణించుకోలేకపోతున్నారు. పైగా రంజిత్ రెడ్డి వికారాబాద్ లో స్పీకర్ ఓటమికి విశ్వ ప్రయత్నాలు చేశారు. కాంగ్రెస్ క్యాడర్ కడుపు మంటతో ఈరోజు ఒకవేళ ప్రసాద్ కుమార్ ఓడిపోయి ఉంటే ప్రధాన కారకుడు రంజిత్ రెడ్డి అయ్యేవాడని, అలాంటి వ్యక్తికి సపోర్ట్ చేసే ప్రసక్తే లేదని, తమ పదేళ్ల పోరాటానికి విలువ లేకుండా చేసేవారని, అలాంటి నాయకుడికి ఎట్టి పరిస్థితుల్లో పనిచేసేది లేదని మొన్న జరిగిన బూత్ లెవెల్ కార్యక్రమంలో గట్టి వాదనే వినిపించారు. ఐతే స్పీకర్ వాగ్దానంతో కొంచెం వెనక్కి తగ్గారు.

### చేవెళ్ల స్టోరీ ఇది

పార్లమెంట్ ఎన్నికలవేళ చేవెళ్లలో విభిన్నమైన రాజకీయ నేపథ్యంతో ఊహకందని రాజకీయ కథలు చోటు చేసుకుంటున్నాయి. చేవెళ్ల పార్లమెంట్ ఆవిర్భావ అనంతరం 2009 లోఎన్నికల్లో ఇక్కడ నుండి కీర్తిశేషులు జైపాల్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ ఎంపీగా గెలుపొంది కేంద్ర మంత్రిగా ప్రాతినిధ్యం వహించారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర అవతరణతో 2014 లో బిఆర్ఎస్ నుండి కొండా విశ్వేశ్వర్ రెడ్డి ప్రాతినిధ్యం వహించారు. పదవి కాలం ముగిసే సరికి కొండా విశ్వేశ్వర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా 2019 లొ పోటీలో నిలువగా, టిఆర్ఎస్ పార్టీ నుండి గడ్డం రంజిత్ రెడ్డి గెలుపొందారు. ప్రస్తుతం 2024లో జరుగుతున్న ఈ పార్లమెంట్ ఎన్నికల్లో ఈ నేతలు కండువాలు మార్చి

తరువాయి 3లో..

## రేవంత్ సవాల్‌ను స్వీకరిస్తా

హామీలు అమలు చేస్తే ఎమ్మెల్యేగా రాజీనామా

మళ్లీ ఎన్నికల్లో పోటీ కూడా చేయను

సిద్దిపేట బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు వెల్లడి



వివరాలు 3లో..

## ఊపందుకున్న నామినేషన్ల ఘట్టం

నేటితో ముగియనున్న గడువు

మెదక్, జహీరాబాద్‌లలో బిఆర్ఎస్ అభ్యర్థుల నామినేషన్లు




హైదరాబాద్ (నినాదం): ఎన్నికల నామినేషన్ల ఘట్టం గురువారంతో ముగియనుంది. దీంతో అభ్యర్థులు నామినేషన్లు వేసే పనిలో పడ్డారు. కొందరు మరోమారు సెట్లను సమర్పిస్తున్నారు. తెలంగాణ రాష్ట్రంలోని 17 లోక్‌సభ స్థానాలకు నాలుగో విడత ఎన్నికల్లో భాగంగా మే నెల 13న పోలింగ్ జరగనుండటంతో.. నామినేషన్‌ల ప్రక్రియ కొనసాగుతున్నది. ఈ నెల 18 మొదలైన నామినేషన్‌లకు రేపటితో గడువు ముగియనుంది. గడువు ఒక్కరోజే ఉండటంతో పెద్ద సంఖ్యలో నామినేషన్‌లు దాఖలవుతున్నాయి. బుధవారం మెదక్ లోక్‌సభ స్థానానికి బీఆర్ఎస్ అభ్యర్థి వెంకట్రాంరెడ్డి సెట్ 1 నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా వెంకట్రాంరెడ్డి వెంట సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్,

తరువాయి 3లో..

## దేవుళ్ల పేరుతో హామీ లిచ్చి మోసం చేస్తారు

మేం దేశం కోసం హామీలిచ్చి పోరాడుతున్నాం

సిఎం రేవంత్ హామీలపై బండి సంజయ్ విమర్శలు



కరీంనగర్ (నినాదం): ముఖ్యమంత్రి ఎక్కడికిపోయినా దేవుడి మీద ఒట్టేసి హామీలను అమలు చేస్తామని ప్రకటిస్తున్నారని బిజెపి కరీంనగర్ అబ్యర్థి బండి సంజయ్ అన్నారు. గద్వాల పోయి జోగులాంబ అమ్మవారి మీద ఒట్టేస్తరు. యాదాద్రి పోయి లక్ష్మీ నర్సింహస్వామి మీద ఒట్టేస్తరు..వరంగల్ పోయి భద్రకాళి అమ్మవారి మీద ఒట్టేస్తరు.. నేను మాట్లాడితే తప్పని

తరువాయి 3లో..

## సమస్యలు తీర్చకుంటే పార్లమెంట్ ఎన్నికల్లో ఓటెయ్యం

ఏ పార్టీ నాయకులూ రావోద్దంటు గ్రామస్తుల తీర్మానం

కాంగ్రెస్ ప్రభుత్వంలోనైనా న్యాయం జరిగేనా అని ఎదురుచూపులు



వివరాలు 4లో..

మంచిర్యాల ప్రతినిధి (నినాదం న్యూస్) తమ గ్రామంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించకుంటే రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో తాము ఓటెయ్యమంటు తీర్మానించుకున్నారు మంచిర్యాల జిల్లా కోటపల్లి మండలంలోని రాజారాం గ్రామస్తులు.



## కమీషన్ల కక్కుర్తే కాళేశ్వరాన్ని ముంచింది

### లక్ష కోట్లు సంక్షేమ పథకాలకు కేటాయిస్తే పేదలకెంతో మేలు జరిగేది

- మేడిగడ్డ బ్యారేజ్ పిల్లర్లు కుంగిపోతే బీఆర్ఎస్ నాయకత్వం తేలికగా మాట్లాడింది
- ఒడేడు బ్రిడ్జి కూలిన ఘటనపై విచారణ జరిపిస్తాం
- ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు

కాళేశ్వరం ప్రాజెక్టు కోసం ఖర్చు చేసిన రూ. లక్ష కోట్లు సంక్షేమ పథకాలకు కేటాయిస్తే ప్రజలకు ఎంతో మేలు జరిగేదని ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. కమీషన్ల కక్కుర్తి తోనే కాళేశ్వరం ప్రాజెక్టులో నాణ్యత లోపించిందని ధ్వజమెత్తారు.

పెద్దపల్లి ప్రతినిధి, ఏప్రిల్ 24(నినాదం): కమాన్పూర్ మండల కేంద్రంలో బుధవారం బీఆర్ఎస్ పార్టీకి చెందిన నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో శ్రీధర్ బాబు మాట్లాడారు. లక్ష కోట్లతో కాళేశ్వరం ప్రాజెక్టు కట్టారని, నాణ్యత లోపంతో మేడిగడ్డ బ్యారేజీ ఫిల్లర్లు కుంగి పోయాయన్నారు. అవే లక్ష కోట్లు సంక్షేమ పథకాలకు కేటాయిస్తే ప్రజలకు డబుల్ బెడ్ రూములు, రేషన్ కార్డులు, గుంటనో,

తరువాయి 3లో..

## బిఆర్ఎస్‌కు ఓటేస్తే మూసీలో వేసినట్లే

దానం గెలుపు ఖాయం..

- కేంద్రంలో మంత్రి కూడా ఖాయం
- కిషన్ రెడ్డి గెలిచినా చేసిందేమీ లేదు
- హైదరాబాద్‌కు వరదలొస్తే కానరాని మంత్రి
- సికింద్రాబాద్ ప్రచారంలో సిఎం రేవంత్ వెల్లడి

వివరాలు 3లో..

బీఆర్ఎస్‌కు ఓటేస్తే బీజేపీకి వేసినట్టేనని, బస్తీలు బాగుపడాలంటే కాంగ్రెస్ కు ఓటెయ్యాలని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. సికింద్రాబాద్‌లో బీఆర్ఎస్ కు ఓటేస్తే మూసీ మురికి వాడలో వేసినట్లేనని విమర్శించారు. నిరుద్యోగులను, రైతులను ప్రధాని మోసం చేశారని మండిపడ్డారు.



### గన్ పేలి డిఎస్పీ మృతి

భద్రాచలం: ప్రమాదవశాత్తు తుపాకీ పేలడంతో సీఆర్‌పీఎఫ్ డీఎస్పీ మృతిచెందారు. ఈ ఘటన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పూసు గుప్ప 81వ బెటాలియన్‌లో చోటు చేసుకుంది. డీఎస్పీ శేషగిరిరావు కిందపడటంతో గన్ పేలింది. దీంతో ఆయన కు తీవ్రగాయాలయ్యాయి. స్థానిక ప్రభుత్వ ఆస్పత్రి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ డీఎస్పీ మృతి చెందారు.



## అసమర్థుల చేతుల్లో రాష్ట్రం ఆగం

కరెంట్, నీళ్లు ఇవ్వలేని దుస్థితి

బిఆర్ఎస్ హయాంలో కరెంట్ కష్టాలు లేవు

- మిగులు విద్యుత్ ఉండేలా చేసిన ఘనత మది
- రైతుబంధులో దగా.. రైతుబీమా ఉంటుందో.. ఊడుతుందో
- బిఆర్ఎస్‌ను మళ్లీ గెలిపిస్తేనే కొట్లాడగలుగుతాం
- మిర్యాలగూడ సభలో బిఆర్ఎస్ అధినేత కెసిఆర్


4లో

నల్గొండ బ్యూరో, (నినాదం న్యూస్ ) తెలంగాణలో అసమర్థులు రాజ్యాన్ని ఏలుతున్నారని బీఆర్ఎస్ చీఫ్ కేసీఆర్ మండిపడ్డారు. అడ్డగోలు హామీలు ఇచ్చి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందన్నారు. బుధవారం రాత్రి నల్గొండ జిల్లా మిర్యాలగూడలో పార్లమెంట్ ఎన్నికల ప్రచార కార్యక్రమం లో భాగంగా పోరుబాట ... రోడ్ షో ను మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కరరావు ఆధ్వర్యంలో నిర్వహించిన రోడ్ షోలో కెసిఆర్ మాట్లాడారు.

# అడ్డదిడ్డంగా చెన్నారం రోడ్డు



- నాసిరకంగా లెవలింగ్
- అంతటా ఎత్తువంపులు, మలుపులు
- 20 కోట్ల నిధులు మట్టి పాలు
- జాడ లేని అధికారులు



**పాలేరు ఏప్రిల్ 24(నినాదం న్యూస్):** తెలంగాణ ప్రభుత్వం సుమారు 20 కోట్ల మేర నిధులు కేటాయించి పనులు చేపట్టిన నేపథ్యం ఇది. నేలకొండపల్లి మండల పరిధిలోని చెన్నారం, జక్కేపల్లి, రాజేశ్వరపురం కూసుమంచి రైతాంగానికి, ప్రజలకు చిరకాల వాంఛ ఈ డబుల్ రోడ్డు నిర్మాణం. దీని కోసం తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ శాఖ మంత్రి చొరవతో నిధులు కేటాయింపులు జరిగి రోడ్డు నిర్మాణ పనులు జరుగుతున్నాయి.

**సుద్ధమట్టితో రోడ్డు భద్రమేనా?...** చెన్నారం నుండి జక్కేపల్లి, చెన్నారం నుండి పాలవరం గ్రామాలకు లింకు రోడ్లతో పాటు డబుల్ రోడ్డును నిర్మిస్తున్నారు. కాగా ఈ నిర్మాణ పనుల్లో నాసిరకం మట్టిని ఉపయోగిస్తున్నారని క్యూరింగ్ చేయకుండానే నిర్మాణం చేపట్టుతున్నారని, తీసివేసిన చెట్లపైనే మట్టి పోస్తున్నారని పరిసర గ్రామాల ప్రజలు ఆరోపిస్తున్నారు. ఒక్కొక్క చోట రోడ్డును వెడల్పుగాను ఒక్కొక్క చోట తగ్గించారని రైతులు ప్రజలు ఆరోపిస్తున్నారు. ప్రధానంగా చెన్నారంలోని రోడ్డు నిర్మాణ పనుల్లో నాసిరకం మట్టితో పాటు చెట్ల అవశేషాలను తొలగించకుండా మట్టి పోయించి రోలింగ్ పనులు చేస్తున్నట్లు ఆరోపణలున్నాయి. భవిష్యత్తులో ఈ రోడ్డు కుంగుబాటుకు గురి కావడం జరుగుతుందని పలువురు ఆరోపిస్తున్నారు. అనేక ప్రమాదాలు జరిగిన కాలువ కట్ట ఉన్నచోట మరింత ప్రమాద భరితంగా వెడల్పు తగ్గించి చెట్లు అవశేషాలు పైన మట్టి పోయించి రోలింగ్ పనులు చేస్తున్నట్లు గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. చెన్నారం గ్రామ పరిధిలో రెండు మూలమలుపుల వద్ద గతంలో అనేక మార్లు ప్రమాదాలు జరిగాయి. గ్రామస్తులు సూచన మేరకు రాష్ట్రమంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్పందించి నిధులు కేటాయించారు. అంత వరకు బాగానే ఉన్నప్పటికీ అక్కడక్కడ రోడ్డు విస్తీర్ణాన్ని తగ్గించివేశారని చెన్నారం గ్రామ ప్రజలు ఆరోపిస్తున్నారు. గ్రామ సమీపంలో పటేల్ బాబు పొలం వద్ద రోడ్డు నిర్మాణంలో హెచ్చు తగ్గులు చోటు చేసుకున్నాయని, దీనివల్ల భవిష్యత్తులో ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నట్లు గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. చెన్నారం రోడ్ లో కుడి ఎడమవైపున ఆర్ అండ్ బి నిబంధన ప్రకారం ఒకే కొలతల ప్రకారం రోడ్డు నిర్మాణ పనులు జరగాలని గ్రామస్తులు ముక్తకంఠంతో కోరుతున్నారు. అదేవిధంగా గతంలో ఉన్న రోడ్డుని వెడల్పు పెంచకుండా చదును చేసి నిర్మాణ పనులు కొనసాగించడంతో కాంట్రాక్టర్, అధికారులు తీరుపై ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఈ పరిసర గ్రామాలలో చెరుకు ప్రధాన పంటగా ఉన్న నేపథ్యంలో సమీపంలోని షుగర్ ఫ్యాక్టరీ కి ట్రాక్టర్ల ద్వారా లారీల ద్వారా చెరుకును రవాణా చేస్తూ ఉంటారు. దీంతో రోడ్డు హెచ్చుతగ్గులుగా ఉండటం వలన అనేక ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

**అనుమతులు లేకుండా దర్జాగా మట్టి సరఫరా..?...** అసలే నాసిరకం మట్టితో నిర్మాణాలు జరుగుతున్నాయంటూ ప్రజలు అసహనం వ్యక్తం చేస్తుండగా, మరోవైపు ఎటువంటి మైనింగ్ అనుమతులు లేకుండా పగలు రాత్రి తేడా లేకుండా మట్టిని బహిరంగంగా తరలిస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ రోడ్డు నిర్మాణ పనుల్లో కొందరు కాంట్రాక్టర్లు లోపాయికారిగా ఒప్పందాలు చేసుకొని దర్జాగా నాసిరకం నిర్మాణాలతో పాటు మట్టిని అక్రమంగా తరలిస్తున్నారని ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. ఇంత జరుగుతున్న గాని పర్యవేక్షించాల్సిన అధికారులు సైతం పట్టించుకోవటం లేదనే ఆరోపణలు ఉన్నాయి. భవిష్యత్ తరాల కోసం ఉపయోగపడాల్సిన సుమారు 20 కోట్ల రూపాయలు ప్రభుత్వ సొమ్ము వృధా అవుతుందనే ఆరోపణలు ఉన్నాయి.

## భవిష్యత్తులో రోడ్డు ముఖ్యం...



చెన్నారం రోడ్డు నిర్మాణ పనులు నాసిరకం మట్టిని ఉపయోగిం చడంపై గ్రామాల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చెన్నారం గ్రామ నివాసి, మాజీ ఎంపీపీ, రైతుసంఘం నాయ కులు రచ్చ నరసింహారావును నినాదంతో మాట్లాడుతూ.., భవి ష్యత్ తరాలకు ఉపయోగంగా రోడ్డు నిర్మాణ పనులు జరగాలని, రోడ్డు అన్ని చోట్ల ఆర్అండ్‌బి నిబంధన ప్రకారం కొలతలు ఉండాలని, చెట్లు తొలగించి సమర్థవంతమైన మట్టిని ఉపయోగించాలని ప్రభుత్వాన్ని కోరారు. రైతాంగానికి ప్రజలకు చిరకాల స్వప్నమైన డబుల్ రోడ్డు నిర్మాణ పనుల్లో నాణ్యతను పాటించాలని, ప్రమాదాలకు కారణమైన కాలువ కట్టవద్ద ప్రభుత్వ నిబంధనల ప్రకారం రోడ్డు నిర్మించాలని డిమాండ్ చేశారు.

## అత్యాచార కేసులో 20 ఏళ్ల జైలు శిక్ష

**కొమురం భీమ్ ఆసిఫాబాద్(నినాదం న్యూస్):** అత్యాచార కేసులో నిందితు డికి 20 సంవత్సరాల జైలు శిక్ష మరియు ఐదు వేల రూపాయల జరిమానా విధిస్తూ అసిఫాబాద్ జిల్లా సెషన్ కోర్ట్ ప్రధాన న్యాయమూర్తి ఎంవి రమేష్ తీర్పు ఇచ్చారు. ఆసిఫాబాద్ డి.ఎస్.పి సదయ్య గారు తెలిపిన వివరాల ప్రకారం అసిఫాబాద్ జిల్లా బాబా పూర్ గ్రామానికి చెందిన చంద్రి మౌనిక s/o చంద్రి దామోదర్ వయస్సు:17 సం, కులం ఎస్సీ(మాల) శ్రీ చైతన్య జూనియర్ కాలేజ్ అసిఫాబాద్ లో బైపిసి సెకండియర్ చదువుతుంది. ఆమెను తుంపెల్లి గ్రామానికి చెందిన పోలవేణి సాయి ఏ సాయి కుమార్ s/o భీమయ్య వయసు:23 సం. కులం: బీసీ(గొల్ల ) మాయ మాటలు చెప్పి మభ్యపెట్టి తేదీ 02.02.2019 నాడు కిడ్నాప్ చేసి శారీరకంగా లోబరుచుకున్నాడు. అంతకుముందు కూడా మౌనికను వివాహం చేసుకుంటానని చెప్పి ఆమెను అనేకసార్లు శారీరకంగా లోపరుచుకున్నాడు. మౌనిక తండ్రి చంద్రి దామోదర్ ని కులం పేరుతో దూషించాడు. తేది :03.02.2019 నాడు చంద్రి దామోదర్ ఆసిఫాబాద్ టౌన్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా అప్పటి ఐవోలు దయానంద్ రావు, డిఎస్పి సత్యనారాయణ గారు నిందితుడు పొలవేణి సాయిని అరెస్ట్ చేసి ఎఫ్ఐఆర్ నమోదు చేసి కోర్టులో హాజరుపరచగా పి పి జి.వి.ఎస్. ప్రసాద్ సాక్షులను విచారించగా నేరం చేసినట్టు రుజువు కావడంతో నిందితుడు పొలవేణి సాయి కి ipc sec 366,376(2)(n) ప్రకారం 20 సంవత్సరాల జైలు శిక్ష మరియు 5000 రూపాయలు చొప్పున జరిమాన విధించడం జరిగింది. కేసులో నిందితులకు శిక్ష పడేలా కృషి చేసిన ప్రస్తుత అసిఫాబాద్ డిఎస్పి సదయ్య, టౌన్ సిఐ సతీష్, కోర్టు అసిఫాబాద్ డివిజన్ లైజనింగ్ ఆఫీసర్ రామ్ సింగ్ కోర్ట్ సిబ్బందిని జిల్లా ఎస్పీ సురేష్ కుమార్ ఐపీఎస్ అభినందించారు.

## ఆసిఫాబాద్ ఆర్డీవో కార్యాలయంలో ఏ.సి.బి.తనిఖీలు!



**కొమురం భీమ్ ఆసిఫాబాద్ ప్రతినిధి( నినాదం న్యూస్):** కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కేంద్రం లోని ఆర్ డి. వో కార్యాలయం లో బుధవారం రోజున ఏ. సి. బి. డిఎస్పీ రమణ మూర్తి ఆధ్వర్యంలో తనిఖీలు నిర్వహించారు. జాతీయ రహదారి 363 భూముల సేకరణలో పలు అవకతకాలకు పాల్పడ్డట్టు, భారీ స్థాయిలో అక్రమాలకు, అవినీతికి జరిగినట్లు పలు పత్రికలలో పలు కథనాలు వచ్చినాయి. ఇంత భారీ స్థాయిలో జరిగిన అవినీతి అక్రమాలపై భాహిరంగగానే చర్చలు జరిగిన, సంబంధిత శాఖ అధికారులు ఎటువంటి చర్యలు తీసుకోకపోవడంతో, ఈ అవినీతి అధికారులకు టి.ఆర్.ఎస్. ప్రజా ప్రతినిధుల అండదండలు పుష్కలంగా ఉండడంతో ఇన్ని రోజులు దర్జాగా తీరగడం, అవినీతి నిరోధక శాఖ అధికారులు సైతం వారిపై ఎటువంటి తనిఖీలు, చర్యలు తీసుకో లేక పోయారు. ఇప్పుడు ప్రభుత్వం మారడంతో, ఈ అవినీతి, అక్రమాలలో పాలు పంచుకొన్నటువంటి ఒక వ్యక్తికి లావాదేవిలలో తేడాలు రావడం తో, అప్రూవర్ గా మారి ఏ. సి. బి. అధికారులకు పూర్తి వివరాలు ఇవ్వడంతో బుధవారం రోజున తనిఖీలు నిర్వహించారు. సంబందించిన ఫైల్ లను తమ వెంట తీసుకు వెళ్లినట్లు సమాచారం, ఈ అవినీతి అక్రమాల లలో పాల్గొన్న రెవిన్యూ అధికారుల గుండెల్లో రైళ్ళు పరిగెడుతున్నాయి. ముఖ్యంగా వో ఆర్డీఓ స్థాయి అధికారి, ఓ డూప్యూటీ తహసీల్దార్, ఓ సర్వేయర్ ఇందులో ఉన్నట్లు సమాచారం, తనిఖీలు ముగిసిన తరువాత ధర్యాప్తు అనంతరం పూర్తి వివరాలు బహిర్గతం అయ్యే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

## పాఠశాలల్లో భద్రత లేని ఆడపిల్లలు



**మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 24(నినాదం న్యూస్):** నేటి పురుషాధిక్య సమాజంలో ఆడపిల్లలకు ఎక్కడ కూడా భద్రతలేని పరిస్థితులు నెలకొన్నా యి. అందుకు ఉదాహరణే మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలోని తెలంగాణ రాష్ట్ర మైనార్టీ బాలికల వసతి గృహంలో ఈ నెల 21న బాలికల పట్ల అక్కడి వాచ్ మెన్ అసభ్యకరంగా ప్రవర్తించిన సంఘటన జిల్లా వ్యాప్తంగా సంచలనం రేకెత్తించింది. బాలికల తల్లిదండ్రులు వారి సమస్యలను గుర్తించి స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడంతో పోలీసులు పై కేసు నమోదు చేసి జైలుకు తరలించారు. దీంతో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారులు ఆ వాచ్ మెన్ ను విధులు నుండి తొలగించారు. అయితే ఆడపిల్లలు విద్యనభ్యసించే కళాశాలల్లో, హాస్టల్‌లలో వారికి భద్రత కరువైందనే విమర్శలు సర్వత్రా వ్యక్తం అవుతున్నాయి. సమాజంలో ఆడపిల్లను చూస్తే చాలు చిన్న పెద్ద తేడా లేకుండా వారి పట్ల అసభ్యంగా ప్రవర్తించడం, లైంగికంగా వేధించడం మితిమీరిన ఆవేశాలతో వారిపై భౌతిక దాడులకు పాల్పడడం లాంటి చర్యలు జరుగుతున్నా పట్టించుకునే నాధుడే కరువయ్యాడు. ఆడపిల్లల భద్రత పట్ల ఎన్ని చట్టాలు తీసుకొచ్చిన ఎన్ని మార్పులు చేసిన వారిపై లైంగిక దాడులు మాత్రం ఆగడం లేదు. సమాజంలో ఆడపిల్లల భద్రత విషయంలో ఎన్ని ప్రభుత్వాలు మారిన వారి భద్రత విషయంలో ఎలాంటి మార్పులు రావడం లేదనడంలో అతిశయోక్తి లేదు.దీంతో ఆడపిల్లలను బయటికి పంపించాలం టేనే తల్లిదండ్రులు భయం గుప్పిట్లో జీవనం సాగిస్తున్నారు. ఆడపిల్లల భద్రత రక్షణ విషయంలో సమాజంలో ఎన్నో విధాల ప్రదర్శనలు, నాటకాలు,చిత్రాలు తీసినప్పటికీ ఎక్కడో ఒకచోట ఆడ పిల్లలపై నిత్యం లైంగిక దాడులు, వేధింపులు జరుగుతూనే ఉన్నాయి. అందుకే ప్రభుత్వం ఆడపిల్లలు విద్యనభ్యసించే పాఠశాలల్లో,హాస్టల్లలో పూర్తి స్థాయిలో మహిళా ఉపాధ్యాయులను,వార్డెన్ లను నియమించాలని ఆడపిల్లల తల్లిదండ్రులు డిమాండ్ చేస్తున్నారు.

## నేడు బండి సంజయ్ నామినేషన్

### హాజరుకానున్న గుజరాత్ సీఎం, కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి

**కరీంనగర్, ఏప్రిల్ 24(నినాదం న్యూస్)** బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్ రేపు ఉదయం 11.30 గంటలకు కరీంనగర్ ఎంపీ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేయనున్నారు. ఈ కార్యక్రమానికి గుజరాత్ ముఖ్యమంత్రి భూపేంద్ర రజనీకాంత్ భాయ్ పటేల్, కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు జి.కిషన్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరుకానున్నారు. ఈ నేపథ్యంలో కరీంనగర్ లోని ఎస్సారార్ కాలేజీ నుండి రాజీవ్ చౌక్ మీదుగా టవర్ సర్కిల్ మీదుగా కట్టరాంపూర్, బస్టాండ్, గీతా భవన్ వరకు భారీ ఎత్తున ర్యాలీ నిర్వహించేందుకు బీజేపీ శ్రేణులు సిద్ధమయ్యాయి. గుజరాత్ సీఎంతోపాటు కిషన్ రెడ్డి, బండి సంజయ్ ఎస్సారార్ కాలేజీ నుండి ర్యాలీలో పాల్గొంటారు. టవర్ సర్కిల్ వద్ద ర్యాలీని ఉద్దేశించి ఈ ముగ్గురు నేతలు ప్రసంగిస్తారు. అనంతరం గుజరాత్ సీఎం, కిషన్ రెడ్డితో కలిసి జిల్లా రిటర్నింగ్ అధికారి కార్యాలయానికి వెళ్లి నామినేషన్ ను దాఖలు చేస్తారు. నామినేషన్ కార్యక్రమం అనంతరం బండి సంజయ్ తిరిగి ర్యాలీలో పాల్గొంటారు.గుజరాత్ ముఖ్యమంత్రి భూపెంద్ర పటేల్ రేపు ఉదయం 7 గంటలకు గుజరాత్ నుండి ప్రత్యేక విమానంలో హైదరాబాద్ లోని బేగంపేటకు రానున్నారు. అక్కడి నుండి నేరుగా హెలికాప్టర్ లో 10 గంటలకు కరీంనగర్ లోని స్పోర్ట్స్ స్కూల్ కు చేరుకుంటారు. పార్టీ కరీంనగర్, రాజన్న జిల్లాల అధ్యక్షులు క్రిష్ణారెడ్డి, ప్రతాప రామక్రిష్ణ, మీసాల చంద్రయ్య తదితరులు వీరికి స్వాగతం పలుకుతారు. అనంతరం కిషన్ రెడ్డితో కలిసి సీఎం ఎస్సారార్ కళాశాల మైదానం వద్దకు చేరుకుంటారు. అనంతరం కరీంనగర్ లోనే మధ్యాహ్నం లంచ్ చేసి 1.30 గంటలకు తిరిగి నాగర్ కర్నూలు వెళతారు. అక్కడ బీజపీ అభ్యర్థి తరపున నామినేషన్ దాఖలు కార్యక్రమంలో పాల్గొని తిరిగి గుజరాత్ వెళతారు.మరోవైపు కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో వివిధ పార్టీలకు చెందిన ద్వితీయ శ్రేణి నాయకులు, కార్యకర్తలు ప్రతిరోజు పెద్ద ఎత్తున బీజేపీలో చేరుతున్నారు. అందులో భాగంగా ఈరోజును వేములవాడ రూరల్ ఎంపీపీ బండ మల్లేశం యాదవ్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గోపు బాలరాజు ఆధ్వర్యంలో వందలాది మంది బీఆర్ఎస్ నాయకులు కరీంనగర్ ఎంపీ కార్యాయలంలో బండి సంజయ్ సమక్షంలో బీజేపీలో చేరారు. వారందరికీ కాషాయ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం మానకొండూర్ మండలం కొండపలకల గ్రామానికి చెందిన బిఎస్పీ పార్టీ రాష్ట్ర కార్యదర్శి రంగు సంపత్ గౌడ్, మాజీ ఉపసర్పంచ్ నల్లగొండ కొమురయ్య, మాజీ వార్డ్ మెంబర్ సైడ్ల పురుషోత్తం, ఆర్ఎంపీ డాక్టర్ ఆరాకాల సంజీవరెడ్డి, ఎగోలపు వెంకన్న గౌడ్, వాసాల భానుచందర్, గట్టు రాజు, ఏరుకొండ లక్ష్మయ్య, భూసారపు రాజయ్య, రంగు శ్రావణ్ కుమార్, తోట రవీందర్, భూసారపు స్వామి, కన్న శ్రీనివాస్, దూలం హరీష్, మడికొండ హర్షవర్ధన్, కాల్వ ప్రశాంత్ యాదవ్, భూసారపు గణేష్ గౌడ్, తోట వినీత్ పటేల్, పైడిమల్ల విజయ్ గౌడ్ గొల్లపల్లి రమేష్, సాయికుమార్, బొమ్మ తిరుపతి, మయోజల సందీప్ కుమార్, గోపగాని రాజుసహా వంద మందికిపైగా నాయకులు బండి సంజయ్ సమక్షంలో బీజేపీలో చేరారు. అక్కడి నుండి నేరుగా చొప్పదండికి వెళ్లిన బండి సంజయ్ బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు శ్రీరాం ముదిరాజ్ సహా ఆ పార్టీకి చెందిన వందలాది మంది నాయకులు సంజయ్ సమక్షంలో బీజేపీలో చేరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు గుర్రాల వెంకట్ సహా పలువురు బీజేపీ నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.


**SMFG Grihashakti**

**SMFG ఇండియా హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్**
**(పూర్వపు ఫుల్లర్‌టన్ ఇండియా హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్)**
కార్పొరేట్ కార్యాలయం: 503 & 504, 5వ అంతస్తు, జి-బ్లాక్, ఇన్‌స్పైర్ బికెసి, బికెసి మెయిన్ రోడ్, బాంద్రా కుర్లా కాంప్లెక్స్, బాంద్రా (ఇ), ముంబయి- 400051.
రిజిస్టర్డ్ కార్యాలయం: మేఘ్ టవర్స్, 3వ అంతస్తు, ఓల్డ్ నెం. 307, న్యూ నెం. 165, పూనమల్లే హై రోడ్, మధురవోయల్, చెన్నై-600095.

**స్థిరాస్తి కొరకు స్వాధీనతా నోటీసు [(అనుబంధం-IV) రూల్-8(1)]**

ఇందుమూలముగా తెలియజేయడమేమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 (2002 యొక్క 54) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదువబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ SMFG ఇండియా హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ (పూర్వపు ఫుల్లర్‌టన్ ఇండియా హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్), ఒక హౌసింగ్ ఫైనాన్స్ కంపెనీ [నేషనల్ హౌసింగ్ బ్యాంక్ వద్ద రిజిస్టర్ చేయబడి (పూర్తిగా ఆర్‌బిఐ సొంతమైన)] (ఇకపై "SMHFC"గా అని రెఫర్ చేయబడుతుంది) యొక్క అధీకృత అధికారి అయిన ఈ క్రింది సంతకందారు సదరు చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద రుణగ్రహీతలకు (పేర్లు క్రింద తెలుపబడ్డమైనది) జారీచేసిన డిమాండ్ నోటీసు ప్రకారము సదరు నోటీసులో తెలిపిన బకాయి మొత్తము మరియు దానిపై వడ్డీతో సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించమని కోరడమైనది. కానీ సదరు రుణగ్రహీతలు క్రింద తెలిపిన మొత్తమును చెల్లించుటలో విఫలమైనందున సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8తో చదువబడు సదరు చట్టంలోని సెక్షన్ 13 సబ్ సెక్షన్ (4) క్రింద తనకు సంక్రమించిన అధికారములు వినియోగించుకొనుచూ దిగువ తెలిపిన ఆస్తిని క్రింది సంతకందారు లాంఛనము ప్రాయముగా స్వాధీనము చేసుకోవడమైనదని దిగువ తెలిపిన రుణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకమునకు తెలియజేయడమైనది. కావున ప్రత్యేకించి దిగువ తెలిపిన రుణగ్రహీతలను మరియు సాధారణ ప్రజానీకమును హెచ్చరించడమేమనగా సదరు ఆస్తులతో ఎటువంటి లావాదేవీలు జరుపకూడదని ఒకవేళ జరిపినట్లయితే "SMHFC" వారికి చెందవలసిన క్రింద తెలియజేసిన బకాయి మొత్తము మరియు దానిపై వడ్డీ క్రింద వర్తించును.

| క్ర. సం. | రుణగ్రహీత(లు)/హామీదారు(లు) పేరు, రుణ ఖాతా నం. | సెక్యూర్డ్ ఆస్తుల వివరణ (స్థిరాస్తి) | డిమాండ్ నోటీసు తేది & మొత్తం | స్వాధీనతా తేది |
|---|---|---|---|---|
| 1. | రుణ ఖాతా నెం.: 606107210549613 1. సక్కర శ్రీనివాస్ సాగర్, తండ్రి: భీమయ్య సాగర్, 2. సక్కర కృష్ణవేణి, భర్త: తండ్రి: చీర్ల వెంకటయ్య 3. శ్రీనివాస్ టెంట్ హౌస్ | తెలంగాణ రాష్ట్రం, రంగారెడ్డి జిల్లా, గండిపేట్ మం॥, పీరంచెరువు గ్రా॥ పంచాయతీ క్రింద బైరాగిగూడ గ్రా॥ వద్ద సర్వే నెంలు. 2/ఆ1, 2/ఆ2, 2/ఆ3,2/ఆ4,2/ఆ5,2/ఇ2, 3/అ, 2/ఇ1 మరియు 3/అలో 142 చ॥గు॥లు లేదా 118.71 చ॥మీ॥ల విస్తీర్ణము గల ప్లాట్ నెం. 48 గల యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: ప్లాట్ నెం. 49/భాగము, పడమర: ప్లాట్ నెం. 47, ఉత్తరం: 30'-0" వెడల్పు రోడ్డు, దక్షిణం: బైరాగిగూడ గ్రామం రోడ్డు. | తేది: 06-02-2024 రూ. 31,79,854/- (రూపాయలు ముప్పై ఒక్క లక్షల డెబ్బై తొమ్మిది వేల ఎనిమిది వందల యాభై నాలుగు మాత్రమే) | 22-04-2024 (లాంఛనప్రాయ స్వాధీనత) |

ప్రదేశం: రంగారెడ్డి, తెలంగాణ
తేది: 22.04.2024

సం/-
అధీకృత అధికారి, SMFG ఇండియా హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్
(పూర్వపు ఫుల్లర్‌టన్ ఇండియా హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్)


## ఇంటర్ ఫలితాల్లో శ్రీవశిష్టదే విశిష్టత



**హైదరాబాద్ ఏప్రిల్ 24(నినాదం న్యూస్) :** మంగళవారం నాటి ఇంటర్ ఫలితాల్లో "శ్రీ వశిష్ట విద్యా సంస్థలు విశిష్ట ఫలితాలు సాధించాయి. జూనియర్ ఎంపీసీ విభాగంలో ఇద్దరు విద్యార్థులు 468 మార్కులు సాధించారు. 440 మార్కులు గాను 438 మార్కులు ముగ్గురు విద్యార్థులు సాధించారని చైర్మన్ లింగమనేని ప్రమీల రాణి తెలియజేశారు. దీనికి కారణం ప్రతిష్టమైన విద్యా ప్రణాళిక అనుభవజ్ఞులైన అధ్యాపకుల కృషేనని కళాశాల జనరల్ మేనేజర్ వంశీ చంద్ర తెలిపారు. కేవలం కొద్ది మంది విద్యార్థులేకాకుండా ప్రతి విద్యార్థీ మంచిఫలితాలు సాధించారని , ప్రతీ విద్యార్థి పై ప్రత్యేక శ్రద్ధ వహించడం వల్లే ఇది సాధ్య మైందని తెలియ జేశారు.

## పరీక్షల్లో ఫెయిల్ కావడంతో విద్యార్థి ఆత్మహత్య



**మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 24 (నినాదం న్యూస్):** మంచిర్యాల జిల్లా తాండూరు మండలంలోని అచలపూర్ గ్రామానికి చెందిన మైదం సాత్విక్(18) అనే ఇంటర్ విద్యార్థి పరీక్షల్లో ఫెయిల్ కావడంతో తీవ్ర మనస్థాపానికి గురై బుధవారం తన ఇంట్లోనే ఆత్మహత్యకు పాల్పడ్డాడు.తాండూర్ ఎస్సై జగదీష్ గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన మైథం నారాయణ కుమారుడు అయిన సాత్విక్ బెల్లంపల్లి ప్రగతి జూనియర్ కళాశాలలో ఎంపిసి ప్రథమ సంత్సరం చదువుతున్నాడు.బుధవారం వెల్లడైన ఇంటర్ మీడియట్ ఫలితాల్లో పలు సబ్జెక్టులలో తాను ఫెయిల్ కావడంతో ఇంట్లో ఎవరు లేని సమయంలో ఫ్యానుకు చీరతో ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడని తెలిపారు.ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

### ఇంటర్ విద్యార్థిని ఆత్మహత్య

**మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 24(నినాదం న్యూస్):** దొరగారిపల్లెలో గ్రామంలో విషాదచాయలు నెలకొన్నాయి.ఇంటర్ మీడియట్ విద్యార్థిని తేజశ్విని(18)అనే విద్యార్థిని బుధవారం ఆత్మహత్యకు పాల్పడింది.ఇంటర్ మీడియట్ ఫలితాలు వెలువడిన నేపథ్యంలో ఆమె ఫెయిల్ కావడంతో మనస్తాపానికి గురై ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుంది.దీంతో స్థానికంగా గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. పోస్ట్ మార్టం నిమిత్తం తేజశ్విని మృతదేహాన్ని పోలీసులు మంచిర్యాల జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## ఇంటర్ ఫలితాలలో అల్ఫోర్స్ చారిత్రాత్మక విజయం

- 468, మార్కులతో 16 మంది విద్యార్థులు రాష్ట్రస్థాయిలో అగ్రస్థానంలో నిలిచి చరిత్ర సృష్టించారు
- డా వి నరేందర్ రెడ్డి చైర్మన్ అల్ఫోర్స్ విద్య సంస్థలు



**కరీంనగర్, ఏప్రిల్ 24(నినాదం న్యూస్):** నేడు ప్రకటించిన ఇంటర్మీడియట్ మొదటి, రెండవ సంవత్సరం ఫలితాలలో మా అల్ఫోర్స్ విద్యార్థులు అద్భుత మార్కులు సాధించి సంచలనం సృష్టించారు. జూనియర్ ఇంటర్మీడియట్ ఏంపిసి విభాగంలో 470 మార్కులకు గాను టి. శృతి 468, సి.హెచ్. శ్రీహిత 468, వి. ప్రణవి 468, ఏ. శశిప్రీతమ్ 468, కె. వర్షిత్ 468, కె. రుత్విక్ 468, ఎస్. కార్తికేయ 468, కె.సృజల్ 468, టి. వర్షిత 468, యమ్. శ్రీవర్ష 468, పి.జి. ప్రియామృత 468, కె. వర్షిణి 468, ఇ.ప్రసన్న 468, యమ్. రుత్విక 468, జి. లక్ష్మీప్రసన్న 468. కె. అభిలాష్ 468, మార్కులతో 16 మంది విద్యార్థులు రాష్ట్రస్థాయిలో అగ్రస్థానంలో నిలిచి చరిత్ర సృష్టించారు. ఇంతేకాక 65 మంది విద్యార్థులు 467 మార్కులు 117 మంది విద్యార్థులు 466 మార్కులు సాధించండం విశేషం. జూనియర్ ఇంటర్మీడియట్ బైపిసి విభాగంలో 440 మార్కులకు గాను బి. నిలీమ 438 మార్కులతో రాష్ట్రస్థాయిలో అత్యుత్తమ స్థానంలో నిలిచారు. 8 మంది విద్యార్థులు 437 మార్కులు 25 మంది విద్యార్థులు 436 మార్కులతో అత్యున్నత స్థానంలో నిలిచారు.జూనియర్ ఇంటర్మీడియట్ ఏంఈసి విభాగంలో 500 మార్కులకు గాను టి. అఖిల్ 494 మార్కులతో రాష్ట్ర అగ్ర స్థానంలో నిలిచాడు. యమ్. సహస్రరెడ్డి 493 మార్కులు, వి. అక్షయ్వర్ధన్ 493 మార్కులు సాధించారు. జూనియర్ ఇంటర్మీడియట్ సిఈసి విభాగంలో 500 మార్కులకు గాను ఎస్. సృష్టిత 492 మార్కులు సాధించగ బి. గ్రీష్మ 491 మార్కులు సాధించింది.సీనియర్ ఇంటర్మీడియట్ ఏంపిసి విభాగంలో 1000 మార్కులకు గాను కె. కార్తికాబాబు 993 మార్కులు, టి. సాహిత్య 993 మార్కులతో రాష్ట్రస్థాయిలో అత్యున్నత స్థానంలో నిలిచారు. ఎల్. హర్షిత 992, బి.నిహారిక 992, యమ్. పల్లవి 991, డి.శివాంజలి 991, పి. విశ్వాణి 991, కె. మిశ్రా 991, ఎల్. అస్మిత 991, మారియామావిన్ 991, జి. ఉమాకాంత్ 991 మార్కులు సాధించారు. ఇంతేకాక 20 మంది విద్యార్థులు 990 అపై మార్కులు సాధించడం విశేషం.సీనియర్ ఇంటర్మీడియట్ బై పి సి విభాగంలో 1000 మార్కులకు గాను సి. హెచ్. నిఖిల్ 990 మార్కులు, బి.అమిత 990 మార్కులు, ఏ.శ్రీనిది 990 మార్కులు సాధించి రాష్ట్రస్థాయిలో విశిష్టస్థానంలో నిలిచారు.సీనియర్ ఇంటర్మీడియట్ ఏంఈసి విభాగంలో 1000 మార్కులకు గాను యమ్. వినమ్రత 974 మార్కులు, జి.మహేష్కుమార్ 974 మార్కులు సాధించారు. సిఈసి విభాగంలో నిమ్రా అజ్మీ 978 మార్కులు యమ్. నజీర్ 972 మార్కులు సాధించారు.పోటీ పరీక్షలతోపాటుగా ఐపిఈ .లో కూడా అల్ఫోర్స్ విద్యార్థులు అద్భుత మార్కులతో ఘన విజయం సాధించడం నాకు ఎంతో అనందంగా ఉన్నది. రాష్ట్రంలో అగ్ర స్థానంలో నిలిచిన, అత్యుత్తమ మార్కులు సాధించిన మా అల్ఫోర్స్ చిన్నారులను నేను మనఃస్ఫూర్తిగా అభినందిస్తున్నానని చైర్మన్ నరేందర్ రెడ్డి తెలిపారు.

సినాదం



# కమీషన్ల కక్కుర్తే కాళేశ్వరాన్ని ముంచింది

**మొదటిపేజీ తరువాయి**

అరగంటనో ప్రజలకు దక్కేవన్నారు. మేడిగడ్డ బ్యారేజీ ఫిల్లర్లు కుంగిపోతే ఇది సమస్యే కాదన్నట్లు బీఆర్ఎస్ నాయకత్వం తేలికగా మాట్లాడిందన్నారు. కింది స్థాయి నుంచి పై స్థాయి వరకు కమిషన్ల కక్కుర్తి పడడం వల్లనే కాళేశ్వరం ప్రాజెక్ట్ నిర్మాణ పనుల్లో నాణ్యత లోపించిందని ఆరోపించారు. ముత్తారం మండలం ఒడేడ్ వంతెన గాలికే కూలిపోయిందన్నారు. ఈ వంతెన పూర్తికాలేదు కాబట్టి పెద్ద ప్రమాదం తప్పిందన్నారు. వంతెన కూలిన ఘటనపై ప్రభుత్వం విచారణ జరిపిస్తుందన్నారు. బ్రిడ్జి ఎవరు కట్టారో.. కారకులైన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ప్రజలు అడిగిన బెడ్ రూమ్ లు, రేషన్ కార్డులు ఇవ్వకుండా నాణ్యతలేని బ్యారేజీలు, బ్రిడ్జిలు కట్టి ప్రజాధనం దుర్వినియోగం చేశారని ధ్వజమెత్తారు. కమీషన్ల వ్యవహారాన్ని ఒక్కొక్కటిగా వెలికి తీస్తామని స్పష్టం చేశారు. చట్టాన్ని చుట్టంగా చేసుకుని గత ప్రభుత్వ హయాంలో నడిరోడ్డుపై హత్యలు చేశారని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో చట్టం ఎవరికీ చుట్టం కాదని, వ్యవస్థలు వాటి పని చేసేలా కార్యాచరణ ఉంటుందన్నారు. పాలు ఏవో నీళ్లు ఏవో తేల్చే బాధ్యత మాపై ఉందన్నారు. నియోజకవర్గంలో అభివృద్ధి, సంక్షేమం లక్ష్యంగా ముందుకు సాగుతానన్నారు. తను నమ్మిన జనానికి మేలు చేస్తానని చెప్పారు. జూన్ 6 తర్వాత ప్రభుత్వ యంత్రాంగం గ్రామాల్లోకి వచ్చి అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చే కార్యక్రమం చేస్తుందన్నారు. ఇళ్లు, పెన్షన్లు ఇతర సంక్షేమ పథకాల్లో అవినీతికి తావు లేదని తేల్చి చెప్పారు. కాంగ్రెస్ కార్యకర్తలు ఎవరైనా అవినీతికి పాల్పడినట్లయితే పోలీసులకు ఫిర్యాదు చేస్తామన్నారు. ఆరు గ్యారెంటీలను పార్టీలకతీతంగా అర్హులందరికీ ఇస్తున్నామన్నారు. బీఆర్ఎస్ హయాంలో కొందరికే అవకాశం కల్పించారన్నారు.

### కాంగ్రెస్ అభ్యర్థి గెలుపు కృషి చేయాలి

పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా పెద్దపల్లి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వంశీకృష్ణ గెలుపుకు నాయకులు కార్యకర్తలు కృషి చేయాలని శ్రీధర్ బాబు పిలుపునిచ్చారు. తనను ఆశీర్వదించినట్లుగానే ఎంపీ అభ్యర్థి వంశీకృష్ణను అధిక మెజారిటీతో గెలిపించాలన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రూపు లేకుండా కలిసి కట్టుగా పనిచేయాలని శ్రీధర్ బాబు హితవు పలికారు. కాంగ్రెస్ అభ్యర్థి వంశీకృష్ణ పర్యటన త్వరలోనే కమాన్పూర్ లో ఉంటుందని తెలిపారు. సమావేశంలో మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తొట్ల తిరుపతి యాదవ్, కమాన్పూర్ మండల అధ్యక్షుడు వైనాల రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఊపందుకున్న నామినేషన్ల ఘట్టం

**మొదటిపేజీ తరువాయి**

మెదక్ మాజీ ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ ఫారూఖ్, బీఆర్ఎస్ నేత పుష్ప నాగేష్ యాదవ్ ఉన్నారు. జహీరాబాద్ లోక్‌సభ నియోజకవర్గంలో బీఆర్ఎస్ అభ్యర్థి గాలి అనిల్ కుమార్ నామినేషన్ దాఖలు చేశారు. పార్టీ నాయకులు, అనుచరులతో కలిసి సంగారెడ్డి కలెక్టర్ కార్యాలయానికి వెళ్లిన గాలి అనిల్ కుమార్.. ఎన్నిలక రిటర్నింగ్ అధికారికి నామినేషన్ పత్రాలను సమర్పించారు. ఈ సందర్భంగా అభ్యర్థి అనిల్ కుమార్ వెంట బీఆర్ఎస్ కీలక నేత, రాష్ట్ర మాజీ మంత్రి హరీశ్‌రావు, జిల్లా పరిషత్ చైర్మన్ మంజుశ్రీ రెడ్డి ఉన్నారు. తెలంగాణలోని 17 లోక్‌సభ స్థానాలకు నాలుగో విడత ఎన్నికల్లో భాగంగా మే 13న పోలింగ్ జరగనుంది. ఈ క్రమంలో బీఆర్ఎస్ మెదక్ పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి మాజీ కలెక్టర్, వెంకట్రామ్ రెడ్డి బుధవారం ఉదయం నంగునూర్ మండలం, కొనాయి పల్లి వెంకటేశ్వరా స్వామి దేవాలయంలో స్వామి పాదాల వద్ద నామినేషన్ పత్రాలు పెట్టీ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. నామినేషన్ పత్రాలను కొనాయిపల్లి ఆలయంలో పెట్టీ ప్రత్యేక పూజలు చేశామని, ప్రజల ఆశీర్వాదంతో గెలుపొందుతామని ఆశాభావం వ్యక్తం చేశారు. మెదక్ ప్రజల కుటుంబ సభ్యుడిగా ఉంటానని, ప్రజల సేవకు అంకితం అవుతానని చెప్పారు. ఎన్నికల ప్రచారంలో తాను ఇచ్చిన హామీలు అమలు చేస్తానని, వెంకటేశ్వర స్వామి ఆశీర్వాదం తీసుకున్న దేవుడిపై సాక్షిగా ప్రమాణం చేసి చెబుతున్న.. ఇచ్చిన మాటకు కట్టుబడి ఉంటానని వెంకట్రామ్ రెడ్డి స్పష్టం చేశారు. రూ. 100 కోట్లతో ఫంక్షన్ హాల్, పేదలకు విద్య అందిస్తామన్నారు. మెదక్ పార్లమెంటు అభ్యర్థిగా ఘనవిజయం సాధిస్తానని వెంకట్రామ్ రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత కలెక్టర్‌గా పనిచేసే అవకాశం తనకు రావడం అదృష్టమని వెంకట్రామ్ రెడ్డి అన్నారు. బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదేశాల మేరకే తాను మెదక్ ఎంపీగా పోటీ చేస్తున్నానన్నారు. కలెక్టర్‌గా మెదక్ ఉమ్మడి ప్రాంత అభివృద్ధికి ఎనలేని కృషి చేశానని, ఇకపై రాజకీయాల్లోనూ పేదలకు సేవ చేస్తానని వెంకట్రామ్ రెడ్డి ప్రకటించారు.

# దేవుళ్ల పేరుతో హామీలిచ్చి మోసం చేస్తారు

**మొదటిపేజీ తరువాయి**

ఎందుకంటున్నారని కరీంనగర్ బీజేపీ అభ్యర్థి బండి సంజయ్ ప్రశ్నించారు. తాను వాళ్ల లెక్క దేవుడిపై ఒట్టేసి హామీలు అమలు చేయకుండా మోసం చేయడం లేదు. దేశం కోసం, ధర్మ రక్షణ కోసం పోరాడుతున్నానన్నారు. కాంగ్రెస్ అభ్యర్థి ఎవరో కూడా నేటికీ తేల్చుకోలేని నాయకులు తనను ఓడిస్తానని బీరాలు పలుకుతున్నారని ఎద్దేవా చేశారు. ఇక్కడున్నాయన పార్టీకి, సీఎంకు చెప్పకుండా వెలిచాల రాజేందర్ ను తీసుకుపోయి నామినేషన్ వేయిస్తడు. ఈ విషయం తెలిసి సీఎం, హైకమాండ్ గరం అయితున్నరు. ఇయాళ పోటీగా అలిగిరెడ్డి ప్రవీణ్ రెడ్డి కూడా నామినేషన్ వేస్తడట.. రేపే నామినేషన్లకు ఆఖరు తేదీ. ఇప్పటి వరకు అధికారికంగా కాంగ్రెస్ అభ్యర్థి ఎవరో కూడా తేల్చుకోలేకపోతున్న నేతలు నాపై విమర్శలు చేయడం హాస్యాస్పదమన్నారు. చొప్పదండి నియోజకవర్గంలో పలు పార్టీల నేతలు బీజేపీలో చేరిన సందర్భంగా బండి సంజయ్ మాట్లాడారు. గస్టు 15న రూ.2 లక్షల రుణమాఫీ చేస్తారట. ఎన్నికల్లోపే ఎందుకు చేయలేదు. పోనీ ఎన్నికల కోడ్ అయిపోగానే జూన్ 4న రుణమాఫీ చేయొచ్చు కదా.. ఎందుకు చేయరు? పార్లమెంట్ ఎన్నికలైపోంగనే స్థానిక సంస్థలు కూడా నిర్వహించి ఓట్లు దండుకున్నా.. రుణమాఫీసహా కాంగ్రెస్ ఇచ్చిన హామీలన్నీ గాలికొదిలేయాలని ప్రభుత్వం ప్లాన్ వేసింది. అందుకే ఈ కపట నాటకమాడుతూ దేవుడి మీద ఓట్టేసి రాజకీయం చేస్తున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ హామీలివ్వకపోతే... అవి నెరవేర్చేదాకా కొట్లాడే ఏకైక పార్టీ బీజేపీ మాత్రమే. బోనస్ ఇచ్చేదాకా వెంటాడతాం. తాలు, తరుగు, తేమతో పని లేకుండా వడ్లు కొనాలంటే రూ.700 కోట్లు మాత్రమే ఖర్చు అవుతాయి. వడ్లకు బోనస్ కోసం రూ.3,500 కోట్లు అవసరమవుతాయి. వీటినే ఖర్చు చేయలేనోళ్లు రుణమాఫీ కోసం రూ.30 వేల కోట్లు ఖర్చు చేస్తానంటే నమ్మేదెవరు? వీటి కోసం కొట్లాడి కాంగ్రెస్ మెడలు వంచేదాకా పోరాడేది బీజేపీయే. కేసీఆర్ సర్కార్ మోసాలను ఎండగట్టి ఫాంహౌజ్ లో పడుకున్నోడిని ధర్నా చౌక్ కు గుంజుకొచ్చినానే అక్కసుతో నన్ను ఓడగొట్టాలని కుట్ర చేస్తున్నడని మండిపడ్డారు. 6 గ్యారంటీలను ఎందుకు అమలు చేయడం లేదని కాంగ్రెస్ ను నిలదీస్తుంటే... నన్ను ఓడిరచాలని బీఆర్ఎస్ తో కలిసి ఇక్కడున్న కాంగ్రెస్ నేతలు కుట్ర చేస్తున్నరు.. నేనడుగుతున్న నేనడుగుతున్నా... మహిళలకు నెలనెలా రూ.2,500లు బ్యాంకులో జమ చేస్తామన్నరు. ఎందుకు ఇవ్వలేదు? వృద్దులు, వితంతవులు, బీడీ కార్మికులకు పెన్షన్ ను 4 వేలకు పెంచి నెలనెలా ఇస్తామని ఎందుకివ్వలే? ఇండ్లు లేని వాళ్లందరికీ ఇంటిజాగాతోపాటు 5 లక్షల సాయమందిస్తామని ఇంతవరకు ఒక్కరికైనా ఇచ్చారా? రైతులకు, కౌలు రైతులకు రైతు భరోసా కింద 15 వేల ఆర్ధిక సాయం, రైతు కూలీలకు 12 వేల సాయమందిస్తామన్నారు. రైతులు అల్లాడుతున్నా ఎందకు బోనస్ ఇవ్వలేదు? విద్యార్థులకు 5 లక్షల భరోసా కార్డు ఇచ్చి చదువుపై భారం పడకుండా చూస్తామని హామీ ఇచ్చారు. ఒక్కరంటే ఒక్క విద్యార్థికైనా భరోసా కార్డు ఇచ్చారా?రైతులకు 2 లక్షల రుణమాఫీ అమలు చేస్తాం. వడ్లు, మిర్చి, మొక్కజొన్న, మిర్చి, పసుపు సహా పంటలకు క్వింటాలుకు 5 వందల చొప్పన బోనస్ ఇస్తామన్నరు. తాలు, తరుగు, తేమతో సంబంధం లేకుండా కనీస మద్దతు ధర ఇచ్చి వడ్లను కొనుగోలు చేస్తామన్నరు. వడ్ల కల్లాల వద్ద రైతులు అల్లాడుతున్నరు. ఎంతమందికి బోనస్ ఇచ్చారు? ఎంత మంది వద్ద తాలు, తరుగు, తేమతో సంబంధం లేకుండా వడ్లు కొన్నారు? బీఆర్ఎస్ హయాంలో మూసివేసిన 6 వేల స్కూళ్లను తెరిపిస్తామని హామీ ఇచ్చారు. ఎన్ని స్కూళ్లు తెరిపించారు?స్థానిక సంస్థలకు పూర్తి స్థాయిలో నిధులు, విధులు అప్పగిస్తామన్నారు. ఎన్ని నిధులిచ్చారో చెప్పాలని డిమాండ్ చేశారు. మోదీ బాత్రూంలే కాదు.. అన్ని కట్టించిండు. మోదీ ఇండ్ల కోసం నిధులిస్తే కేసీఆర్ దారి మళ్లించిండు. పంచాయతీలకు వేల కోట్ల నిధులిస్తే కేసీఆర్ దారి మళ్లించిండు. గరీబ్ కళ్యాణ్ యోజన కింద ఉచితంగా బియ్యం ఇస్తుంటే కేసీఆర్ బొమ్మలు పెట్టుకున్నరు... ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా కేసీఆర్ రాచిరంపాన పెట్టిండని గుర్తు చేశారు.

# రంజిత్ రెడ్డిపై రగులుతున్న క్యాడర్



**మొదటిపేజీ తరువాయి**

కాంగ్రెస్, బిజెపి ల నుండి బరిలో దిగారు. బిఆర్ఎస్ పార్టీ నుండి బీసీ సామాజిక వర్గానికి చెందిన నేత కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ ఎన్నికల బరిలోకి దిగారు.

**అనూహ్య పరిస్థితి**

ఇక దశాబ్దాల హిందూ ప్రజల కల నెరవేర్చి రామ మందిరం నిర్మాణం చేసిన బిజెపి వైపు మొగ్గుచూపుతున్నారు. గతంలో కాంగ్రెస్ పార్టీలో పనిచేసిన కొండా విశ్వేశ్వర్ రెడ్డి కాంగ్రెస్ లీడర్లను టచ్ లోకి తీసుకున్నారు. పైగా స్పీకర్ ప్రసాద్ కుమార్ కు మంచి సన్నిహిత్యంతో మెసులుకునేవారు. దీంతో కాంగ్రెస్ కేడర్ బిజెపి వైపు మొగ్గు చూపుతున్నారు. మొన్నటి వరకు కెసిఆర్ కు సన్నితుడిగా ఉండి కాంగ్రెస్ ఓటమికి పని చేసిన రంజిత్ రెడ్డి కాంగ్రెస్ చేవెళ్ల పార్లమెంట్ ఎంపీ అభ్యర్థిగా రావడాన్ని పట్నం అభిమానులు, నికార్సైన కాంగ్రెస్ కార్యకర్తలు వ్యతిరేకిస్తున్నారు. మరోవైపు తమ ప్రాంతం వాడు కాకున్నా కెసిఆర్ పిలుపుతో చేవెళ్ల పార్లమెంట్ ఎంపీగా రంజిత్ రెడ్డి ని గెలిపించుకున్నారు బిఆర్ఎస్ కార్యకర్తలు. ఇప్పుడు రంజిత్ రెడ్డి పార్టీకి మోసం చేసి వెళ్లడాన్ని ఛాలెంజ్ గా తీసుకున్నారు. ఎట్టి పరిస్థితిలో రంజిత్ రెడ్డి ని ఓడించి తీరుతామని కంకణబద్దులై ఎక్కడికక్కడ పట్టు బిగిస్తున్నారు. కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ గెలుపు కోసం పనిచేస్తూనే క్యాడర్ను కాంగ్రెస్ వైపు మల్లనివ్వకుండా ప్రతీకారం తీర్చుకునేందుకు సిద్ధంగా ఉన్నారు. ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో పట్నం సునీతా మహేందర్ రెడ్డి ఎం పి గా చూడాలనుకున్న జిల్లా నాయకత్వం రంజిత్ రెడ్డికి పనిచేయడం కష్టమైన పరిస్థితేనని, ఇది పట్నం ఫ్యామిలీకి అవమానమేనని కార్యకర్తలు భావిస్తున్నారు. దీంతో పట్నం క్యాడర్ సైతం రంజిత్ కు వ్యతిరేకంగానే పనిచేసే అవకాశాలు ఎక్కువని తెలుస్తోంది.ఇక ఇటీవల కాలంలో పట్నం అభిమానులైన వడ్ల నందు, కోట్పల్లి ఎంపీపీ శ్రీనివాస్ రెడ్డి, మరియు కోట్పల్లి ధారూర్, తాండూర్, యాలల్ ప్రాంతాల నుండి ఎంపీటీసీలు సర్పంచులు బిజెపి లో చేరారు, పట్నం అభిమానులు బిజెపికి సపోర్ట్ చేస్తే కొండా విశ్వేశ్వర్ రెడ్డి గెలిచే అవకాశాలు మెండుగా ఉన్నట్టే. చేవెళ్ల నియోజకవర్గంలో ఈ లెక్కన త్రిముఖ పోటీ ఉన్నట్లే. మరి ఈ పోరులో ప్రజలు ఎలాంటి తీర్పు ఇస్తారో కొద్ది రోజులలోనే తేలనుంది.

# బిఆర్ఎస్‌కు ఓటేస్తే మూసీలో వేసినట్టే

హైదరాబాద్:

సికింద్రాబాద్ లో కాంగ్రెస్ గెలుపు ఖాయమని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. దానం నాగేందర్ భారీ మెజార్టీతో గెలవబోతున్నారని తెలిపారు. కాంగ్రెస్ అభ్యర్థి దానం నాగేందర్ నామినేషన్ ర్యాలీలో పాల్గొన్న రేవంత్... సికింద్రాబాద్ లో ఏ పార్టీ గెలిస్తే కేంద్రంలో అదే పార్టీ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. సికింద్రాబాద్ లో దానం నాగేందర్ గెలిస్తే కేంద్రంలో కీలక పదవి ఇప్పించే భాద్యత తనదేనన్నారు. సికింద్రాబాద్ నుంచి ఎంపీగా గెలిచిన కిషన్ రెడ్డి రాష్ట్రానికి ఏం చేశారని ప్రశ్నించారు. జంట నగరాలు వరదల్లో మునిగితే కిషన్ రెడ్డి ఎక్కడికిపోయారని అన్నారు. కేంద్రం నుంచి కిషన్ రెడ్డి పైసా వరద సాయం తేలేదన్నారు. సికింద్రాబాద్ ఎంపీ స్థానంలో కాంగ్రెస్ పార్టీ గెలవబోతోందని.. కేంద్రంలోనూ తమ ప్రభుత్వమే రాబోతుందని సీఎం రేవంత్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. సికింద్రాబాద్‌లో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఆయన పాల్గొని మాట్లాడారు. భారాస అభ్యర్థి పద్మారావు మంచోడే కానీ.. కేసీఆర్‌ను నమ్ముకుంటే ఆయన మునిగినట్టే. పరువు తీయడానికే అతడిని సికింద్రాబాద్ అభ్యర్థిగా నిలబెట్టారు. పద్మారావు నామినేషన్‌కు కేటీఆర్, కేసీఆర్ ఎందుకు రాలేదన్నారు. ఆయనకు వాళ్లు మద్దతు ఇవ్వడంలేదు. సికింద్రాబాద్ టికెట్‌ను భాజపాకు తాకట్టు పెట్టారని ఆరోపించారు.హైదరాబాద్‌ను అభివృద్ధి చేసిన ఘనత కాంగ్రెస్‌దే. మత సామరస్యాన్ని కాపాడిరది మా పార్టీ. భారాసకు ఓటేస్తే మూసీ కాలువలో వేసినట్లే. దేవుడు గుడిలో ఉండాలి.. భక్తి గుండెల్లో ఉండాలి. దేవుడిని ప్రధాని మోదీ బజారులోకి తీసుకొచ్చారు. మత చిచ్చుపెట్టి ఎన్నికల్లో నెగ్గాలని భాజపా చూస్తోందని రేవంత్‌రెడ్డి విమర్శించారు. గ్రేటర్ సిటీకి మెట్రో, కృష్ణా గోదావరి నీటిని తెచ్చిన ఘనత కాంగ్రెస్ దేనన్నారు సీఎం రేవంత్ రెడ్డి. కేసీఆర్ సికింద్రాబాద్ టికెట్ ను బీజేపీకి తాకట్టు పెట్టారని ఆరోపించారు. కేసీఆర్ పద్మారావును ఓడిరచి కవితకు బెయిల్ తెచ్చుకుంటారని విమర్శించారు.



పద్మారావు నామినేషన్ కు కేసీఆర్, కేటీఆర్ ఎందుక రాలేదో చెప్పాలన్నారు. బీఆర్ఎస్ కు ఓటేస్తే బీజేపీకి లాభం జరుగుతుందన్నారు. బస్తీలు బాగుపడాలంటే కాంగ్రెస్ కు ఓటెయ్యాలని చెప్పారు. సికింద్రాబాద్ లో బీఆర్ఎస్ కు ఓటేస్తే మూసీ మురికి వాడలో వేసినట్లేనని విమర్శించారు. నిరుద్యోగులను ,రైతులను ప్రధాని మోసం చేశారని సీఎం రేవంత్ రెడ్డి ఆరోపించారు. ఏటా 20 లక్షల జాబ్ లు ఏమయ్యాయని ప్రశ్నించారు. ఓటమి భయంతో మోదీ మతాల మధ్య చిచ్చు పెడుతున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ హయాంలో మతసామరస్యం వెల్లివిరిసిందన్నారు. హైదరాబాద్ అభివృద్ధి చెందాలంటే మతసామరస్యాన్ని కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. సికింద్రబాద్ లో దానం నాగేందర్ ను లక్ష మెజారిటీతో గెలిపించాలని కోరారు. ప్రచారంలో అంజన్ కుమార్ యాదవ్, నాగేందర్, అజారుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# రేవంత్ సవాల్‌ను స్వీకరిస్తా




సంగారెడ్డి:

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సవాల్‌ను స్వీకరిస్తున్నానని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిది తొండి రాజకీయమని.. ఆయన ఇచ్చిన సవాలును తాను స్వీకరిస్తున్నానని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా బుధవారం హరీష్ రావు సంగారెడ్డిలో మీడియాతో మాట్లాడుతూ.. ఆగస్టు 15వ తేదీ లోపు ఏక కాలంలో రైతు ఋణమాఫీ చేసి, ఆరు గ్యారెంటీలు అమలు చేస్తే తాను తన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తానని.. మళ్ళీ ఎన్నికల్లో పోటీ చేయనని.. తనకు పదవులు ముఖ్యం కాదని అన్నారు. రైతు రుణమాఫీ, ఇచ్చిన హామీలు చేయకపోతే రేవంత్ రెడ్డి సీఎం పదవికి రాజీనామా చేస్తారా..? అని ప్రశ్నించారు. ఈ విషయాలపై తాను శుక్రవారం (ఎల్లుండి) అసెంబ్లీ ముందు ఉన్న అమరుల స్థూపం వద్దకు చర్చకు వస్తానని.. సీఎం రేవంత్ కూడా రావాలని హరీష్ రావు అన్నారు. కాగా రైతు రుణమాఫీపై బీఆర్ఎస్ నేతలు విసురుతున్న సవాళ్లకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సూటిగా స్పందించారు. ఆగస్టు 15వ తేదీలోపు రుణమాఫీ చేసి హామీని నిలబెట్టుకుంటానని, మీరు బీఆర్ఎస్ పార్టీని రద్దు చేస్తారా? అని ప్రతి సవాల్ విసిరారు. రైతు రుణమాఫీ చేయకపోతే సీఎం పదవికి రాజీనామా చేయాలని బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు తనకు సవాల్ విసిరారని, అటు సూర్యుడు ఇటు పొడిచినా రుణమాఫీ చేస్తానని స్పష్టం చేశారు. లంబాడ గిరిజనుల ఆరాధ్య దైవాలైన బావోజీ, సేవాలాల్‌ల సాక్షిగా ఆగస్టు 15లోగా అది జరుగుతుందని పునరుద్ఘాటించారు. తాను మాట ఇస్తే ఎలా ఉంటుందో హరీశ్‌రావు తన మామ కేసీఆర్‌ను అడిగి తెలుసుకోవాలన్నారు. ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటూ తాను రుణమాఫీ చేస్తే.. బీఆర్ఎస్ పార్టీని రద్దు చేస్తారా? అని హరీశ్‌కు సీఎం ప్రతి సవాల్ విసిరారు. మంగళవారం నారాయణపేట జిల్లా కొడంగల్ నియోజకవర్గంలోని మద్దూరు మండలంలో నిర్వహించిన కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో రేవంత్‌రెడ్డి ప్రసంగించారు. లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని దెబ్బతీసేందుకు బీజేపీ, బీఆర్ఎస్ కలిసి కుట్ర చేస్తున్నాయని ఆరోపించారు. తాము వంద రోజుల్లో ఆరు గ్యారెంటీలకుగాను ఐదు గ్యారెంటీలు అమలు చేస్తున్నామని, కేసీఆర్ పదేళ్లలో ఇచ్చిన ఒక్క హామీని కూడా నెరవేర్చలేదన్నారు. డబుల్ బెడ్‌రూం ఇళ్లు, ఇంటికో ఉద్యోగం, కేజీ టు పీజీ విద్య, దళితులకు మూడెకరాల భూమి.. ఇలా ఏ హామీనీ కేసీఆర్ అమలు చేయలేదన్నారు. రెండుసార్లు చేసిన రుణ మాఫీ మిత్తికే సరిపోయిందని ఎద్దేవా చేశారు. పదేళ్లు ఏ హామీ అమలు చేయని కేసీఆర్‌కు ఈ ఎన్నికల్లో కోదండం వేయాల్సిన అవసరం ఉందన్నారు. తాగుబోతు అప్పుల సంసారం లాగా రూ.3,900 కోట్ల లోటు బ్జడెట్‌ను తనకు సీఎంగా బాధ్యతలు చేపట్టినప్పుడు అప్పగించారని, బాధ్యతగా వ్యవహరిస్తూ నాలుగు నెలల్లో రూ. 26 వేల కోట్ల కిస్తీలు, మిత్తి చెల్లించానని రేవంత్‌రెడ్డి వెల్లడిరచారు. ఎన్ని ఇబ్బందులు ఉన్నా ప్రతీ నెల మొదటి తేదీన ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు చెల్లిస్తున్నామని చెప్పారు. ఆర్టీసీలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించి రూ.1369 కోట్లు ఆర్టీసీకి చెల్లించామని వివరించారు. రూ.500లకు సిలిండర్ పథకం కింద రాష్ట్రంలో 40 లక్షల మంది మహిళలకు లబ్ది చేకూరుస్తున్నామని, 200 యూనిట్లలోపు ఉచిత కరెంటు పథకం కింద 44 లక్షల ఇళ్లలో వెలుగులు నింపుతున్నామని సీఎం తెలిపారు. గత ప్రభుత్వం పేదలకు డబుల్ బెడ్‌రూం ఇళ్లు మంజూరు చేయకపోతే తమ ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద రూ. 22,500 కోట్లు కేటాయించి 4.50 లక్షల ఇళ్లు మంజూరు చేశామని చెప్పారు. రైతుల రుణాల వసూళ్ల కోసం డీసీసీబీ తదితర బ్యాంకులు రైతులపై ఒత్తిడి తెస్తున్నట్లు తన దృష్టికి వచ్చిందని, ఏ అధికారి ఒత్తిడి చేసినా ప్రభుత్వం సీరియస్‌గా పరిగణిస్తుందని సీఎం రేవంత్‌రెడ్డి హెచ్చరించారు. ఆగస్టు 15వ తేదీలోపు రైతులు బ్యాంకుల నుంచి తీసుకున్న అసలు, మిత్తి నయా పైసలతో సహా చెల్లించే బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిదేనని స్పష్టం చేశారు. రైతుల నుంచి చివరి గింజ వరకు ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని, ప్రతీ గింజను కొంటామని రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు.

# నేడు తెలంగాణకు అమిత్ షా రాక

న్యూఢిల్లీ:

పార్లమెంట్ ఎన్నికలపై కమలం పార్టీ సీరియస్ ఫోకస్ పెట్టింది. తెలంగాణ లో బీజేపీ అగ్రనేతలు రసగా పర్యటించనున్నారు. ఈ క్రమంలో గురువారం కేంద్ర మంత్రి అమిత్ షా వస్తున్నారు. గురువారం మధ్యహాన్నం 12 గంటలకు సిద్దిపేటలో భారీ బహిరంగ సభ నిర్వహించనున్నారు. మెదక్ బీజేపీ ఎంపీ అభ్యర్థి రఘునందన్‌రావుకు మద్దతుగా ఆయన ప్రచారం చేయనున్నారు. కాగా తెలంగాణలో ఐదు బహిరంగ సభలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కూడా పాల్గొననున్నారు. గురువారం కేంద్ర మంత్రి అమిత్ షా తెలంగాణ పర్యటనకు వస్తున్నారని కేంద్రమంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి తెలిపారు. గురు, శుక్రవారాలు బన్సల్ తెలంగాణలో పర్యటిస్తారని పెద్ద సభలు, సమావేశాల కంటే డోర్ టు డోర్ ప్రచారానికే ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. మే నెల 13వ తేదీ వరకు నిర్మాణాత్మకంగా ప్రచారం సాగుతుందని చెప్పారు.ఎన్నిలకు కేవలం రెండు వారాలు ఉండడంతో బీజేపీ హైకమాండ్ తెలంగాణపై దృష్టి పెట్టింది. వరుసగా పార్టీ అగ్రనేతలు రాష్ట్రంలో పర్యటించనున్నారు. వారానికి మూడు లేదా నాలుగు సభలు ఏర్పాటు చేయాలని భావిస్తున్నారు. ఇందులో భాగంగా గురువారం కేంద్రమంత్రి అమిత్ షా తెలంగాణకు వస్తున్నారు. సిద్ధిపేటలో జరగనున్న భారీ బహిరంగ సభలో అమిత్ షా పాల్గొని ప్రసంగిస్తారు.అలాగే ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తెలంగాణలో ఎన్నికల



ప్రచారం నిర్వహించనున్నారు. ఈ మేరకు షెడ్యూల్ ఖరారయ్యింది. ఈనెల 30, మే 3, 4 తేదీలలో మోదీ పర్యటించనున్నారు. ఈనెల 30న హైదరాబాద్‌లోని వివిధ రంగాల ప్రముఖులతో సమావేశం కానున్నారు. మే 4వ తేదీన నారాయణ పేట్, చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గాల్లో బహిరంగ సభల్లో పాల్గొననున్నారు. ఎన్నిలకు కేవలం రెండు వారాలు ఉండడంతో బీజేపీ హైకమాండ్ తెలంగాణపై దృష్టి పెట్టింది. వరుసగా పార్టీ అగ్రనేతలు రాష్ట్రంలో పర్యటించనున్నారు. వారానికి మూడు లేదా నాలుగు సభలు ఏర్పాటు చేయాలని భావిస్తున్నారు.

# తెలంగాణ ఇంటర్ ఫలితాలు వెల్లడి

**మొదటిపేజీ తరువాయి**

ఫస్టియర్ పరీక్షలకు మొత్తం 4.78 లక్షల విద్యార్థులు హాజరుకాగా.. 2.87 లక్షల మంది ఉత్తీర్ణులయ్యారు. సెకండియర్ పరీక్షలకు మొత్తం 5.02 లక్షల మంది హజరవగా.. 3.22 లక్షల మంది పాసయ్యారు. ఎప్పటిలాగే ఈసారి కూడా బాలుర కంటే బాలికలదే పైచేయిగా ఉంది. బాలికల కేటగిరీలో ఫస్టియర్‌లో 68.35 శాతం మంది ఉత్తీర్ణత సాధించగా.. బాలుర కేటగిరీలో కేవలం 51.5 శాతం మంది మాత్రమే ఉత్తీర్ణులయ్యారు. సెకండియర్ బాలికల కేటగిరీలో 72.53 శాతం మంది ఉత్తీర్ణులు కాగా.. బాలుర కేటగిరీలో 56.1 శాతం మంది మాత్రమే ఉత్తీర్ణత సాధించారు. ఇక జిల్లాల వారీగా చూసుకుంటే ఇంటర్ ఫస్టియర్ ఫలితాల్లో రంగారెడ్డి జిల్లా 71.7 శాతం ఉత్తీర్ణతతో ప్రథమ స్థానంలో ఉండగా.. మేడ్చల్ జిల్లా 71.58 శాత ఉత్తీర్ణతతో ద్వితీయ స్థానంలో, ములుగు జిల్లా 70.01 శాతం ఉత్తీర్ణతతో తృతీయ స్థానంలో నిలిచాయి. అదేవిధంగా సెకండ్ ఇయర్ ఫలితాల్లో 82.95 శాతం ఉత్తీర్ణతతో ములుగు జిల్లాకు ప్రథమ స్థానం, 79.31 శాతం ఉత్తీర్ణతతో మేడ్చల్ జిల్లాకు ద్వితీయ స్థానం, 77.63 శాతం ఉత్తీర్ణతతో రంగారెడ్డి జిల్లాకు తృతీయ స్థానం దక్కాయి.

### మే 24 నుండి అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ

తెలంగాణలో మే 24 నుండి ఇంటర్ అడ్వాన్సడ్ సప్లిమెంటరీ పరీక్షలు ప్రారంభం కానున్నాయి. జూన్ ఒకటో తేదీ వరకు పరీక్షలు జరగనున్నాయి. ఈ మేరకు ఇంటర్ బోర్డు షెడ్యూల్ రిలీజ్ చేసింది. ఉదయం 9 గంటల నుంచి 12 గంటల వరకు ఫస్ట్ ఇయర్ పరీక్షలు.. మధ్యాహ్నం 2 గంటల నుంచి 5 గంటల వరకు సెంకడియర్ పరీక్షలు జరగనున్నాయి. సప్లిమెంటరీ పరీక్షలకు సంబంధించిన పరీక్ష ఫీజును ఏప్రిల్ 25 నుంచి మే 2వ తేదీ వరకు ఆయా కాలేజీల్లో స్వీకరించనున్నారు. రీకౌంటింగ్, రీవెరిఫికేషన్‌కు సంబంధించి కూడా ఇదే సమయంలో ఆన్‌లైన్‌లో ఫీజు చెల్లించాల్సి ఉంటుంది. రీకౌంటింగ్ కోసం ఒక్కో పేపర్‌కు రూ. 100, రీకౌంటింగ్‌కు ఒక్కో పేపర్‌కు రూ. 600 చెల్లించాల్సి ఉంటుంది. ఏప్రిల్ 24వ తేదీ ఉదయం ఇంటర్ ఫస్ట్, సెంకడియర్ ఫలితాలను అధికారులు విడుదల చేశారు. ఈ ఏడాది 9.80 లక్షల మంది విద్యార్థులు పరీక్షలు రాయగా ఫస్టియర్ లో 60.01 శాతం, సెకండియర్ 64.19 శాతం మంది ఉత్తీర్ణత సాధించారు. రంగారెడ్డి జిల్లా టాప్ లో నిలిచింది. 2023 ఫలితాలతో పోల్చితే ఈ ఏడాది ఉత్తీర్ణత శాతం స్వల్పంగా తగ్గింది.

### ఇద్దరు అమ్మాయిల బలవన్మరణం

కొంతమంది విద్యార్థులు పరీక్షలో ఉత్తీర్ణత సాధించలేదని మనస్తాపానికి గురై బలవన్మరణానికి పాల్పడుతున్నారు. తాజాగా ఇంటర్ ఫెయిల్ అయినందుకు ఇద్దరు అమ్మాయిలు తనువు చాలించారు. మెదక్ జిల్లా శేరిపల్లిలో ఇంటర్ సెకండియర్ బాలిక పంబాల రమ్య ఉత్తీర్ణత సాధించలేదు. మనస్తాపానికి గురైన ఆమె.. గ్రామ శివారులో రైలు కింద పడి ఆత్మహత్య చేసుకుంది. ఖమ్మం జిల్లా ముదిగొండలో వాకదాని వైశాలి (17) ఇంటర్ ఫస్ట్ ఈయర్ చదువుతుంది. ఫలితాల్లో ఒక సబ్జెక్టు ఫెయిల్ కావడంతో మనస్తాపానికి గురై.. ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఫ్యాన్ కు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుంది. ఫెయిలైతే సప్లిమెంటరీలో పాస్ కావొచ్చు కానీ జీవితం తిరిగి రాదంటూ లెక్చరర్లు చెబుతున్నారు.

## సంపాదకీయం

# కెసిఆర్ వితండవాదం !

తప్పులెన్ను వారు తమ తప్పులెరగరు..అని శతకకారుడు ఎప్పుడో చెప్పాడు. అది కెసిఆర్ విషయంలో బాగా పనికి వస్తుంది. ఎన్నో తప్పులు చేసినా..కనీసం ఒక్కటయినా ఒప్పుకోవడానికి ఆ మహానుభావుడు సిద్దంగా లేదు. అందులో ప్రధానమైనదే ఫోన్ ట్యాపింగ్ అంశం. మొత్తానికి ఫోన్ ట్యాపింగ్‌తో తమకు సంబంధం లేదని మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ ఒక్కముక్కలో తేల్చేశారు. పోలీసులు విధి నిర్వహణలో భాగంగా చేసే పనికి తమకు సంబంధం లేదన్నారు. ఫోన్ ట్యాపింగ్ సిల్లీ, థర్డ్ క్లాస్ ఆరోపణ. లా అండ్ ఆర్డర్ కాపాడటానికి, ప్రతీప శక్తులను అడ్డుకోవడానికి పలు మార్గాల్లో పోలీసులు సమాచారం సేకరిస్తుం టారు. అందులో ఇంటర్‌సెప్షన్ ఒకటి. అది అధికారికంగా చేస్తారు. 'ఫలానా వ్యక్తుల ఫోన్లను ట్యాప్ చేసినం' అని అధికారులు ముఖ్యమంత్రి కి చెప్పరు. సీఎంకు సంబంధముండదు. ఇప్పుడున్న ముఖ్యమంత్రికీ రోజూ ఇంటెలిజెన్స్ బ్రీఫింగ్ వస్తుంది. దీన్నికూడా రాజకీయం చేయడమంటే దివాళాకోరుతనం ఇంకోటి ఉండదని ఓ టీవీ ఛానల్ ఇంటర్వ్యూలో స్పష్టం చేశారు. ఇంతకాలం మౌనంగా ఉంటూ తనపై వచ్చిన ఆరోపణలను ఇలా కొట్టి పడేశారు. అయితే ఇప్పటి వరకు జరిగిన, జరుగుతున్న దర్యాప్తులో అనేక విషయాలు బయట పడుతున్నాయి. వాటి గురించి మాట్లాడ లేదు. మళ్లీ అసెంబ్లీ ఎన్నికలు జరిగితే మాత్రం తానే సిఎంనని కూడా చెప్పుకున్నారు. నిజానికి ఇలా జరుగుతాయా అన్నది ఆయనకే తెలియాలి. ఆర్థిక దివాళా అన్నది అతిపెద్ద సమస్య. దీనిపై స్పష్టమైన ప్రకటన చేయలేదు. 2014లో తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత టీఆర్‌ఎస్ అంటే ప్రస్తుతం బీఆర్‌ఎస్ పార్టీ తెలంగాణలో అధికారంలో వచ్చింది. కేసీఆర్ అధికార పగ్గాలు చేపట్టిన అనంతరం తెలంగాణలో ఉద్యమ నినాదాలకు తిలోదకాలు ఇచ్చి నియంతృత్వ పాలన సాగించారు. నేనే రాజు,నేనే మంత్రి అనే రీతిలో నియంత పాలన సాగింది. ప్రతిపక్షాలు లేని వ్యవస్థ కావాలని కలలు కన్నారు. ప్రతిపక్షాలను గౌరవించకుండా, వాటిని గుర్తించకుండా పాలన చేశారు. ఏ ఒక్క సందర్భంలోనూ పదేళ్ల కాలంలో ఆయన విపక్షాలతో చర్చించలేదు. సంచలనం కలిగించిన పేపర్ లీకేజీలు, మేడిగడ్డ కుంగుబాటు వంటి సమస్యలను కూడా ఏనాడు చర్చించలేదు. అసెంబ్లీలో చర్చ లేకుండా చేశారు. ఇకపోతే ప్రతిపక్ష మే లేకుండా చేయాలని చూసి కాంగ్రెస్, టిడిపి, సిపిఐ ఎమ్మెల్యేలను గంపగుత్తగా తన మందలో కలుపుకున్నారు. దీనికి తెలంగాణ పునరేకీకరణ అని చెప్పుకొచ్చారు. ఈ పార్టీలకు తెలంగాణలో ఉనికి లేకుండా చేశారు. ఆ తరువాత కాంగ్రెస్ నాయకులను కూడా కొనుగోలు చేసి ఆ పార్టీని బలహీనపర్చారు. ఇప్పుడు పార్టీ మారిన ఎమ్మెల్యేలపై వేటువేయండి అంటున్న నేతలంతా అప్పుడు నిర్లజ్జగా ఎమ్మెల్యేలను కలుపుకున్నారు. అసెంబ్లీలో ఎవ్వరినీ మాట్లాడనీయకుండా చేశారు. మాట్లాడిన వారిని సస్పెండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో ప్రత్యేక పాత్ర పోషించిన అన్ని పార్టీల ఎమ్మెల్యేను కూడా దుర్మార్గంగా టీఆర్‌ఎస్‌లో చేర్చుకున్నారు. 2018లో టీఆర్‌ఎస్ పార్టీ మరోసారి అధికార పగ్గాలు చేపట్టిన తరువాత అదే పనిని కొనసాగించారు. తెలంగాణ అంటే టీఆర్‌ఎస్ అంటే నేనే అనే అహంభావంతో కెసిఆర్ వ్యవహరిం చారు. అందుకే ప్రభుత్వం పడిపోయాకనే జరిగిన అనేక అవతవకలు అక్రమాలు బయటకు వస్తున్నాయి. ఈ క్రమంలో ఫోటన్ ట్యాపింగ్‌ను తూఛ్.. అన్నంత మాత్రాన అది పోయేది కాదు. నిజాలు నిగ్గు తేలుస్తారు. ఎవరెవరు ఎలా వ్యవహరించారో, ఎంతగా బరితెగించారో తెలుస్తోంది. ప్రభుత్వ యంత్రాంగంలోతనకు నచ్చిన ఐఏఎస్, ఐపీఎస్‌లు, ఉన్నతాధికారులు.. అంటే చెబితే వినే వారిని ఏళ్లుగా ఒకే పదవిలో కొనసాగించారు. పది జిల్లాల తెలంగాణ 33 జిల్లాలు చేసి పరిపాలన చిన్నాభిన్నం చేశారు. ఇలాచేసి ప్రభుత్వ సొమ్మును దుర్వినియోగం చేశారు. అనవసరంగా కలెక్టరేట్ల నిర్మాణాలకు తగలేశారు. ఇలాంటి సమయాల్లో కూడా విపక్షాలతో చర్చించాలన్న ఇంగితం కెసిఆర్ ప్రదర్శించలేదు. ఏకపక్ష నిర్ణయాలు, నియంతృత్వం పోకడలు భరించలేనంతగా సాగాయి. ఉద్యమంలో పాల్గొన్న మేధావుల సలహాలు తీసుకోకపోవడం అటుంచి వారిని గడపకూడా తొక్కనీయలేదు. ఏకవ్యక్తి పోకడలతో అధికార దుర్విని యోగానికి పాల్పడ్డాడు. చట్టాలను చట్టుబండలు చేశాడు. మాట్లాడిన వారిపై కేసులు పెట్టారు. ప్రాజెక్టుల్లో అయితే భారీగా అవినీతి బయటపడిరది. రైతులను రోడ్డున పడేశారు. ఊళ్లకు ఊళ్లు ఖాళీ చేయించి జులుం చలాయించారు. అయినా వారికి గౌరవంగా దక్కాల్సిన పరిహారం దక్కలేదు. సాగునీటి ప్రాజెక్టులు పనులను పక్కకు పెట్టి మేడిగడ్డ అన్నారు. సుందిళ్ల బ్యారేజిలు కట్టి కాళేశ్వరం రూపొందించారు. కాళేశ్వరం పేరుతో ప్రత్యేక కార్పొరేషన్ పెట్టి దాదాపు 94 వేల కోట్ల రూపాయల ఖర్చు చేశారు. ఇలా ఇబ్బడి ముబ్బడిగా చేసిన అప్పులు ఆర్థిక అరాచకత్వానికి అద్దం పడుతున్నది. అడ్డగోలుగా విద్యుత్ వ్యయం, అప్పులు, వడ్డీలు, కాళేశ్వరం ప్రాజెక్టు రూపేణా ప్రభుత్వం విూద ఆర్థిక భారం మోపారు. సాగునీటి ప్రాజెక్టు నిర్మాణం విషయం లో కేసీఆర్ ఒంటెద్దు పోకడలు అనేక తప్పటడుగులు వేశారు. సిద్ధిపేటతోపాటు కేసీఆర్ ఫామ్‌హౌజ్‌కు నీళ్లు వచ్చే విధంగా కొండపోచమ్మ రిజర్వాయర్ నిర్మాణం చేపట్టారు. మేడిగడ్డ వద్ద పిల్లర్లు కుంగిపోవడం, సుందిళ్ల వద్ద ప్రాజెక్టులకు బుంగలు పడటం కేసీఆర్ మార్కు పాలనకు అద్దం పడుతోంది. ప్రజాసమస్యల వేదిక ప్రజాగొంతుక అయిన ఇందిరాపార్కు ధర్నాచౌక్ ఎత్తివేసిన ఘనత కూడా కేసీఆర్‌కే చెల్లుతుంది. ఇలా అనేక అవకతవకలు, అక్రమాలకు పాల్పడ్డ కెసిఆర్..తప్పులను ఒప్పుకోవడానికి సిద్దంగా లేరు. ఇంకా నాలుగు నెలల క్రితమే అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పాలకులపై ఎదురుదాడికి దిగుతున్నారు. వారు ఏవిూ చేయడం లేదని రోడ్డెక్కి గోల చేస్తున్నారు. రాజకీయాలను భ్రష్టు పట్టించిన కేసీఆర్‌కు ఇప్పుడు బీఆర్‌ఎస్ మునిగిపోయే ప్రమాదం ఏర్పడిరది. అయినా తండ్రీ కొడుకులు, అల్లుడు బింకం వదలడం లేదు. కవిత లిక్కర్ కేసు ఉత్తిదే అంటారు. ఫోన్ ట్యాపింగ్ ఉత్తిదే అంటారు. అప్పులు చేసి అభివృద్ధి చేశామంటారు. ఇలా వారు చెప్పినవి నమ్మితే మోసపోయేది ప్రజలే.

# అసమర్థుల చేతుల్లో రాష్ట్రం ఆగం

నల్గొండ బ్యూరో, (నినాదం న్యూస్ )



తెలంగాణలో అసమర్థులు రాజ్యాన్ని ఏలుతున్నారని బీఆర్‌ఎస్ చీఫ్ కేసీఆర్ మండిపడ్డారు. అడ్డగోలు హావిూలు ఇచ్చి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందన్నారు. బుధవారం రాత్రి నల్గొండ జిల్లా మిర్యాలగూడ లో పార్లమెంట్ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా పోరుబాట ... రోడ్ షో ను మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కరరావు ఆధ్వర్యంలో నిర్వహించిన రోడ్ షోలో కెసిఆర్ మాట్లాడారు. రైతుబంధు అడిగితే చెప్పుతో కొడతామని ఓ మంత్రి అంటున్నారని.. రైతుల చెప్పులు ఇంకా గట్టిగా ఉంటాయని తాను మంత్రికి చెప్పనని కేసీఆర్ అన్నారు. బీఆర్‌ఎస్ హయాంలో 24 గంటలు వచ్చిన కరెంట్ ఇప్పుడు ఎందుకు రావడం లేదని ప్రశ్నించారు. బీఆర్‌ఎస్ హయాంలో మిగులు విద్యుత్ ఉండేలా చేశామన్నారు. కాంగ్రెస్ హయాంలో రైతుబంధులో దగా.. రైతుబీమా ఉంటుందో.. ఊడుతుందో తెలియదన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్‌ఎస్ ఎంపీ అభ్యర్థులు గెలిస్తే ప్రభుత్వం మెడలు వచ్చి 420 హావిూలను అమలు చేయించేలా పోరాటం చేస్తామన్నారు. జైళ్లకు భయపడే వ్యక్తి తాను కాదన్నారు కేసీఆర్. తాను జైళ్లకు బయపడితే తెలంగాణ వచ్చేదా అని ప్రశ్నించారు. నల్గొండ బీఆర్‌ఎస్ ఎంపీ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డికి ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్‌ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖరరావు నిప్పులు చెరిగాయి. బస్‌యాత్రలో భాగంగా బుధవారం సాయంత్రం మిర్యాలగూడలో జరిగిన కార్యక్రమంలో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 'ఈ రోజు పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా మళ్లీ మీ దర్శనానికి రావడం జరిగింది. ఏం జరుగుతుంది ఈ రాష్ట్రంలో. నాలుగైదు నెలల కిందట ధీమాగా ఉన్న రైతు ఈ రోజు దిగాలుపడి చాలా బాధలో ఉన్నాడు. ఆ నాడు నేను నీళ్ల కోసం, నిధుల కోసం, కరెంటు కోసం, మన ప్రజల కోసం ఉద్యమిస్తే.. 15 సంవత్సరాల పోరాటం తర్వాత బ్రహ్మాండంగా మనం తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నాం' అన్నారు. ఆ నాటి నుంచి ఈనాటి వరకు మన పోరాటం నీళ్లు. తెలంగాణ బతుకే నీళ్లపై పోరాటం. ఈ జిల్లాల్లో మంత్రులున్నారు. ఇరిగేషన్ మినిస్టర్ స్వయంగా ఇక్కడ ఉన్నడు. వీళ్లు దద్దమ్మల్లా పోయి నాగార్జునసాగర్ కట్టపై కేంద్రానికి, కేఆర్‌ఎంబీకి అప్పగించారు. మీరంతా కళ్లారా చూశారు. విూ అందరినీ నేను ఒకటే కోరుతున్నా. 1956 నుంచి ఈ నాటి వరకు మనకు శత్రువే కాంగ్రెస్ పార్టీ. 56వ సంవత్సరంలో ఏపీలో కలిపి 58 సంవత్సరాలు అనేక రకాలుగా గోసపెట్టిందే కాంగ్రెస్ పార్టీ. మొన్న ఎన్నికల్లో అడ్డగోలు హావిూలు ఇచ్చింది. నోటికి మొక్కాలి అన్ని హావిూలు ఇచ్చారు. 420 హావిూలు ఇచ్చి.. సక్కగా ఉన్న తెలంగాణలో ఉడుముల్లా సొచ్చి మనకు అవస్థలు తెచ్చిపెడుతున్నారు. రైతుబంధు కావాలని రైతులు అడిగితే చెప్పుతోని కొడుతా అని ఒక మంత్రి మాట్లాడుతున్నడు. చెప్పులు విూకే లేవు రైతులకు కూడా ఉంటయ్, వాళ్ల చెప్పులు చాలా బందబస్తుగా ఉంటయ్ అని నేను చెప్పిన' అంటూ గుర్తు చేశారు కేసీఆర్. బీఆర్‌ఎస్ పాలనలో తెలంగాణలో 18 పంటలకు ఏమాత్రం వెనుకాముందు కాకుండా బ్రహ్మాండంగా సాగర్ ఆయకట్టంతా నీళ్లిచ్చి బంగారు పంటలు పండిరచాం. ఇవాళ ఈ రోజు ఏమైంది? సాగర్‌లో నీళ్లు ఉండే.. ఇవ్వగలిగే అవకాశం ఉండే. ఈ దద్దమ్మలకు దమ్ములేక.. ప్రాజెక్టును తీసుకుపోయి కేఆర్‌ఎంబీ చేతులో పెట్టి పంటలన్నీ ఎండబెట్టారు. తెలంగాణ వచ్చిన తర్వాత పంటలు ఎండినయంటే ఇదే మొదటిసారి. రైతుబంధులో ధగా.. రైతుబీమా ఉంటదో ఊడుతదో తెలియదు. బ్రహ్మాండంగా కేసీఆర్ ఉన్నన్ని రోజులు రెప్పపాటు పోని కరెంటు కటుక బంద్‌చేసినట్లే మాయమైంది. ఎక్కడికి పోయింది కరెంటు ? ఏమైంది కరెంటుకు ? వీళ్లు కొత్తగా గడ్డపారలు పట్టి తవ్వి పని చేయాల్సిన అవసరం లేకున్నా కేసీఆర్ తొమ్మిదేళ్లు ఇచ్చిన కరెంటును కూడా నడిపించలేని అసమర్థులు రాజ్యమేలుతున్నరు. కరెంటు ఎందుకు ఆగమవుతుంది' అంటూ రేవంత్ సర్కారును కేసీఆర్ ప్రశ్నించారు.ప్రజలను ఎందుకు బాధలుపెడుతున్నరు? మిగులు కరెంటు ఉండే పద్ధతిలో మేం చేశాం. ఆ మాత్రం విూకు చేయచేతనైతలేదా? సరఫరా జరిగిన కరెంటును అలాగే ఇవ్వచ్చు కదా? ఎందుకు ఇవ్వలేకపోతున్నారు ? మిషన్ భగీరథతో మంచినీళ్లు తెచ్చి అర్బన్ ఏరియాలో.. మున్సిపల్ ఏరియాలో అన్నివర్గాల పేదలకు దొరకాలని ఒక్కరూపాయికే నల్లా కనెక్షన్ ఇచ్చాం. ప్రతి ఇంట్లో నల్లా బిగించి ప్రతి ఇంటికీ నల్లా నీరందించాం. ఇవాళ మిషన్ భగీరథ ఎందుకు నడుపలేకపోతున్నరు. విూ తెలివితక్కువతనం ఏందీ? దయచేసి ప్రజలు ఆలోచించాలి. ఆ నాడు నీళ్లకోసమే గోస. నాలుగైదు నెలలకే.. కేసీఆర్ పక్కకు జరుగంగనే ఎందుకు మాయమైపోయినయ్ ? ఎందుకు బాధపడుతున్నరు ? సమాధానం చెప్పాలి' అని డిమాండ్ చేశారు. ఈ జిల్లాలో ఉన్న మంత్రులు కేసీఆర్‌ను తిట్టడం ఒకటే పని. కేసీఆర్‌ను తిట్టాలి పబ్బం గడుపుకోవాలి తప్పా.. పంటలు ఎండబెట్టారు.. రైతుబంధు ఎగొట్టారు.. రైతుబంధు ఐదెకరాలు అని మాట్లాడుతున్నారు. ఏం పోయింది విూ అబ్బసొత్తా ? ఇచ్చేందుకు విూకు ఏం బాధైంది. ప్రభుత్వం సహాయం లేకుండా ప్రపంచంలో ఎక్కడా రైతులు వ్యవసాయం చేయడం లేదు. దాన్ని గమనించే భారతదేశంలో తొలిసారిగా రైతులకు అండగా ఉండాలని, అప్పులు తీరాలని బ్జడెట్ నుంచి రూ.15వేలు`రూ.16వేలకోట్లు పెట్టి రైతుబంధు ఇచ్చాం. నేను వస్తుంటే ఆర్జాలబావి దగ్గర బస్సును రైతులు ఆపారు. సార్ 20 రోజులైంది ధాన్యం తెచ్చి ధాన్యం కొనడం లేదని చెప్పారు. ఎందుకు వస్తుంది ఈ పరిస్థితి ? బీఆర్‌ఎస్ గవర్నమెంట్ ఉన్నప్పుడు ఇదే నరేంద్ర మోదీ వడ్లు కొన అని మొండి కేస్తే.. ముఖ్యమంత్రితో సహా తెలంగాణ మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ఢల్లీలో ధర్నా చేసి.. నరేంద్ర మోదీ మెడలు వంచి.. మా తెలంగాణ పండిస్తున్నది. న్యాయంగా కొనాలి అని చెప్పి కొనుగోలు చేసేలా చేశాం. మద్దతు ధర రూపాయి తగ్గకుండా ధాన్యం కొనుగోలు చేసి రైతుల అకౌంట్లలో వేశాం' అన్నారు. పోరుబట రోడ్డు షో కార్యక్రమంలో జిల్లా పార్టీ అధ్యక్షుడు రవీందర్ నాయక్, మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంతకండ్ల జగదీశ్ రెడ్డి, రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్య యాదవ్, ఎంపీ ఎన్నికల సమన్వయకర్త తిప్పిన విజయసింహారెడ్డి, ఎంపీ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు నల్లమోతు భాస్కరరావు, కంచర్ల భూపాల్ రెడ్డి, బొల్లం మల్లయ్య యాదవ్,గాదరి కిషోర్, ట్రైకర్ మాజీ చైర్మన్ రామచంద్రనాయక్ జిల్లా రైతుబంధు మాజీ అధ్యక్షులు చింత రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, డీసీఎంఎస్ చైర్మన్ దుర్గంపూడి నారాయణరెడ్డి, ఎన్ బి ఆర్ ఫౌండేషన్ చైర్మన్ నల్లమోతు సిద్ధార్థ , జడ్పీటీసీలు, ఎంపీపీలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సమస్యలు తీర్చకుంటే పార్లమెంట్ ఎన్నికల్లో ఓటెయ్యం

మంచిర్యాల ప్రతినిధి (నినాదం న్యూస్)



తమ గ్రామంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించకుంటే రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో తాము ఓటెయ్యమంటు తీర్మానించుకున్నారు మంచిర్యాల జిల్లా కోటపల్లి మండలంలోని రాజారాం గ్రామస్తులు.సుమారు 100కు పైగా కుటుంబాలు జీవనం సాగిస్తున్న ఈ మారుమూల గ్రామం వ్యవసాయ ఆధారితంగా ఇక్కడి ప్రజలు పంటలు పండించుకుంటు తమ జీవనం సాగిస్తున్నారు.ఎన్ని ప్రభుత్వాలు మారినా తమ గ్రామానికి చేసింది శూన్యమేనని,కాంగ్రెస్ ప్రభుత్వంలోనైనా న్యాయం జరిగేనా అని ఆ గ్రామస్థులంతా ఎన్నో ఆశలతో ఎదురుచూస్తున్నారు.ఈ గ్రామస్తులంతా కలిసి సమిష్టిగా తీసుకున్న నిర్ణయం రాష్ట్ర వ్యాప్తంగా చర్చనీయాంశమైంది.మే నెలలో జరగబోయే పార్లమెంట్ ఎన్నికలను బహిష్కరిస్తు వారు నిర్ణయం తీసుకోవడమే రాజకీయ నాయకులకు పెద్ద సవాల్ గా మారింది.

గోదావరి నది పరివాహక ప్రాంతానికి అనుకొని ఉన్న ఈ గ్రామం ప్రభుత్వాలు మారిన రాష్ట్రాలు,మండలాలు మారినా ఆ గ్రామంలో చూద్దామన్నా మచ్చుకైనా అభివృద్ధి కనిపించకపోవడం గమనార్హం.గ్రామంలో కనీస మౌలిక సదుపాయాలు కూడా లేక గ్రామ ప్రజలు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారు.పాలకులు,అధికారులకు తమ గ్రామంలోని పరిస్థితి చెప్పుకున్నా పట్టించుకునే నాథుడే లేడని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.దీంతో వారు తాజాగా ఓ కఠిన నిర్ణయం తీసుకున్నారు.తమ గ్రామం వైపు కన్నెత్తి కూడా చూడని అధికారులకు,ప్రజాప్రతినిధులకు తగిన బుద్ధి చెప్పాలని వారంతా సమిష్టిగా ఓ కఠిన నిర్ణయం తీసుకున్నారు.ఇప్పుడు ఈ నిర్ణయమే ఆ గ్రామాన్ని రాష్ట్ర వ్యాప్తంగా వార్తల్లో నిలిపింది.

దశాబ్దానికి పైగా తమ గ్రామంలో మౌలిక వసతుల కల్పనలో గత ప్రభుత్వాలు విఫలమయ్యాయని,తాజాగా గెలిచిన కాంగ్రెస్ ఎమ్మెల్యే కూడా తమ గ్రామం వైపు కన్నెత్తి కూడా చూడడంలేదని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఓట్లప్పుడు తప్ప మరెప్పుడు తమ గ్రామం పట్ల ప్రజాప్రతినిధులకు అవసరం పడటం లేదని వారు తమ గోడు వెళ్లబోసుకుంటున్నారు.ఇక అలా అయితే కుదరదని ఎన్నికలకు దూరంగా ఉంటేనే మంచిదని అప్పుడే తమను అధికారులు గుర్తిస్తారేమో అన్న నిర్ణయానికి వచ్చారు ఆ రాజారాం గ్రామస్తులు.

సుమారు1000మంది వరకు ఓటర్లు కలిగిన ఈ గ్రామంలో ప్రతీ ఎన్నికల ముందు గ్రామంలో నెలకొన్న సమస్యలను నాయకుల దృష్టికి తీసుకెళ్లినా,వారి తీరు మాత్రం మారడం లేదని గ్రామస్థులు వాపోతున్నారు.ఇచ్చిన హామీలు నీటి మీద బుడగలు గానే మిగిలిపోతున్నాయని వారు తమ ఆక్రోశాన్ని వెలిబుచ్చారు.ముఖ్యంగా ఆ గ్రామంలో మంచినీటి సరఫరా లేక తల్లడిల్లిపోతున్నారు వారంతా.ఇకపోతే రవాణా వ్యవస్థ సరిగా లేక తాము నరక యాతన పడుతున్నామని గ్రామస్తులు తెలిపారు.కొత్త ప్రభుత్వం ఏర్పడితేనైనా తమ సమస్యలు పరిష్కారం అవుతాయని ఎంతో ఆశతో ఎదురు చూస్తున్న తమ ఆశలు అడియాశలుగానే మిగిలిపోయాయని వారు కన్నీటిపర్యంతమయ్యారు.తమ గ్రామంలో నెలకొన్న సమస్యలను తీర్చే వరకు తాము వెనుకడుగు వేయబోమని ఇకనైనా పాలకులు,అధికార యంత్రాంగం స్పందించి తమ సమస్యలను తీర్చాలని గ్రామస్తులు కోరుతున్నారు.

కోటపల్లి మండలం రాజారాం గ్రామస్తులు పార్లమెంట్ ఎన్నికలు బహిష్కరిస్తున్నాం అనడంతో గ్రామానికి జిల్లా యంత్రాంగం తరలి వెళ్ళింది.మండల తాహసిల్దార్,ఎస్ఐ ఇతర అధికారులు గ్రామంలోని ప్రజలతో అధికారులు జరిపిన చర్చలు విఫలమయ్యాయి.గ్రామంలో రహదారి,నీటి సమస్యలను పరిష్కరిస్తేనే పార్లమెంట్ ఎన్నికల్లో తాము ఓటు వేస్తామని తేల్చి చెప్పిన గ్రామ ప్రజలు.దీంతో చేసేదేమీ లేక అధికారులు వెనుదిరిగి వెళ్లిపోయారు.



# కోమటిరెడ్డికి మంచి భవిష్యత్ ఉంది

**సిఎం రేవంత్ వ్యాఖ్యల్లో నిజం ఉంది- మంత్రి ఉత్తమ్ కుమార్ వెల్లడి**

నల్లగొండ :
మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డికి భవిష్యత్తులో సీఎం అయ్యే అర్హత ఉందని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి కూడా అన్నారు. ఆయనకు కాంగ్రెస్‌లో మంచి భవిష్యత్ ఉందన్నారు. వెంకట్‌రెడ్డికి సీఎం అయ్యే అర్హత ఉందంటూ భువనగిరిలో సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలతో తాను ఏకీభవిస్తున్నట్లు ఆయన చెప్పారు. నల్లగొండలో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ కోమటిరెడ్డికి భవిష్యత్తులో మంచి అవకాశాలు వస్తాయన్నారు. కోమటిరెడ్డిని చూస్తే తనకు అసూయ కలుగుతుందన్నారు. కేంద్రం నుంచి రూ.700 కోట్లతో రింగ్ రోడ్డు నిర్మాణం,రూ. 280 కోట్లతో ఆర్ అండ్ బీ రోడ్ల నిర్మాణం ,రూ. 400 కోట్లతో నల్గొండ మున్సిపల్ అభివృద్ధి చేస్తున్నాడన్నారు. అయితే అదే వేదికపై ఉన్న వెంకట్‌రెడ్డి తనపై ఉత్తమ్ చేసిన వ్యాఖ్యలపై స్పందించారు. తనకు ముఖ్యమంత్రి పదవిపై ఆశ లేదన్నారు. సీఎంగా రేవంత్ రెడ్డి ఉంటారని స్పష్టం చేశారు. తన పట్ల అభిమానంతో ఉత్తమ్ అలా మాట్లాడారని మంత్రి కోమటిరెడ్డి అన్నారు. నల్గొండ లో బీఆర్‌ఎస్, బీజేపీలకు డిపాజిట్ దక్కదని ఉత్తమ్? అన్నారు. బీజేపీ తెలంగాణ కు చేసింది ఏవిూ లేదని, వారికి ఓట్లు అడిగే హక్కు లేదన్నారు. మోడీ నాయకత్వంలో ప్రజలకు అనాయ్యం జరిగిందన్నారు. బీఆర్‌ఎస్ పార్టీ గురించి మాట్లాడం దండగన్నారు. ఎన్నికల తర్వాత ఆ పార్టీ మనుగడ ప్రశ్నార్థకరమన్నారు. తెలంగాణలో బీఆర్‌ఎస్ ఒక్క సీటు కూడా గెలవదన్నారు. ఎస్‌ఎల్‌బీసీ, డిరడి, బీ వెల్లెంలతో పాటు పెండిరగ్ ప్రాజెక్టులు కూడా పూర్తి చేస్తామని చెప్పారు. మిల్లర్లు తక్కువ ధరకు వడ్లను కొనుగోలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# వలసపక్షులను నమ్మకుంటే మోసమే

మల్కాజిగిరికి రేవంత్ చేసింది సున్నా- మల్కాజిగిరి ప్రచారంలో కెటిఆర్

మేడ్చల్ మల్కాజ్‌గిరి :
మల్కాజ్‌గిరి పార్లమెంట్ నియోజకవర్గంలో వలస పక్షులకు ఓట్లు వేస్తే గెలిచిన తర్వాత మీకు కనబడరని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. కాబట్టి జాగ్రత్తగా ఆలోచించి ఓటు వేయాలన్నారు. మల్కాజ్‌గిరి బీఆర్‌ఎస్ పార్టీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి నామినేషన్ కార్యక్రమం సందర్భంగా కేటీఆర్ రోడ్ షోలో పాల్గొని ప్రసంగించారు. గత ఎన్నికల్లో మల్కాజ్‌గిరిలో రేవంత్ రెడ్డి స్వల్ప మెజార్టీతో గెలిచారని కేటీఆర్ గుర్తు చేశారు. రేవంత్ రెడ్డికి మల్కాజ్‌గిరి ఎంతో ఇచ్చింది. పీసీసీ, సీఎం పదవులు రావటానికి మల్కాజ్‌గిరి ప్రజలే కారణం. అలాంటి రేవంత్ రెడ్డి ఇక్కడి ప్రజలకు ఏం చేయలేదు. పార్లమెంట్‌లో పత్తా లేకుండా పోయిండు. ప్రజలకు కష్టం వస్తే కనబడకుండా పోయిండు. ఈ వలస పక్షులకు ఓట్లు వేస్తే గెలిచిన తర్వాత మీకు కనబడరు. మీకు 24 గంటలు అందుబాటులో ఉండే రాగిడి లక్ష్మారెడ్డిని గెలిపించండి అని ప్రజలను కేటీఆర్ కోరారు.పదేళ్ల అభివృద్ధి కేసీఆర్ పాలన.. వంద రోజులు అబద్ధం రేవంత్ రెడ్డి పాలన అని కేటీఆర్ పేర్కొన్నారు. బడే భాయ్ మోదీ మనకు బడా మోసం చేసిండు. చోట భాయ్ రేవంత్ రెడ్డి మనల్ని ఇక్కడ మోసం చేసిండు. వంద రోజుల్లో అందరికీ అన్ని చేస్తా అంటూ చోటా భాయ్ మోసం చేసిండు. పైన పెద్ద మోసగాడు కింద చిన్న మోసగాడు. అసెంబ్లీ ఎన్నికలకు ముందు రేవంత్ రెడ్డి మోసం పార్ట్ `1 అనే సినిమా చూపించిండని మండిపడ్డారు.

# సుప్రీం దెబ్బతో దిగివచ్చిన పతంజలి

**క్షమాపణలు కోరుతూ భారీ ప్రకటనలు**

**న్యూఢిల్లీ:**
పతంజలి ప్రకటనల వివాదంలో సుప్రీం ఆదేశాలతో దిగివచ్చింది. భారీ ప్రకటనను ఇచ్చి క్షమాపణలు కోరింది. ఎన్నిసార్లు మందలించినా తీరు మార్చుకోవడం లేదంటూ సుప్రీంకోర్టు ఇప్పటికే అక్షింతలు వేసింది. ఆ తరవాత రామ్‌దేవ్ బాబాతో పాటు ఆచార్య బాలకృష్ణ స్పందించారు. కోర్టుకు క్షమాపణలు చెప్పారు. అయితే...పేపర్లలో పతంజలి ప్రకటనలు ఏ సైజ్‌లో అయితే వేస్తారో అదే సైజ్‌లో క్షమాపణలు చెబుతూ ప్రకటనలు వేయాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. ఈ మేరకు ఇప్పటికే ఓ రోజు యాడ్స్ వేసిన పతంజలి వరుసగా రెండోరోజూ ప్రకటన ఇచ్చింది. తప్పుదోవ పట్టించే ప్రకటనలు చేసినందుకు అందరినీ క్షమాపణలు కోరుతున్నట్టు అందులో పేర్కొంది. 'ఇప్పటి వరకూ మా ప్రకటనల్లో వచ్చిన తప్పులకు క్షమాపణలు కోరుతున్నాను. ఇలాంటి పొరపాటు మళ్లీ జరగకుండా జాగ్రత్తపడతాం. ఇకపై నిబద్ధతగా ఉంటాం అని పతంజలి ప్రకటించారు. సుప్రీంకోర్టు దెబ్బకి దిగొచ్చిన పతంజలి, క్షమాపణలు కోరుతూ న్యూస్‌పేపర్‌లలో భారీ ప్రకటనలు చేసింది. అంతకు ముందు సుప్రీంకోర్టు పతంజలిపై దాఖలైన పిటిషన్‌పై విచారణ జరిపింది. పతంజలి ఉత్పత్తులపై న్యూస్ పేపర్‌లలో భారీ ఎత్తున ప్రకటనలు ఇస్తున్న విషయాన్ని ప్రస్తావించింది. క్షమాపణలు కూడా అదే స్థాయిలో చెప్పాలని స్పష్టం చేసింది. జస్టిస్ హిమా కోహ్లీ, జస్టిస్ అప్ాసనుద్దీన్ అమానుల్లాతో కూడిన ధర్మాసనానికి రామ్‌దేవ్ బాబా వివరణ ఇచ్చారు. దాదాపు 67 వార్తాపత్రికల్లో క్షమాపణలు కోరుతూ ప్రకటనలు ఇచ్చినట్టు వెల్లడిరచారు. వీటి కోసం తమ సంస్థ రూ.10 లక్షలు ఖర్చు చేసినట్టు తెలిపారు. అయితే...క్షమాపణలు చెప్పిన తీరునీ తప్పుబట్టింది కోర్టు. 'మీరు ఇచ్చిన ప్రకటనల సైజ్‌ని మార్చి మాకు చూపించకండి. వాటిని ఏ సైజ్‌లో ప్రింట్ చేయించారో చెప్పండి. ఇంత చిన్నగా ఉంటే మైక్రోస్కోప్‌లు పెట్టుకుని చూడాలా..? కేవలం పేపర్‌మీద కనిపిస్తే చాలదు. అందరికీ కనిపించాలని ఆదేశించింది.

# బిఆర్ఎస్ నుండి బిజెపిలోకి...

## ఈటల సమక్షంలో చేరిన మౌలాలి డివిజన్ నాయకులు





**మల్కాజిగిరి, ఏప్రిల్ 24(నినాదం న్యూస్):** మౌలాలి కార్పొరేటర్ గున్నాల సునీత శేఖర్ యాదవ్ ఆధ్వర్యంలో బిజెపి మల్కాజిగిరి పార్లమెంట్ అభ్యర్థి ఈటెల రాజేందర్ సమక్షం లో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు పోలపల్లి జగదీష్ యాదవ్, ఒగ్గు మురళీకృష్ణ, యాద గిరి, రాజు, కిరణ్ యాదవ్, మహేందర్ తో పాటు సుమారు 50 మంది బిజెపి తీర్థం పుచ్చుకున్నారు. అనంతరం బుధవారం మౌలాలి డివిజన్ కార్పొరేటర్ గున్నాల సునీత శేఖర్ యాదవ్ కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ గున్నాల సునీత శేఖర్ యాదవ్ మాట్లాడుతూ దేశ ప్రధాని నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అభివృద్ధి పట్ల, దేశ రక్షణ సంపద ఎంతో అభివృద్ధి చెందిందని ఆకర్షితులై ఇతర పార్టీల నుండి బిజెపి పార్టీలో చేరుతున్నారని అన్నారు. పూలపల్లి జగదీష్ యాదవ్ తిరిగి బిజెపిలో మాకు మరింత బలం చేకూరిందని, భవిష్య త్తులో గట్టిగా ప్రచారం చేస్తూ, ప్రత్యర్థులైన బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలకు డిపాజిట్లు కూడా రాకుండా ప్రచారం చేసి, బిజెపి పార్టీ అభ్యర్థి ఈటల ను అత్యధిక మెజార్టీతో గెలిపించుకుంటామని తెలిపారు బిఆర్ఎస్ పార్టీ నుండి బిజెపి పార్టీలో చేరిన పూలపల్లి జగదీష్ యాదవ్ మాట్లాడుతూ గతంలో బిజెపి పార్టీలో ఉన్నానని, తర్వాత బిఆర్ఎస్ వెళ్లానని తిరిగి సొంత గూటికి రావడంతో తనకు ఎంతో సంతోషాన్ని కలిగించిందన్నారు. అదేవిధంగా బిఆర్ఎస్ పార్టీలో సిద్ధాంతాలు, నచ్చకపోవడంతో తిరిగి బిజెపిలోకి చేరన న్నారు. మోదీ భారత ప్రధాని అయిన తర్వాత ఎన్నో అభివృద్ధి సంక్షేమ పథకాలు, ప్రవేశ పెట్టి ప్రపంచ దేశాలలో భారతదేశానికి గుర్తింపు తెచ్చారన్నారు. అదేవిధంగా భారత దేశంలో ఉగ్రవాదాన్ని అణిచివేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర యువజన మాజీ అధ్యక్షులు భాను ప్రకాష్, మల్కాజిగిరి బిజెపి సీనియర్ నాయ కులు చంద్రశేఖర్ యాదవ్, మౌలాలి డివిజన్ బిజెపి అధ్యక్షులు అనిపెద్ది సాయిబాబు, బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు సింగం లింగారావు, బిజెపి సీనియర్ నాయకులు మేకల మోహన్ యాదవ్, డివిజన్ కార్యదర్శి శివగౌడ్, వెంకటేష్ నేత, యువ నాయకులు భరత్, భూషణ్ యాదవ్, రమణ, జాంగిర్, మహేష్, సత్యనారాయణ, నటరాజు పాల్గొన్నారు.




### ఈటల రాజేందర్ గెలుపుకు
## ప్రతి ఒక్కరు కృషి చేయాలి
### బీజేపీ సీనియర్ నాయకులు వి రాంబాబు



**మల్కాజిగిరి, ఏప్రిల్ 24 (నినాదం న్యూస్):** రానున్న పార్ల మెంట్ ఎన్నికలలో మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గం నుండి బీజేపీ అభ్యర్థి ఈటల రాజేందర్ ను గెలిపించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని బీజేపీ సీనియర్ నాయకులు వి రాంబాబు అన్నారు. గౌతమ్ నగర్ లో ఈటల గెలుపును ఆకాంక్షిస్తూ బీజేపీ సీనియర్ వి రాంబాబు ఇంటింటికి కరపత్రాలను పంపిణీ చేస్తూ, ప్రతి ఒక్కరూ కమలం పువ్వు గుర్తుపై ఓటు వేసి, ఈటల రాజేందర్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ నాయకులు దేవదాస్, మహేష్, లక్ష్మణ్, ధనరాజ్, వికాస్, మంజుల, తదితరులు పాల్గొన్నారు.

### రాష్ట్రస్థాయి మొదటి ర్యాంకు సాధించిన
## భాగ్యరధి జూనియర్ జూనియర్ కళాశాల విద్యార్థులు



**కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 24 (నినాదం న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వెలువరించిన ఇంటర్ ఫలితాల లో కుత్బుల్లాపూర్ నియోజకవర్గం చింతల్ లోని భాగ్య రధి జూనియర్ కళాశాల విద్యార్థులు సత్తా చాటారు. ప్రథమ సంవత్సరంలో బైపిసి లో అఫ్షాన్ జబీన్ (438/440) మార్కులతో రాష్ట్రస్థాయిలో ప్రథమ స్థానం సాధించింది. సి ఈ సి గ్రూపులో షాహిమా (492/500) మార్కులు, ఎంపీసీ గ్రూప్‌లో ఎల్.రవీనా (466/470) మార్కులు అలాగే ఎంఈసి గ్రూప్‌లో బి.నందిని (485/500) మార్కులతో తిరుగులేని విజయాన్ని సాధించారు. ద్వితీయ సంవత్సరం ఎంపీసీ గ్రూప్ లో బి .శబ్నం (979/1000), బైపిసి గ్రూప్ లో షేక్ రషీద్ (972/1000) ఎం ఈ సి గ్రూప్ లో ఎన్.సౌమ్య (914/1000), సి ఈ సి గ్రూప్ లో సిహెచ్ సాయి చందన (976/1000) అత్యధిక మార్కులు సాధించారు .ఈ సందర్భంగా కళాశాల యాజమాన్యం విద్యార్థులను వారి తల్లిదండ్రులను సన్మానించారు. కళాశాల ప్రిన్సిపాల్ ఎన్ .వెంకట్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర స్థాయిలో సత్తా చాటిన విద్యార్థులకు తదుపరి సంవత్సరం ఎటువంటి ట్యూషన్ ఫీజు లేకుండా ఉచిత విద్యను అందిస్తామని, కార్పొరేట్ కళాశాలకు దీటుగా మార్కులు సాధించినందుకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు కే.రామకృష్ణ ,జీ .రమేష్ బాబు, నల్ల జైశంకర్ గౌడ్, చల్లా గోవిందరెడ్డి, మరియు అధ్యాపక బృందం పాల్గొన్నారు.. డైరెక్టర్ కె రామకృష్ణ మాట్లాడుతూ చింతల్ పరిసర ప్రాంతాల్లో అతి తక్కువ ఫీజులతో ఉత్తమ విద్యను అందించడానికి భాగ్యరధి కాలేజీ ఎప్పుడు ముందుంటుందని అన్నారు నల్లా జయశంకర్ గౌడ్ మాట్లాడుతూ గత 14 సంవత్సరాలుగా ప్రతి సంవత్సరం స్టేట్ లెవెల్ ర్యాంకులు సాధిస్తున్న భాగ్యరధి విద్యార్థులకు అభినందనలు తెలిపారు. జి రమేష్ బాబు మాట్లాడుతూ స్టేట్ ర్యాంకులు సాధించడానికి విద్యార్థులకు తగిన సూచనలు ఇస్తున్న అధ్యాపక బృందానికి కృతజ్ఞతాభినందనలు తెలిపారు. సిహెచ్ గోవిందరెడ్డి మాట్లాడుతూ ఈ విజయపరంపర ప్రతి సంవత్సరం కొనసాగించాలని అందుకు మా డైరెక్టర్లు ఎప్పుడు విద్యార్థులకు అధ్యాపకులకు తోడుగా ఉంటామని

## కార్పొరేషన్ కళాశాలకు దీటుగా కుత్బుల్లాపూర్ ప్రభుత్వ కళాశాల విద్యార్థుల ఫలితాలు



**కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 24 (నినాదం న్యూస్) :** కార్పొరేట్ జూనియర్ కళాశాల కు దీటుగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బహదూర్ పల్లి క్రాస్ రోడ్ వద్ద ఉన్న ప్రభుత్వ కళాశాల విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బుధవారం విడుదల చేసిన ఇంటర్మీడియట్ ఫలితాలలో కుత్బుల్లాపూర్ బహదూర్ పల్లి క్రాస్ రోడ్ లో గల ప్రభుత్వ కళాశాల ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం ఫలితాలలో కళాశాలకు చెందిన విద్యార్థిని ,విద్యార్థులు కార్పొరేట్ కళాశాలలకు దీటుగా ఉత్తమమైన మార్కులు సాధించడం పలువురి ప్రశంసలు పొందుతున్నారు. ఈ ఫలితాలలో ద్వితీయ సంవత్సరం ఎంపీసీ లో భోగ రాఘవి 918/1000,%చీ% పూజిత 801/1000, బిపిసి లో డి వర్ష 911/1000, సీఈసీ లో ఎండి అస్మా 785/1000, హెచ్ ఈ సి లో విష్ణువర్ధన్ 610/1000 అత్యుత్తమ మార్కులు సాధించారు. ప్రథమ సంవత్సరంలో ఎంపీసీ గ్రూప్ లో మంగలి పుష్పలత 452/470, నజీర బేగం 442/470 జి సాయికుమార్ 427/470 బైపీసీ గ్రూపులో సనబేగం 382/440, అమీనా ఫాతిమా, 382/440,రబియా 367/440 లు అత్యుత్తమ ఫలితాలు సాధించారు. సీఈసీ గ్రూప్లో షమ్మ ఖతున్ 391/500 హెచ్ఈసి గ్రూపులో సాదియా బేగం 361/500 మార్కులతో కళాశాలకు పేరు తీసుకొచ్చారు. అత్యుత్తమమైన మార్కులు సాధించినారని కళాశాల ఆచార్య విభాగం వివరించారు.

## కేఎం పాండు మెమోరియల్ ప్రభుత్వ ఒకేషనల్ కళాశాల విద్యార్థుల విజయ దుందుబి




**కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 24 (నినాదం న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం బహదూర్ పల్లి చౌరస్తాలోని కె.యం.పాండు మెమోరియల ప్రభుత్వ వోకేషనల్ జూనియర్ కళాశాల విద్యార్థులు బుధవారం ప్రకటించిన పరీక్షా ఫలితాలలో విజయదుందిబీ మోగించారు. ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం ఫలితాలలో కళాశాలకు చెందిన విద్యార్థిని విద్యార్థులు కార్పొరేట్ కళాశాలలకు దీటుగా ఉత్తమమైన మార్కులు సాధించారు. ద్వితీయ సంవత్సరం కంప్యూటర్ సైన లో బి.రాఘవేనీ 957/1000,పి.యోహీత 925/1000, యం.ఎల్.టి లో జాతీయ ఫతిమ 891/1000, యం.పి హెచ్ డబు. నెహ శభనం. 880/1000 ఇ.టి మనోజ్ కూమార్ 836/1000 అత్యుత్తమ మార్కులు సాధించారు. ప్రథమ సంవత్సరంలో కంప్యూటర్ సైన్స్ యం.పీతి 478/500, యం.పి.హెచ్ .డబు గ్రూపులో పి.ధీపిక 474/500 ఇ.టి గ్రూప్లో బి.శవన్ 473/500 యం.ఎల్.టి సనా బేగం 441/500 కళాశాలకు పేరు తీసుకొచ్చారు అని కళాశాల ప్రిన్సిపాల్ షేక్ మైమూన్ గారు అత్యుత్తమమైన మార్కులు సాధించినారని కళాశాల ప్రధానాచార్యులు ప్రకటనలో వివరించారు.

## బీజేపీ అభ్యర్థి భారీ మెజార్టీతో గెలిపించండి : క్యానం రాజ్యలక్ష్మి



**మల్కాజిగిరి, ఏప్రిల్ 24(నినాదం న్యూస్):** రాబోయే పార్లమెంట్ ఎన్నికలలో మల్కాజిగిరి నియోజకవర్గం నుండి పోటీ చేస్తున్న బీజేపీ అభ్యర్థి ఈటల రాజేందర్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని క్యానం రాజ్యలక్ష్మి అన్నారు. పార్లమెంట్ ఎన్నికలలో భాగంగా వినాయక నగర్ డివిజన్ పరిధిలోని నవభారత్ కాలనీలో ఈటలకు మద్దతుగా కార్పొరేటర్ క్యానం రాజ్యలక్ష్మి ఆధ్వర్యంలో ఇంటింటికి తిరుగుతూ కరపత్రాలను పంపిణీ చేస్తూ, కమలం పువ్వు గుర్తుపై ఓటు వేసి, ఈటల రాజేందర్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వినాయక్ నగర్ డివిజన్ బీజేపీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## వివాహ వేడుకలకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన కార్పొరేటర్



**కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 24 (నినాదం న్యూస్) :** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం కొంపల్లి ఎస్.ఎన్.ఆర్ గార్డెన్ లో గాజుల రామారం రావి నారాయణరెడ్డి నగర్ వాస్తవ్యులు ముద వెల్లి లక్ష్మీ కుమారుడు అజయ్ కుమార్, చందన ల వివాహానికి గాజులరామారం డివిజన్ కార్పొరేటర్ రావుల శేషగిరి తన అనుచర ముఖ్య నేతలతో కలిసి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాశీస్సులు అందజేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ బి ఆర్ ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి నవాబ్, సింగారం మల్లేష్, మురళీకృష్ణ, నారాయణ, జగదీశ్వర్ రెడ్డి, మహేందర్ రెడ్డి, హనుమంత్ నాయక్, యాదవ రావు, గోవింద్ తదితర నాయకులు పాల్గొన్నారు

## మధుర మీనాక్షి వీరభద్ర స్వామిల ఉత్సవాలకు హాజరైన కార్పొరేటర్



**కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 24 (నినాదం న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం డివిజన్ రోడా మేస్త్రి నగర్ "బి" లో మధుర మీనాక్షి, వీరభద్ర స్వామి జాతర ఉత్సవాలకు గాజులరామారం 125 డివిజన్ కార్పొరేటర్ రావుల శేషగిరి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సింగారం మల్లేష్, నవీన్, వీరా, ఆలయ కమిటీ సభ్యులు భూపాల్, మంజునాథ్, కుమార్, నవీన్, సురేష్, చందు, వేణు, కార్తీక్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## బీజేపీతోనే దేశా సమగ్రాభివృద్ధి

### - మోడీ హాయంలో అల్లర్లు లేని ప్రశాంతమైన వాతావరణాన్ని చూస్తున్నాం
### - చేవెళ్ల బిజెపి ఎంపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి



**వికారాబాద్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 24 నినాదం న్యూస్:** భారతీయ జనతా పార్టీతోనే దేశాభివృద్ధి సాధ్యమని ఆ పార్టీ చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి. ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం ఉదయం ఆయన వికారాబాద్ లో పర్యటించారు. ఉదయమే ఆయన పట్టణంలోని శ్రీ అనంత పద్మనాభస్వామి ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల మైదానంలో వాకర్స్ తో కలిసి మార్నింగ్ వాక్ చేశారు. నరేంద్ర మోదీ సారథ్యంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను వారికి కొండా విశ్వేశ్వర్ రెడ్డి వివరించారు. మరోసారి బీజేపీని గెలిపించడం ద్వారా అభివృద్ధి కొనసాగింపునకు అవకాశం ఇవ్వాలన్నారు. మోదీ పాలనలో దేశం ప్రశాంతమైన వాతావరణంలో అన్ని వర్గాల ప్రజలు సుఖ సంతోషాలతో జీవిస్తున్నారని ఆయన చెప్పారు. అనంతరం అక్కడి నుంచి గిరిగేట్ పల్లికి చేరుకు న్నారు. ఎన్ని కల ప్రచారాన్ని కొనసాగించారు. మే 13న జరగనున్న ఎన్నికల్లో ప్రజలంతా భారతీయ జనతా పార్టీకి పట్టం కట్టాలని కొండా విశ్వేశ్వర్ రెడ్డి కోరారు. ఈ ప్రచార కార్యక్రమంలో వికారాబాద్ జిల్లా బీజేపీ పార్టీ అధ్యక్షులు మాధవరెడ్డి, కేపీ రాజు, వడ్ల నందు, నాయకులు, కార్యకర్తలు, కొండా అభిమానులు పాల్గొన్నారు.

## మధుర మీనాక్షి, వీరభద్ర స్వామి జాతర

### ముఖ్యఅతిథిగా హాజరైన సొంటిరెడ్డి పున్నారెడ్డి



**కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 24 (నినాదం న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం 125 డివిజన్ గాజులరామారం రోడ్ రుడా మేస్త్రి నగర్, షాపూర్ నగర్‌లో ఆలయ కమిటీ సభ్యులు, కార్యనిర్వాహకుల ఆహ్వానం మేరకు మధుర మీనాక్షి, వీరభద్ర స్వామి జాతరకు టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు సొంటి రెడ్డి పున్నారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ఆ దేవతమూర్తులకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం దేవతల ఆశీర్వాదాలు తీసుకొని నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రార్థించారు.

## బీఆర్ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి గెలుపు ఖాయం



**మల్కాజిగిరి, ఏప్రిల్ 24(నినాదం న్యూస్):** రానున్న ఎన్నికలలో మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి గెలుపు ఖాయమని గౌతమ్ నగర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ నాయకులు పేర్కొన్నారు. పార్లమెంట్ ఎన్నికలలో భాగంగా బుధవారం మేడ్చల్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో బీఆర్ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి నామినేషన్ వేస్తున్న సందర్భంగా గౌతమ్ నగర్ డివిజన్ కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు అధిక సంఖ్యలో తరలివెళ్లారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు రాము యాదవ్, నాయకు లు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## పరీక్ష ఫలితాల అనంతరం విద్యార్థులు ఒత్తిడికి గురి కావద్దు

### రాష్ట్ర బీసీ కమిషన్ సభ్యులు శుభప్రద్ పటేల్



**వికారాబాద్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 24 నినాదం న్యూస్:** వికారాబాద్ జిల్లా లోని విద్యార్థులకు మరియు తల్లిదండ్రులకు ముఖ్యమైన విన్నపం. ముఖ్యంగా ఇది పరీక్ష ఫలితాల సమయం, పరీక్ష ఫలితాల గురిం చి విద్యార్థులు వారి తల్లిదండ్రులు ఒత్తిడికి గురి కావద్దని పరీక్ష ఫలితాలలో ఉత్తీర్ణులు కాలేక పోతే ఒత్తిడి మరియు అభద్రత కు గురి కావద్దని ఏలాంటి తొందర పాటి నిర్ణయాలు తీసుకోవద్దని, వెంటనే జరిగే సప్లిమెంటరీ పరీక్షలు వ్రాసి ఉత్తీర్ణులు అయి ఉన్నత చదువులు చదవ వచ్చని తెలిపారు. ఎంతో మంది మేధావులు ప్రాథమిక స్థాయి లో ఫెయిల్ ఐన అధైర్య పడక కష్ట పడి చదివి ఉన్నత స్థాయిలో వున్నారని తెలిపారు. జీవితం చాలా విలువైనది అని, మీ పై ఎన్నో ఆశలతో మిమ్ములను కంటికి రెప్పలా చూసుకునే తల్లిదండ్రులకు శోకాన్ని మిగిల్చకూడదని, జీవితం అంటే పరీక్షలు మాత్రమే కాదని, జీవితం లో పాస్ కావడం ముఖ్యమని తెలిపారు. తల్లిదండ్రులు కూడా విద్యార్థుల పరీక్ష మార్కు లను మాత్రమే కొలమానంగా చూడవద్దని, యువకులకు ఎన్నో రంగాలలో అవకాశాలు వుంటాయని, పిల్లలను ఎప్పుడు ఇతర విద్యార్థులతో పోల్చవద్దని, మానసిక ఒత్తిడికి గురి కాకుండా ఉండాలంటే సరైన నిద్ర, మంచి ఆహారపు అలవాట్లు, క్రమం తప్పకుండ వ్యాయామం, సోషల్ మీడియా ను తక్కు వగా వాడటం, స్నేహితులతో గడపడం చేయాలని తెలిపారు.

## విజయోత్సవ ర్యాలీని తలపించిన ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి నామినేషన్ కార్యక్రమం

### కుత్బుల్లాపూర్ నుండి ఎమ్మెల్యే, ఎమ్మెల్సీల ఆధ్వర్యంలో భారీగా తరలిన గులాబీ శ్రేణులు



**కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 24 (నినాదం న్యూస్):** మల్కాజ్గిరి పార్లమెంట్ ఎన్నికల్లో మొదటి ఘట్టం నామినేషన్ల పర్వంలో బిఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి నామినేషన్ దాఖలు కార్యక్రమం విజయోత్సవ ర్యాలీని తలపించింది. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నుండి ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద ఆధ్వర్యంలో నియోజకవర్గానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో తరలి వెళ్లారు. ఈ నామినేషన్ దాఖల కార్యక్రమానికి బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ముఖ్య అతిథిగా హాజరై గత పదేళ్ల కాలంలో బిఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధిని వివరిస్తూ గత పదేళ్ల కాలంలో కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం, రాష్ట్రంలో వంద రోజుల కాంగ్రెస్ పాలనపై నిప్పులు చెరిగారు.ఈ కార్యక్రమంలో మల్కాజ్గిరి పార్లమెంట్ పరిధిలోని ఎమ్మెల్సీలు సురభీ వాణి గారు, శంభీపూర్ రాజు గారు, శాసనసభ్యులు చామకూర మల్లారెడ్డి గారు, కేపీ.వివేకానంద గారు, దేవిరెడ్డి సుధీర్ రెడ్డి, బండారి లక్ష్మారెడ్డి, మర్రి రాజశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఆగస్టు 16లోగా రుణమాఫీ చేయకపోతే ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేస్తావా

- రేవంత్ రెడ్డికి మాజీ మంత్రి హరీష్ రావు సవాల్
- ఖమ్మంలో ముఖ్య కార్యకర్త సమావేశంలో హరీష్, పువ్వాడ, నామ, వద్దిరాజు



**ఖమ్మం ఏప్రిల్24, (నినాదం న్యూస్):** గత ఎన్నికల్లో హామీ ఇచ్చి నట్లుగా ఆగస్టు 16లోగా రుణమాఫీ చేయకపోతే ముఖ్యమంత్రి పదవి నుండి దిగిపోతావ్ అంటూ రేవంత్ రెడ్డిని ఉద్దేశించి మాజీ మంత్రి హరీష్ రావు సవాల్ చేశారు.బుధవారం ఖమ్మం బి ఆర్ ఎస్ ఎంపీ అభ్యర్థి నామా నాగేశ్వర రావు నామినేషన్ అనంతరం సీక్వెల్ ఫంక్షన్ హాల్ నందు జరిగిన పార్లమెంటరీ ముఖ్య నాయకుల సమావేశంలో ముఖ్య అతిథిగా మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు హాజరై మాట్లాడారు.4 నెలల కాంగ్రెస్ పాలనలో ముఠా రాజకీయాలు, తిట్లు, ఓట్లు జరుగుతున్నాయి. ఖమ్మం ప్రజలు తాగునీరు రాక, రైతులు సాగు నీరు రాక ఇబ్బంది పడుతుంటే వీరు మాత్రం టికెట్ల కోసం ఢిల్లీ కి వెళ్తున్నారు. ఖమ్మం జిల్లాలో నీటి ఎద్దడి రావద్దని ఖమ్మంకు సీతారామ ప్రాజెక్ట్ కు నిధులు కేటాయించాం. రేపటికి నామినేషన్ లు పూర్తి అవుతాయి, ఇప్పటికీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని ఎన్నుకోలేదు. ఎవరికి ఇవ్వాలో వారిలో వారే కొట్టుకుంటున్నారు. ఇలాంటివి ఇంకా ఎన్ని చూడాలో ని అన్నారు. కాంగ్రెస్ అభ్యర్థిగా పూటకు ఒక పేరు వస్తుంది, ఈ జిల్లా వారే కాకుండా బయట వారిని కూడా తీసుకుని వస్తా అంటున్నారు.కాంగ్రెస్ వస్తె మార్పు వస్తుందని అనుకుంటే ఈ జిల్లాలో ముగ్గురికి మాత్రమే నౌకరీ వచ్చింది.కాంగ్రెస్ పార్టీ కళ్ళు నెత్తికి ఎక్కి మాట్లాడుతున్నారు, అది దిగాలి అంటే నామా నాగేశ్వరరావు ను ఎంపీగా గెలిపించాలనిఅన్నారు.కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ప్రతి హామీనీ మరిచి తిరిగి ఓట్లు అడిగేందుకు ప్రజల మధ్యకు వస్తున్నారు.కాంగ్రెస్ పాలనలో బస్సు మినహా అంతా తుస్సే.. ఏమైంది మీ హామీలు.. ఏమైంది మ్యానిఫెస్టోలో ఇచ్చిన పథకాలు.. అసలు వస్తాయా అన్న సందేహం ప్రజల్లో వచ్చేసిందిని హరీష్ అన్నరు. కాంగ్రెస్ పార్టీని రాష్ట్రంలో తుక్కు తుక్కుగా ఓడిస్తారని దేవుడి మీద ప్రమాణాలు చేస్తున్నారుఅని అన్నారు.కాంగ్రెస్ పార్టీకి రాష్ట్రంలో ప్రజలు ఓటు వేయరు. అధికారంలోకి రాగానే కాంగ్రెస్ పార్టీ వృద్ధులకు పింఛన్ రూ.4 వేలు వేస్తా అని ఇవ్వలేదు. ప్రజలకు బాకి ఉన్నారుని, రాష్ట్రంలో మహిళలందరికీ రూ.2500 ఇస్తా అన్నావ్ ఇవ్వలేదు, రాష్ట్రంలో మహిళలకు కాంగ్రెస్ పార్టీ రూ.10 వేలు బాకీ పడిందిని అన్నారు. కాంగ్రెస్ తీరు ఓడ దాటే దాక ఓడ మల్లన్న.. ఓడ దాటాక బోడ మల్లన్న అన్నట్లు ఉంది. ప్రజలు మోసపోతారు అని రేవంత్ రెడ్డి బహిరంగంగా ఒక ఛానల్ ఇంటర్వ్యూ లో చెప్పారు. కానీ ప్రజలు ప్రతిసారి అలా మోసపోరు రేవంత్ రెడ్డి అది గుర్తు పెట్టుకోండి.కాంగ్రెస్ పార్టీకి ఈ ఎన్నికల్లో బుద్ధి చెప్పాలి. ప్రజలు కేసిఆర్ వైపు, మీ వైపు చూస్తున్నారు, ప్రజలకు కాంగ్రెస్ అబద్ధాలు, మోసాలను వివరించాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అహంకారాన్ని దించాలంటే వారిని ఓడించాల్సిన అవసరం ఉంది. కాంగ్రెస్ పార్టీని అసెంబ్లీలో మెడలు వంచి గ్యారెంటిలను అమలు చేసేలా చేస్తాంని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇక్కడ ఓడినా ప్రభుత్వమేమీ పడిపోదు, ఇక్కడ కాంగ్రెస్ పార్టీ గెలిచినా కేంద్రంలో అధికారంలోకి వచ్చేది లేదుని అన్నారు.కాంగ్రెస్ పార్టీవి అన్ని బోగస్ మాటలే. గ్యారెంటీ లను అమలు చేసేందుకు కాంగ్రెస్ పార్టీకి 100 రోజులు పూర్తి సమయం దాటిపోయిన వాటిని అమలు చేయలేదు. చేయలేదు కూడాని అన్నారు.బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు గడప గడపకు వెళ్ళండి మిమ్మల్ని ప్రజలు ఆదరిస్తారు.ఈ ఎన్నికల తర్వాత స్థానిక సంస్థల ఎన్నికలు వస్తాయి అప్పటికి మిమ్మల్ని గెలిపించేందుకు బీఆర్ఎస్ పార్టీ సహకారం అందిస్తుందిని అన్నారు. సీపీఎం, సీపీఐ నాయకులు రేవంత్ రెడ్డి మొన్న కేరళ వెళ్లి కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ ని మోడీ ఏజెంట్ అన్నా, మీరెందుకు కాంగ్రెస్ పార్టీకి ఊడిగం చేస్తున్నారో అర్థం కాట్లేదునిఅన్నారు. రాహుల్ గాందీ కాంగ్రెస్ వేరు, రేవంత్ రెడ్డి కాంగ్రెస్ వేరు.. రాహుల్ గాంధీ అదాని ని చోర్ అంటారు, రేవంత్ రెడ్డి అదాని మంచివాడు అంటారుని, రేవంత్ రెడ్డి రాహుల్ గాంధీని భాయ్ అంటారు, నరేంద్ర మోడీని బడే భాయ్ అంటారు. అంటే మళ్ళీ తిరిగి మోడీ ప్రధాని కావాలని రేవంత్ రెడ్డి కోరుకుంటున్నారా అని ఆయన ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో ఒక్క మైనార్టీ మంత్రి కూడ లేరు, టీడీపి, బీఆర్ఎస్ హయాంలో ఎంతో మంది మైనార్టీ మంత్రులు ఉన్నారుని, కానీ రేవంత్ రెడ్డి నరేంద్ర మోడీకి భయపడి ఒక్క మైనార్టీ మంత్రికి అవకాశం ఇవ్వలేదు. ముస్లిం సోదరులు గమనించాలిని అన్నారు. రేవంత్ రెడ్డి తాను ఆర్ఎస్ఎస్ కార్యకర్తగా చెప్పుకుంటారు, ఆయన ఎప్పుడైనా బీజేపీ లోకి వెళ్ళే అవకాశం ఉందిని అనుమానం వ్యక్తం చేశారు. ఈ ఎన్నికల్లో నామా నాగేశ్వరరావు కు ఓట్ వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేస్తున్నాని అన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం వచ్చిన తర్వాత సుమారు లక్ష పెళ్ళిళ్ళు అయ్యాయి, రాష్ట్రాల్లో ఉన్న వారందరికీ కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష తులాల బంగారం బాకీ పడిందిని అన్నారు.ఖమ్మం జిల్లాలో సగం మంది పంటలు వేయలే, వేసిన సగం మంది పంటలు ఎండిపోయాయి, ఉత్తమ్ కుమార్ రెడ్డి మంత్రిగా ఉన్న సమయంలో నిలం తుఫాన్ వస్తె వరంగల్ కు ఇచ్చి ఖమ్మం రైతులను విస్మరిస్తే బీఆర్ఎస్ పార్టీ ఉద్యమం చేసి రైతులకు నష్టపరిహారం దాదాపు రూ.500 కోట్లు పరిహారం అందించిల టిఆర్ఎస్ కృషి చేస్తుందని ఆయన గుర్తు చేశారు. లంబాడీల కు, గిరిజనులకు కేసిఆర్ ప్రభుత్వంలో పోడు భూములు ఇచ్చాం, సత్యవతి రాథోడ్ కు మంత్రి పదని ఇచ్చారు, మి క్యాబినెట్ లో ఏ ఒక్క లంబాడి మంత్రి అయినా ఉన్నారాని హరీష్ ప్రశ్నించారు.కాంగ్రెస్ పార్టీ మాదిగలకు ఒక్క ఎంపీ టికెట్ కూడా కేటాయించలేదు. మాదిగల ఆత్మగౌరవం దెబ్బతిన్నది, మాదిగల ఉసురు కాంగ్రెస్ పార్టీకి తగులుతుందని మోత్కుపల్లి నర్సింహులు స్వయంగా నిరసన తెలిపారుని అన్నారు.కాంగ్రెస్ తప్పిదాల కారణంగా రాష్ట్ర ప్రజలు శిక్ష అనుభవిస్తున్నారు. ప్రజా పాలన అని సిఎం ఒక్కరోజు ప్రజలను కలిసి ఆ తరువాత గేట్లు వేపించారుని, కాంగ్రెస్ పార్టీ మాటలు కోటలు దాటినాయి.. చేతలు మాత్రం గడప దాటడం లేదని అన్నారు.మొన్న ఎన్నికల్లో కాంగ్రెస్ అబద్ధాలు ఊరంతా చుట్టి వచ్చినాయి, మన నిజం మాత్రం గడప కూడ దాటలేదు. చెప్పుకోవడంలో మనం విఫలం చెందినం అని ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీనీ బొంద పెట్టేందుకు ప్రజలు మే 13 కోసం ఎదురు చూస్తున్నారు. మన పార్టీని వీడి ఎంపీ గా పోటీ చేస్తున్న నలుగురు నాయకులు 3వ ప్లేస్ కి పడిపోయారుని, నామా నాగేశ్వరరావు ఉన్న ఒక్క రాజ్యసభ సీటును ఖమ్మం జిల్లాకు ఇవ్వాలని కోరగా, కేసిఆర్ బీసీ బిడ్డ గాయత్రీ రవికి ఇచ్చారుని అన్నారు.నామ నాగేశ్వరరావును అత్యధిక మెజారిటీతో గెలిపించండి, నామా గెలుపు అభివృద్ధికి మలుపుని హరీష్ రావు అన్నారు. తొలత మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్,, రాజ్యసభ సభ్యుడు వుద్దిరాజు రవిచంద్ర (గాయత్రి రవి), బి ఆర్ ఎస్ ఖమ్మం పార్లమెంటరీ అభ్యర్థి నామా నాగేశ్వరరావులు ప్రసంగించారు. తొలత ఎస్ఆర్ బీజీఎన్ఆర్ కాలేజీ మైదానంలో హరీష్ రావుకు శాలవాలు కప్పి ఘనంగా స్వాగతం పలికారు.

## రైతు బిడ్డను నన్ను ఆశీర్వదించండి

- జిల్లా అభివృద్ధి కోసం ఎంతో కృషి చేశా
- బిఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి నామ నాగేశ్వరరావు





**ఖమ్మం ఏప్రిల్24(నినాదం న్యూస్):** ఖమ్మం జిల్లా రైతు బిడ్డను ..మీ వాడిని..25 ఏళ్లుగా రాజకీయాల్లో ఉన్నాను.. రెండు సార్లు ఎంపీ గా ఆశీర్వదించి పార్లమెంట్ కు పంపించడంతో పార్లమెంట్ లో జిల్లా ప్రజా వాణి ని గొంతెత్తి వినిపించి, జిల్లా అభివృద్ధికి ఎంతో కృషి చేశానని బి ఆర్ ఎస్ ఎంపీ అభ్యర్థి నామా నాగేశ్వరరావు అన్నారు. బుధవారం నామినేషన్ దాఖలు చేసిన తర్వాత మీడియా పాయింట్ లో మాట్లాడారు.ఈ ఎన్నికల్లో మళ్లీ ఆశీర్వదించి పార్లమెంట్ కు పంపించాలని కోరుతున్నానని తెలిపారు. రాష్ట్ర విభజన సమస్యలు , ప్రాజెక్టులు, నిధులు, హక్కుల సాధనకు నిరంతరం శ్రమించానని నామ చెప్పారు. విలేకరుల సమావేశంలో మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, ఎమ్మెల్సీ తాతా మధు, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, బండి పార్థసారధి రెడ్డి, జెట్పీ చైర్మన్ లింగాల కమలరాజు, మాజీ ఎమ్మెల్యే లు మెచ్చా నాగేశ్వరరావు, సండ్ర వెంకట వీరయ్య, తాటి వెంకటేశ్వర్లు, మదన్ లాల్, మేయర్ నీరజ, పట్టణ అధ్యక్షుడు పగడాల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## దేశం సుభిక్షంగా ఉండాలంటే కేంద్రంలో బిజెపి అధికారంలోకి రావాలి

రఘునాధపాలెం మండల కేంద్రంలో బీజేపీ ఎంపీ అభ్యర్థి తాండ్ర రోడ్ షో



**ఖమ్మం ఏప్రిల్24, ( నినాదం న్యూస్):** దేశం సుభిక్షంగా ఉండాలంటే మూడోసారి కేంద్రంలో బిజెపి అధికారం రావాలని ఖమ్మం పార్లమెంటరీ బిజెపి అభ్యర్థి తాండ్ర వినోద రావు అన్నారు. బుధవారం ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గం లోని ఖమ్మం అసెంబ్లీ సెగ్మెంట్ రఘునాధపాలెం మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ నిర్వహించిన ప్రచార రోడ్ షోకు అపూర్వ స్పందన లభించింది. అడుగడుగునా నేతలు, కార్యకర్తల నినాదాలతో బీజేపీ పార్లమెంటు అభ్యర్థి తాండ్ర వినోద్ రావు కాన్వాయికి స్వాగతం పలికారు. మండే ఎండను లెక్క చేయకుండా బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు గుత్తా వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో వందలాది కార్యకర్తల ఈ రోడ్ షో లో పాల్గొన్నారు. రఘునాధపాలెం సెంటర్లో కార్యకర్తలను ఉద్దేశించి తాండ్ర వినోద్ రావు మాట్లాడుతూ- దేశంలో రాబోయే తరాలు సురక్షితంగా ఉండాలంటే, యువతకు ఉద్యోగాలు దొరకాలంటే, చదువు-వైద్యం సామాన్య ప్రజలకు అందుబాటులో ఉండాలంటే కేంద్రంలో మరోసారి నరేంద్ర మోడీ పరిపాలన రావాలని అన్నారు. ఖమ్మం జిల్లా అభివృద్ధి జరగాలంటే ఇప్పటివరకు అన్ని పార్టీలకు అవకాశం ఇచ్చిన ప్రజలు వచ్చే మే 13 వ తారీకున జరిగే ఎన్నికలలో తనకు ఒక అవకాశం ఇవ్వాలని అభ్యర్ధించారు. తనను గెలిపిస్తే ఖమ్మం అభివృద్ధి చేసి చూపిస్తానని, తనకు ఓటేస్తే మోడీ జీకి ఓటేసినట్లేనని, తాను గెలిస్తే మోడీ గెలిచినట్లేనని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు గెల్ల సత్యనారాయణ, జిల్లా ప్రధాన కార్యదర్శి శ్యామ్ రాథోడ్, రాష్ట్ర సీనియర్ నాయకులు దుద్దుకూరి వెంకటేశ్వర్లు, మోర్చ జిల్లా అధ్యక్షులు చావా కిరణ్, జిల్లా, మండల నాయకులు పాల్గొన్నారు.

## ఆభా కార్డు పేరుతో అధికారులు బిజెపి పార్టీకి క్యాంపెయిన్ చేస్తున్నారా

సిఐటియు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కార్యదర్శి జె చంద్ర శేఖర్



**కాప్రా, ఏప్రిల్ 24(నినాదం న్యూస్)** మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధికారులు ఆశ వర్కర్ల తోటి రోజుకి100అభా కార్డులుచేయాలని బలవంతం చేస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం స్కీమ్ ఆభా కార్డు, ఈ కార్డు ఎన్నికలసమయంలో చేయడం బిజెపికి ఓటు సంపాదించి పెట్టడం తప్ప ప్రజలకు ఉపయోగపడేది కాదు. ఇప్పటికే ఆభ కార్డు ఎన్రోల్మెంట్ చేయించు కున్న వాళ్లవాళ్ళు ఆరోగ్య సమస్య మీద హాస్పిటల్ కి వెళ్తే ట్రీట్మెంట్ కి ఆ కార్డు పనిచేయదని చెప్తున్నారు. రాష్ట్రంలో టెన్త్ ఇంటర్ఎగ్జామ్, డ్యూటీ చేస్తున్నారు ఇతర అన్ని రకాల సర్వేలలో ఆశలను పూర్తిస్థాయిలో ఉపయోగించుకుంటున్నారు కానీ వారికి ఇవ్వవలసిన పారితోషికాలు మాత్రం ఇవ్వడం లేదని సిఐటియు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా జె చంద్రశేఖర్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారులు వీరిని ఉదయం 9 గంటలనుండి సాయంత్రం 5 గంటల వరకు సెంటర్ లో కూర్చోమని చెప్తున్నారు, కానీ వీరు పని సెంటర్లో కూర్చోడం కాదు, వీరికి ఇచ్చిన ఏరియాల్లో రోజు సర్వే చేసి ప్రజల ఆరోగ్య సమస్యని తెలుసుకోవాలి కానీ వీరుకింద స్థాయిలో ఉన్న అధికారులు తన చుట్టూ కూర్చోబెట్టి అధికారులు చేయాల్సిన పనులను వీరితోచేపిస్తున్నారు. చేయకపోతే రాజీనామా చేసి వెళ్ళిపోమని బెదిరిస్తున్నారు. ఇదే కాకుండా నోటికొచ్చిన దుర్భాష వాడుతున్నారు. సమాజంలో అట్టడుగునా బలహీనవర్గంలో ఉన్న వీరిని అధికారులు దుర్భాష మాట్లాడడం తప్పు, వారిపై వెంటనే చర్య తీసుకోవాలని, అదే విధంగా ఆశా వర్కర్లకు అడ్డం పెట్టుకుని బిజెపికి క్యాంపెయిన్ చేస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నామని తెలిపారు.

## ఒత్తిడి లేని విద్యనందించాలి

ఓక్లాండ్ మిరాకిల్స్ ది స్కూల్ ప్రారంభించిన మేయర్





**కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 24 (నినాదం న్యూస్)** చిన్నారులకు అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో వారి మేజస్సుపై ఒత్తిడి లేకుండా విద్యను అందించాలని నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ కొలను నీలా గపాల్ రెడ్డి తెలిపారు. నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాచుపల్లి క్రాంతి నగర్ రోడ్ నెంబర్ 2లో నూతనంగా ఏర్పాటు చేసిన ఓ క్లాండ్ మిరాకిల్స్ ది స్కూల్ ప్రారంభోత్సవానికి మేయర్ కొలను నీలా గోపాల్ రెడ్డి ఫ్లోర్ లీడర్ కార్పొరేటర్ ఆగం పాండు ముదిరాజ్ తో కలిసి ముఖ్యఅతిథిగా హాజరై పాఠశాలను ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాలలు జనార్జన ధ్యేయంగా కాకుండా సామాజిక దృక్పథాన్ని దృష్టిలో పెట్టుకొని పేద విద్యార్థులకు సైతం తమ పాఠశాలలో విద్యను అందించేలా ప్రత్యేక చర్యలు చేపట్టాలని సూచించారు.ఈ సందర్భంగా మేయర్ స్కూల్ యాజమాన్యం సభ్యులకు అభినందనలు, శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ఏనుగుల శ్రీనివాస్ రెడ్డి, సీనియర్ నాయకులు ఆవుల జగన్ యాదవ్,ఆవుల జగదీష్ యాదవ్,ఇతర ముఖ్య నాయకులు,స్కూల్ యాజమాన్యం,ఉపాధ్యాయ బృందం,ఇతర ముఖ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి హరీష్ రావుకు ఘనస్వాగతం పలికిన టిఆర్ఎస్



**ఖమ్మం ప్రతినిధి ఎప్రిల్ 24.(నినాదం న్యూస్):** రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర ఎన్నికల ప్రచారంలో భాగంగా ఖమ్మం విచ్చేసిన మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావుకు ఆత్మీయ స్వాగతం పలికారు.హరీష్ రావు హెలికాప్టర్ ద్వారా మంగళవారం మధ్యాహ్నం ఖమ్మం ఎస్ఆర్ %ఽ%బీజీఎన్ఆర్ డిగ్రీ కాలేజ్ మైదానంలోని హెలిప్యాడ్ కు ద్వారా ఖమ్మం వచ్చారు.ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, తెలంగాణ ఉద్యమకారులు ఉప్పల వెంకటరమణ తదితర ప్రముఖులతో కలిసి హరీష్ రావుకు ఘన స్వాగతం పలికారు.హరీష్ రావును ఎంపీ రవిచంద్ర శాలువాతో సత్కరించి మొక్కను అందజేశారు.

## షార్ట్ సర్క్యూట్‌తో అగ్నిప్రమాదం



**వెల్గటూర్,ఏప్రిల్24(నినాదం న్యూస్):**మండల కేంద్రంలోని సాత్విక్ కూలర్ మాన్యుఫాక్చరింగ్ దుకాణంలో అగ్నిప్రమాదం చోటు చేసుకుంది.బాధితుడు పుప్పాల రమాదేవి భాస్కర్ తెలిపిన వివరాల ప్రకారం.. బుధవారం సాయంత్రం 6 గంటల ప్రాంతంలో షార్ట్ సర్క్యూట్ వల్ల మంటలు చెలరేగడంతో షాప్ లో బయట ఉంచిన కూలర్లు, గ్రైండర్లు, కూలర్ల విడి సామాన్లకు మంటలు అంటుకుని పూర్తిగా కాలి పోయాయి.అగ్ని ప్రమాదం వల్ల సుమారు 12 కూలర్లు,సామగ్రి అంతా కలిసి రెండున్నర లక్షల వరకు ఆస్తి నష్టం చేకూరిందని బాధితులు వాపోయాడు.షాపులో ఒకసారిగా మంటలు చెలరేగడంతో పక్కనే ఉన్న వాటర్ ప్లాంట్ నిర్వహకుడు మోటార్ పంపుతో మంటలను ఆర్పేయడంతో పెద్ద ఆస్తి నష్టం తప్పిపోయింది.ఈ అగ్ని ప్రమాదంలో ఎటువంటి ప్రాణ నష్టం,గాయాలు జరగలేదు.

## ఓడిపోయామని బాధ కంటే ఎలా గెలవాలనేదే ముఖ్యం

పార్లమెంట్ ఎన్నికల ప్రచార సభలో ఎంపీ అభ్యర్థి మాలోత్ కవిత



**మణుగూరు ఏప్రిల్ 24(నినాదం న్యూస్) :** ఓడిపోయామని బాధ కంటే ఎలా గెలిపించుకోవాలి అనేదే ముఖ్యమని దీనికోసం ప్రతి కార్యకర్త నిర్విరామంగా కృషి చేయాలని మహబూబాబాద్ పార్లమెంటు టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మాలోతు కవిత పేర్కొన్నారు. మణుగూరులో హనుమాన్ ఫంక్షన్ హాల్ నందు బుధవారం జరిగిన టిఆర్ఎస్ పార్లమెంటు ఎన్నికల ప్రచార సభలో ఆమె పాల్గొని మాట్లాడుతూ. ఏ గ్రామానికి వెళ్లిన టిఆర్ఎస్ పార్టీని నన్ను నాకు మంచి ఆదరణ ఇస్తున్నారని ఆమె ప్రజలకు అభివాదం తెలిపారు. గతంలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ 420 హామీలు ఇచ్చి ప్రజల్ని మోసగించి ఓట్లు వేయించుకున్న కాంగ్రెస్ పార్టీకి ఈరోజు ప్రజలు చెంపలు వేసుకుంటున్నారని ఆమె ఆరోపించారు. ప్రజలు కష్టాల్లో ఉన్న వరదలు వచ్చినప్పుడు ఆపదలు వచ్చినప్పుడు పప్పులు, ఉప్పులు పంచింది కేసీఆర్ ప్రభుత్వం ఆమె అన్నారు. మహబూబాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంలో జరిగిన కాంగ్రెస్ పార్టీ సభలో సీఎం పాల్గొనగా పట్టుమని 200 మంది కార్యకర్తలు కూడా లేరని విమర్శించారు. నాలుగు నెలలకే కాంగ్రెస్ ప్రభుత్వం పై ప్రజల కు విశ్వాసం కోల్పోయిందని రేవంత్ రెడ్డి పరిపాలనను వ్యతిరేకిస్తున్నారని ఆమె విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలకు అసలు గ్యారెంటీలు లేక భద్రాద్రి రాముడు వైపు ఒట్టు వేసుకొని ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. పెన్షన్లు పెంచడం దేవుడెరుగు కానీ ఉన్న పెన్షన్ ఒక నెల వృద్ధులకు ఎగనామము పెట్టిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఆమె విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం పై తీవ్ర స్థాయిలో ప్రజా వ్యతిరేకత కూడుకుందని ఇప్పటికే ప్రజల్లో పూర్తిస్థాయిలో మార్పు వచ్చిందని ఇది కాంగ్రెస్ పార్టీ గుర్తు ఉంచుకోవాలని ఆమె స్పష్టం చేశారు. పార్లమెంటు స్థాయిలో ఏడు నియోజకవర్గాల్లో ప్రజలకు ఏ ఆపద వచ్చినా ఏ కష్టం వచ్చినా అర్ధరాత్రి మీ ఇంటి తలుపులు తట్టి మీకోసం పోరాటం చేయడానికి సిద్ధంగా ఉన్నానని రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో కారు గుర్తుపై ఓటేసి గెలిపించాలని ఆమె విజ్ఞప్తి చేశారు. అనంతరం స్థానిక మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు మాట్లాడుతూ కేసీఆర్ ఆశీర్వాదంతో ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న మా లోతు కవిత ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన పిలుపునిచ్చారు. గతము ఓటమిపాలైన విషయాన్ని భావించవద్దని అదే విషయాన్ని పదే పదే మాట్లాడి నిరసించి పోవద్దని పోరాట పటిమాతో ప్రతి కార్యకర్త పనిచేయాలని ఆయన అన్నారు. రాజకీయాల్లో గెలుపు ఓటములు సాధారణమేమి అబద్ధం రాజ్యం ఏలి వస్తే నిజం గడప దాటలేదని చేసిన అభివృద్ధిని సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్ళి పోవడం తో ఓటమిపాలయ్యామని కార్యకర్తలు వైఫల్యం చెందటం వలన వాటిని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు రెండు లక్షలు రుణమాఫీ ప్రజల్లో చర్చ పెట్టాలని దగా మాటలతో రైతులను మోసం చేసిందని అయినా కాంగ్రెస్ పార్టీ రైతులను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తుందని విమర్శించారు. అసెంబ్లీ ఎన్నికల ముందు సీఎం రేవంత్ రెడ్డి రైతులకు ఇస్తానన్న 500 రూపాయలు బోనస్ 15 వేల రైతుబంధు 12000 రైతు బీమా ఏమైందోనని ఇప్పటికైనా కాంగ్రెస్ పార్టీ సమీక్షనించుకొని రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఆగస్టు 15 రోజు అన్ని హామీలను నెరవేరుస్తామని రేవంత్ రెడ్డి నమ్మ పలుకుతున్నాడని కానీ వాస్తవంగా ఆగస్టు 15 కల్లా రేవంత్ రెడ్డి పదవి ఊడి పోవడం ఖాయమని ఆయన జోష్యం చెప్పారు. మే 13న జరగబోవు పార్లమెంటు ఎన్నికల్లో కారు గుర్తుపై ఓటు వేసి మాలోత కవితక్క అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అని అన్నారు టిఆర్ఎస్ ప్రభుత్వం అధికారులు ఉండగా పినపాక నియోజకవర్గంలో 54 వేల ఎకరాలకు పట్టాలు ఇవ్వడం జరిగిందని పోడు భూముల లబ్ధిదారులకు న్యాయం చేయకూర్చడం జరిగిందని అన్నారు. ఎవ్వరి ఎన్ని కేసులు పెట్టినా కాంగ్రెస్ ప్రభుత్వం ఎంత బెదిరించినా అదిరే వాడిని కాదు బెదిరే వాని కానీ ఆయన సవాల్ ఇషిరారు అనంతరం టిఆర్ఎస్ సీనియర్ నాయకుడు కోలేట్ భవాని శంకర్ మాట్లాడుతూ.... స్థానిక ఎమ్మెల్యే రేగా కాంతారావు తీరుపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తూ కొంత అసహనానికి గురైనట్లు కనపడింది. కాంతారావు తీరు మార్చుకొని కార్యకర్తలతో సఖ్యతగా ఉండాలని ఆయన హితవు పలికారు. పార్టీకి పట్టు బొమ్మలు కార్యకర్తలు గ్రామస్థాయి నాయకులు అయినని ఏ ఆపద వచ్చినా కాంతారావు కి ఫోన్ చేసినా స్పందించడం లేదని ఈ తీరు మార్చుకోవాలని ఆయన సున్నితంగా అసంతృప్తి వ్యక్తం చేశారు. కాంతారావు కేసీఆర్ అంత మహోన్నత వ్యక్తిని గొప్పవాడని ఆయన తీరే సరిగా లేదని ఆయన విమర్శించారు.. కార్యక్రమంలో నియోజకవర్గ స్థాయి కార్యకర్తలు ఎంపీటీసీలు జడ్పీటీసీలు సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ ఫలితాల్లో అక్షర శ్రీ కళాశాల ప్రభంజనం



**ఆళ్లపల్లి ఏప్రిల్ 24 నినాదం న్యూస్ :** నేటి రోజు విడుదలైన ఇంటర్మీడియట్ ప్రథమ ద్వితీయ సంవత్సర ఫలితాలలో ఆళ్లపల్లి మండల పరిధిలోని మర్కోడ్ అక్షర శ్రీ ఒకేషనల్ జూనియర్ కాలశాల విద్యార్థిని విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. ప్రథమ సంవత్సర ఫలితాలలో ప్రథమ వాంకుడోత్ విజయకుమారి 431/500, ద్వితీయ బియ్య వినోద 407/500 ద్వితీయ సంవత్సర ఫలితాలలో ప్రథమ పూనెంచందన 912/1000, ద్వితీయబొబ్బాల వైష్ణవి, 881/1000, తృతీయఅంబోజు ప్రవీణ్ 837/1000, డొంగరి మహేష్831/1000 మండల స్థాయి అత్యధిక ఉత్తీర్ణత శాతంగా ర్యాంకులను కైవసం చేసుకున్న విద్యార్థిని విద్యార్థులను కాలశాల కరస్పాండెంట్ కీసరి రమేష్, అధ్యాపక బృందం విద్యార్థిని తల్లిదండ్రులు అభినందించారు.

## ఉత్తమ ఫలితాల్లో ప్రభుత్వ కళాశాల

ఇంటర్ ఫలితాల్లో కారేపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల విజయభేరి




**కారేపల్లి, ఏప్రిల్ 24 (నినాదం న్యూస్):**రాష్ట్ర ప్రభుత్వం బుధవారం ప్రకటించిన ఇంటర్మీడియట్ ఫలితాల్లో కారేపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల ఉత్తమ ఫలితాలు సాధించింది. వీటికి సంబంధించి కళాశాల ప్రిన్సిపల్ మీటకోటి సింహాచలం ప్రకటన విడుదల చేశారు. ఫస్ట్ ఇయర్ ఫలితాల్లో 59 శాతం, సెకండ్ ఇయర్ ఫలితాల్లో 75.4 శాతం ఫలితాలను విద్యార్థిని, విద్యార్థులు సాధించారు. ఫస్ట్ ఇయర్ ఎంపీసీ లో పి. విక్రమ్ 432 మార్కులు, హెచ్ ఈ సి లో బి. దేవి 373 మార్కులు సాధించారు. సెకండ్ ఇయర్ ఎంపీసీ లో పూనమ్ శ్రావణి 908 మార్కులు, బైపీసీలో జి పవిత్ర 896 మార్కులు, సీఈసీ లో ఎం. గురు చరణ్ 856 మార్కులు సాధించారు. వృత్తి విద్య కోర్సులైన ఎంఈటి లో ఎన్. భరత్ 874 మార్కులు, ఏ అండ్ టి లో ఏ. మమత 930 మార్కులు, నర్సింగ్ లో ఎం. యమునా 940 మార్కులు సాధించారు. ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థిని, విద్యార్థులు అందరినీ ప్రిన్సిపాల్ సింహాచలం, అధ్యాపకులు, కళాశాల సిబ్బంది అభినందించారు.

# ఇంటర్‌లో స్టేట్ ర్యాంకులతో మరోసారి సత్తా చాటిన “కెఎల్ఎన్” కళాశాల విద్యార్థులు

**మిర్యాలగూడ, ఏప్రిల్ 24 (నినాదం న్యూస్)**
ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయ వార్షిక పరీక్ష ఫలితాలు బుధవారం ప్రకటించగా నల్గొండ జిల్లా మిర్యాలగూడ పట్టణంలోని కేఎల్ఎన్ జూనియర్ కళాశాల విద్యార్థులు ప్రథమ, ద్వితీయ సంవత్సరాలలో అత్యధిక మార్కులు సాధించి, స్టేట్ ర్యాంకులతో సత్తా చాటారు. 18 సంవత్సరాలుగా సాధించిన ఫలితాలతో పాటు ఈ విద్య సంవత్సరంలో సైతం స్టేట్ ర్యాంకులు సాధించి ఎప్పటికీ కె.ఎల్.ఎన్ నెంబర్ వన్ అని మరోసారి నిరూపించారు. ఇంటర్ ప్రథమ సంవత్సరం ఎంపీసీ లో ఎస్.కె నౌషీన్ 467, మార్కులు, కె. హషిత 466 మార్కులు, ఎస్.కె .ఆఫ్షన్, 466 మార్కులు, మనోగణ 466 మార్కులతో పాటు మరో 20 మంది విద్యార్థులు 460 మార్కులపైగా సాధించి ఉమ్మడి నల్గొండ జిల్లాలోనే ప్రతిభను కనబరిచారు. బైపీసీ ప్రథమ సంవత్సరం పరీక్ష ఫలితాల్లో షాహిషితఅంజుమ్ 435 మార్కులు, ఎన్.సమీ కసిఫానూరిన్ 431 మార్కులు సాధించి రాష్ట్రస్థాయిలో అత్యుత్తమ స్థానాలు కైవసం చేసుకున్నారు. ఇంటర్ ద్వితీయ ఎంపీసీలో బి. చరిత 985, సిహెచ్ పవన్ 982, ఆర్ శ్రవణ్ 981, గీతాంజలి 980 మార్కులు, ద్వితీయ సంవత్సరం బైపీసీలో పి. సంజన 986, ఎన్. సమీర్ 983 మార్కులు సాధించి ఎప్పటికీ కె.ఎల్.ఎన్ కళాశాల నెంబర్ వన్ అని నిరూపించారు. స్టేట్ ర్యాంకులు ప్రథమదిత్య సంవత్సరంలో సాధించిన విద్యార్థిని విద్యార్థులకు కళాశాల యాజమాన్యం కరస్పాండెంట్ కిరణ్ కుమార్, డైరెక్టర్స్ నరేందర్ రెడ్డి, పిఎల్ఎన్ రెడ్డి, రెడ్డి, హనుమంత రెడ్డి, చైతన్య లు అభినందించి, స్వీట్లు తినిపించారు.



## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే



**కేసముద్రం, ఏప్రిల్ 24 (నినాదం న్యూస్)**
కేసముద్రం మండల కేంద్రంలోని తాళ్లపూస పల్లి గ్రామానికి చెందిన పేటేరు వెంకన్న కుమారుని వివాహానికి కేసముద్రంలోని హరిహర ఫంక్షన్ హాల్లో హాజరై నూతన వధూవరులను భరత్ అనిత లను ఆశీర్వదించిన మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్యా మురళి నాయక్ ఈ వివాహ కార్యక్రమానికి, మాజీ సర్పంచ్ గంట సంజీవరెడ్డి, డిసిసి ఉపాధ్యక్షుడు అంబాటి మహేందర్ రెడ్డి, మండల నాయకులు యూత్ నాయకులు జిల్లా సీనియర్ నాయకులు, గ్రామ మాజీ సర్పంచులు ఎంపీటీసీలు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధిహామీ పనులను తనిఖీ చేసిన అడిషనల్ డీఆర్‌డీఓ వసుమతి



**మల్హర్ రావు, ఏప్రిల్ 24 (నినాదం న్యూస్)**
మల్హర్ రావు మండలంలోని రుద్రారం మరియు కొండం పేట గ్రామపంచాయతీ పరిధిలోని చెరువులో ఫిష్ బ్రిడింగ్ పనులను సందర్శించి, కూలీలతో మాట్లాడుతూ కొలతల ప్రకారం పని చేస్తే ఒక్క రోజుకు 300 రూపాయలు వస్తాయని చెప్పడం జరిగింది. అలాగే పని ప్రదేశంలో కూలీలకు మంచినీళ్లు, నీడ పందిరి,మెడికల్ కిట్ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీవో గిరి హరీష్, ఈసీ మంగీలాల్, టెక్నికల్ అసిస్టెంట్ రమేష్,శైలజ,పంచాయతీ కార్యదర్శులు చరణ్, కుమారస్వామి, ఫీల్డ్ అసిస్టెంట్స్ రవిశంకర్, రాజేందర్, మహేష్ మరియు కూలీలు పాల్గొన్నారు.

## వరికోల్ గ్రామంలో పలు పనులను పరిశీలించిన డిపిఓ రమాకాంత్



**పరకాల, ఏప్రిల్ 24 (నినాదం న్యూస్)**
నడికుడ మండలం వరికోలు గ్రామంలో డిపిఓ రమాకాంత్ గ్రామపంచాయతీ నర్సరీని మరియు గ్రామ ప్రజల సమస్యలను బుధవారం సంబంధిత మండల అధికారులతో కలిసి గ్రామంలో తిరుగుతూ ప్రజల వద్దకు వెళ్లి మంచినీటి సమస్య ఉందా లేదా అంటూ ప్రజలను తెలుసుకొని పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నర్సరీలలో 100% మొక్కలు బ్రతికి ఉండేలా గ్రామ అధికారులు చొరవ తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. అదేవిధంగా గ్రామంలో ఎలాంటి మంచినీటి సమస్య రాకుండా గ్రామ అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని ప్రతి కాలనీలో నీటి సమస్య లేకుండా పరిష్కరించాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ అఫ్జల్. మరియు సంబంధిత గ్రామ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత మధుమేహ మందు పంపిణీ

**మిర్యాలగూడ, ఏప్రిల్ 24 (నినాదం న్యూస్)**
మిర్యాలగూడ పట్టణ శివారు చింతపల్లి బైపాస్ సమీపంలో బోధిధర్మ ఆయుర్వేదిక వైద్య పీఠం వ్యవస్థాపకులు పండిట్ శ్రీనివాస్ గురూజీ ఆధ్వర్యంలో బుధవారం డాక్టర్ మునీర్ తో కలిసి ఉచితంగా మధుమేహ మందు పంపిణీ చేశారు. మధుమేహ బాధపడుతున్న వారు తరలివచ్చి ఉచిత మందును స్వీకరించారు. ఈ సందర్భంగా పండిట్ శ్రీనివాస్ గురూజీ మాట్లాడుతూ వీర రాఘువన్ వర్ధంతి రోజున ఉచిత ముందు పంపిణీ కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. మిర్యాలగూడలో బుధ, గురు, శుక్రవారాల్లో మందు పంపిణీ చేయబడుతుందని, హైదరాబాదులో తన కార్యాలయంలో శని, ఆది, సోమవారాల్లో మందు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. తన వైద్యానికి సహకారం అందించిన జన మైత్రి ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ మునీర్ చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగిందన్నారు. 90 రోజులపాటు ఈ మందు వాడినట్లయితే షుగర్ కంట్రోల్ ఉంటుందని తెలిపారు ముఖ్యంగా మద్యపానం అలవాటు



ఉన్నవారు ఈ మందును వాడకూడదన్నారు. స్వచ్ఛమైన శిలాజత్, కర్పూల శీల జత్ అందించబడుతుందని తెలిపారు. ప్రస్తుతం లక్ష డోసులు తయారు చేశామని చెప్పారు. ఈ సందర్భంగా డాక్టర్ మునీర్ కు పండిట్ శ్రీనివాస్ సన్మానించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది శివలింగం, రాము, రవి, జయమ్మ, కోటేశ్వరమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలి

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 24 (నినాదం న్యూస్)**
ప్రజాస్వామ్య దేశంలో ఓటు హక్కు వజ్ర ఆయుధమని దానిని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఎస్వీ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ కెప్టెన్ డా. వి .వెంకటేశులు తెలిపారు. బుధవారం కళాశాలలోని సెమినార్ హాల్లో ఎన్ఎస్ఎస్ యూనిట్ 1, 2 ఆధ్వర్యంలో విద్యార్థులకు ఓటు హక్కు పై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...... దేశంలో ప్రతి పౌరుడికి సమాన విలువగల ఓటు హక్కును రాజ్యాంగం కల్పించిందని 18 సంవత్సరాలు నిండిన ప్రతి పౌరుడు ఓటు వేయాలని సూచించారు. పోలింగ్ శాతం పెంచాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని కానీ విద్యావంతులు నేటి సమాజంలో ఓటు హక్కును వినియోగించుకోవడం బాధాకరమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో



ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ మధు, సృజన, రజిత, నరేష్, సాయి ,ఇతర అధ్యాపకులు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఇంటర్ ఫలితాలలో రేస్ ప్రభంజనం

- ఎంపీసీ విభాగం నందు స్టేట్ నాలుగవ ర్యాంకు సాధించిన ఇద్దరు విద్యార్థులు...

**కోదాడ టౌన్, ఏప్రిల్ 24 (నినాదం న్యూస్)**
ఇంటర్మీడియట్ పరీక్షా ఫలితాల్లో కోదాడ పట్టణానికి చెందిన రేస్ కళాశాల విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించి రాష్ట్ర స్థాయిలో ర్యాంకులు సాధించారు. ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ఎంపీసీ విభాగంలో కళాశాలకు చెందిన జె .ఓజస్వి మరియు %జు%.సన్నీ 470 మార్కులకు గాను 466 మార్కులు సాధించి రాష్ట్రస్థాయిలోనే నాలుగో ర్యాంక్ సాధించారు . బైపిసి విభాగంలో డి కీర్తన రెడ్డి 440 మార్కులకు 426 మార్కులు సాధించి రాష్ట్రంలోనే అత్యుత్తమ ప్రతిభను కనబరిచారు. సీనియర్ ఇంటర్ విభాగంలో ఎంపీసీ విభాగం నందు నెల్లూరు స్రవంతి 1000 మార్కులకు 984 , రెడ్డి శ్రీ నిత్య 1000 మార్కులకు 984 , నవ్య శ్రీ 1000 మార్కులకు 983, లావణ్య 1000 మార్కులకు 981, బైపీసీ విభాగం నందు రుక్సనా నస్రిన్ 1000 మార్కులకు 979 సాధించారు.విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించడం పట్ల రేస్ ఐఐటి



మెడికల్ అకాడమీ విద్యాసంస్థల చైర్మన్ బాణాల వసంత వెంకటరెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రానున్న జేఈఈ మెయిన్స్, జేఈఈ అడ్వాన్స్, నీట్ ఈఏపీ సెట్ పరీక్ష ఫలితాలలో సైతం కళాశాల ఉత్తమ ప్రతిభ కనబరుస్తుందని వారు ధీమా వ్యక్తం చేశారు . ఈ సందర్భంగా ర్యాంకులు సాధించిన విద్యార్థులను చైర్మన్ తో పాటు ప్రిన్సిపాల్, అధ్యాపకులు, సిబ్బంది అభినందించారు.

# నారాయణ పాఠశాలలో గ్రాడ్యుయేషన్ వారోత్సవ వేడుకలు

**నిజామాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 24 (నినాదం న్యూస్)**
ప్రతి ఒక్క విద్యార్థి ఇష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించి తల్లిదండ్రులకు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని నిజామాబాద్ నారాయణ పాఠశాల బ్రాంచ్ ఏజీఎం శివాజీ పటేల్ అన్నారు. బుధవారం నగరంలోని సుభాష్ నగర్ బ్రాంచ్ లో నారాయణ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ గ్రాడ్యుయేషన్ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏజీఎం శివాజీ పటేల్, ప్రిన్సిపాల్ జ్యోత్స్న ,జోనల్ కోఆర్డినేటర్ అజీమా లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ సర్టిఫికెట్స్, మేమేంటోలు అందజేశారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతో అలరించాయి. ఈ కార్యక్రమంలో విద్యార్థిని తల్లిదండ్రులు, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## రంగనాయకస్వామి బ్రహ్మోత్సవం పురస్కరించుకుని మహా అన్నదాన కార్యక్రమం



**కోదాడ, ఏప్రిల్ 24 (నినాదం న్యూస్)**
కోదాడ మండల పరిధిలోని గణపవరం గ్రామంలో శ్రీ వరవర రంగనాయక స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలు పురస్కరించుకొని బుధవారం గ్రామంలో మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అన్నదాన కార్యక్రమాన్ని గ్రామ తాజా మాజీ సర్పంచ్ పొట్ట శ్రీ విజయ కిరణ్ కుమార్, చౌటప్పల్ సిఐ కామిశెట్టి సీతారాంలు ప్రారంభించారు. సుమారు 3 లక్షల రూపాయలతో 6000 మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించినట్లుగా తెలిపారు. దేవాలయ అభివృద్ధిలో ఎల్లప్పుడూ ముందు ఉంటామని పేర్కొన్నారు. ఈ అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్యులు బోర్ర మధుసూదన్ ,పాపిశెట్టి సత్యం, పోశం ఎర్రగుండ్ల, శంకర శెట్టి కోటేశ్వరరావు ,శామకూరి గురవయ్య, జంగం రామారావు, బత్తుల కోటయ్య ,పొట్ట ప్రసాద్, పిడమర్తి ప్రసాద్, కుంటి గొర్ల నాగభూషణం, ఆతుకూరి రమేష్ , భూక్య నారాయణ, భూక్య కోటి, జంగం గోపయ్య, వట్టికూటి శ్రీనివాస్, కాసాని రాంబాబు, వట్టే రామనర్సయ్య , పవన్ కళ్యాణ్ అభిమానులు,గ్రామ పెద్దలు యువత మహిళలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రతి గింజను కొనుగోలు చేస్తాం..



**సూర్యాపేట జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 24 (నినాదం న్యూస్)**
రైతుల నుండి ప్రతి గింజను కొనుగోలు చేస్తామని రైతులు ఎవరు అధైర్య పడకూడదని జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావు తెలిపారు. బుధవారం బాలెంల పిల్లలమర్రి గ్రామాలలోని మిల్లులను ఆకస్మికంగా తనిఖీని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతుకు వచ్చిన ఓటీపీని కౌలు రైతుకు తెలియజేయాలని ఓపి ఎమ్మెస్ అప్లోడ్ చేయడం ద్వారా కౌలు రైతు ఖాతాలో మూడు రోజులలో నగదు జమ అవుతుందని అన్నారు. కొనుగోలు కేంద్రాలలో సౌకర్యాల గురించి తహసిల్దార్ శ్యాంసుందర్ రెడ్డిని అడిగి తెలుసుకున్నారు. నూతనకల్ జాజిరెడ్డిగూడెం లోని ధాన్యం కొనుగోలు కేంద్రాలకు లారీలను పంపించాలని మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ శ్రీధర్ ను ఆదేశించారు. ఆయన వెంట ఏపిఎం వెంకన్న, సెంట్రింగ్ ఇన్చార్జి పుష్పలత, ఎపిఎం శ్రీధర్, ఇతర అధికారులు ఉన్నారు.

## వడదెబ్బ తగలకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలి

- ఎండ నుండి రాగానే ఫ్రీజ్ నీళ్ళు తాగకండి
- డాక్టర్ అల్లం రమ నాగేశ్వరరావు



**కేసముద్రం, ఏప్రిల్ 24 (నినాదం న్యూస్)**
ఎండాకాలంలో నమోదవుతున్న ఉష్ణోగ్రతల వల్ల తగు జాగ్రత్తలు తీసుకోవాలని కేసముద్రం పట్టణ మాజీ సర్పంచ్, ప్రముఖ వైద్యులు డా: అల్లం రమ తెలిపారు. మంగళవారం వారు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గ్రామాల్లోని ప్రజలు ఉదయం 11 గంటల లోపు పనులు చేసుకోవాలని వారు సూచించారు. ఎండకు బయటకు వెళ్ళినప్పుడు తప్పనిసరిగా గొడుగు గాని టోపీ, రుమాలు, వాటర్ బాటిల్ తీసుకొని వెళ్లాలని అన్నారు. అదేవిధంగా కాటన్ దుస్తులను ప్రతి ఒక్కరు ధరించాలని, గర్భిణీలు, బాలింతలు, చిన్న పిల్లలు, వృద్ధులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. గ్రామాల్లో ఆశా వర్కర్లు ఏఎన్ఎంలు అంగన్వాడి కేంద్రాలు గ్రామపంచాయతీలలో ఓఆర్ఎస్ ప్యాకెట్లను అందుబాటులో ఉంటాయని తెలిపారు. ఎవరికైనా వడదెబ్బ లక్షణాలు ఉంటే వెంటనే వైద్యులని సంప్రదించి చికిత్స పొందాలని సూచించారు.

## ఓటు హక్కు ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలి

- ఎంపీడీవో పెద్ది ఆంజనేయులు



**పరకాల, ఏప్రిల్ 24 (నినాదం న్యూస్)**
జిల్లా కలెక్టర్ మరియు స్వీప్ నోడల్ అధికారి ఆదేశాల మేరకు పరకాల మండల పరిధిలోని అన్ని గ్రామాలలో ఉపాధి హామీ పథకం పని జరుగుతున్న పని ప్రదేశంలో కూలీలకు పంచాయతీ కార్యదర్శులు మరియు ఫీల్డ్ అస్టెంట్లు అవగాహన కల్పించారు .ఈ సందర్భంగా యంపిడిఓ పెద్ది ఆంజనేయులు మాట్లాడుతూ మే 13వ తేదీన జరిగే పోలింగ్ రోజున ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరూ ఓటు వేయాలని అన్నారు రానున్న పార్లమెంటు ఎన్నికలలో 80 సంవత్సరాలు దాటిన వారి ఇంటి వద్దనే ఓటు వేసే ఏర్పాటు చేయడం జరిగిందని వికలాంగులు మరియు వయో వృద్దులకు ట్రై సైకిల్ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారుఅన్ని గ్రామాలలో ఉపాధి హామీ కూలీల తో పంచాయతీ కార్యదర్శులు ఫీల్డ్ అసిస్టెంట్లు మెట్లు కూలీలతో ప్రతిజ్ఞ చేపించడం జరిగింది.

# ఘనంగా శ్రీ రేణుక ఎల్లమ్మ ప్రతిష్ట మహోత్సవం

- హాజరైన మాజీ ఎమ్మెల్యే చల్లా..

**పరకాల, ఏప్రిల్ 24 (నినాదం న్యూస్)**
పరకాల మండలం నాగారం గ్రామంలో గీతా పారిశ్రామిక సహకార సంఘం ఆధ్వర్యంలో శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి. జమదగ్ని మహాముని .శ్రీ కంఠమహేశ్వర స్వామి. సురమాంబ. వనం మైసమ్మ తల్లి .దేవత విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం బుధవారం అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది. ప్రతిష్ట మహోత్సవంలో పరకాల మాజీ శాసనసభ్యులు చల్లా ధర్మారెడ్డి హాజరై అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గీతా కార్మికులు మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డిని శాలువాతో సత్కరించారు. అమ్మవార్ల కృప గలిగి పరకాల నియోజకవర్గం ప్రజలు ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో కలిగి ఉండాలని అమ్మవారిని కోరడం జరిగిందని చల్లా ధర్మారెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో పరకాల మండల వైస్ ఎంపీపీ మండల పార్టీ అధ్యక్షులు మధుసూదన్ రెడ్డి. పరకాల వ్యవసాయ మార్కెట్ మాజీ చైర్మన్ బండి సారంగపాణి .వరంగల్ వ్యవసాయ మార్కెట్ మాజీ చైర్మన్ చింతల సదానందం. కుంకుమేశ్వర ఆలయ మాజీ చైర్మన్ గందే వెంకన్న. పరకాల రైతు సమన్వయ సమితి మాజీ కోఆర్డినేటర్ ఏరుకొండ శ్రీనివాస్. మరియు నాగారం గ్రామ గీత పారిశ్రామిక సహకార సంఘం సర్వ సభ్యులు ఆలయ కమిటీ తదితరులు పాల్గొన్నారు.



# ప్రజా సంక్షేమం కాంగ్రెస్‌తోనే సాధ్యం

- మాజీ మేయర్, కాంగ్రెస్ నాయకులు ధర్మపురి సంజయ్

**నిజామాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 24 (నినాదం న్యూస్)**
గత బిఆర్ఎస్ హయాంలో ప్రజలకు చేసింది ఏమీ లేదని ప్రజా సంక్షేమం కాంగ్రెస్ తోనే సాధ్యమని ప్రజ లు ఒక్కసారి ఆలోచించి కాంగ్రె స్ కు పట్టం కట్టాలని మాజీ మేయర్, కాంగ్రెస్ నాయకులు ధర్మపురి సంజయ్ అన్నారు. బుధవారం నిజామాబాద్ నగరంలోని ప్రగతి నగర్ లో గల మున్నూరు కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాజీ మేయర్ కాంగ్రెస్ నాయకులు ధర్మపురి సంజయ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ పేదల పార్టీ అని డైనమిక్ నాయకుడు రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలోని తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని తెలిపారు. ప్రస్తుతం కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న జీవన్ రెడ్డి 6సార్లు ఎమ్మెల్యేగా, మంత్రిగా, ఎమ్మె ల్సీగా అపార అనుభవం ఉన్న రాజకీయ నాయకుడని, రైతు బిడ్డ అని గుర్తు చేశారు. జీవ న్ రెడ్డి ప్రజలకు అందించిన సేవలను గుర్తించి కాంగ్రెస్ అధి ష్టానం ఎంపీ అభ్యర్థిగా అవ కాశం కల్పించిందని అన్నారు. కేంద్రంలో కూడా కాంగ్రెస్ ప్రభు త్వం అధికారంలోకి వస్తుందని నిజామాబాద్ జిల్లాలో భారీ మెజార్టీతో జీవన్ రెడ్డి గెలుస్తారని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ హయంలోని మెడికల్ కళాశాల, తెలంగాణ యూనివర్సిటీ ఏర్పాటు అయిందని గుర్తు చేశారు. ప్రజలకు తాగునీటి కొరత లేకుండా డిఎస్ ఇంటింటికి గోదావరి నీళ్లు అందించిన ఘనత కాంగ్రెస్ కు దక్కు తుందన్నారు. అదేవిధంగా గతంలో జర్నలిస్టులకు రెండు దఫాలు ఇల్లు స్థలాలు ఇచ్చా రని తెలిపారు. కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి జీవన్ రెడ్డిని గెలిపిస్తే తెలంగాణ యూనివర్సిటీకి అభివృద్ధి చేసి చూపిస్తామని అన్నారు. అదేవిధంగా డిఎస్ హయాంలో జక్రాన్ పల్లి లో ఎయిర్ పోర్ట్ ఏర్పాటుకు ప్రతిపాదన పెట్టినప్పటికీ ఎక్క డ వేసిన గొంగలి అక్కడే అన్న చందంగా మరుగున పడిందని అన్నారు. తెలంగాణ యూని వర్సిటీకి ఎంపీ ధర్మపురి అర వింద్ ఎలాంటి నిధులు ఇచ్చా రో చెప్పాలని ప్రశ్నించారు. జిల్లా అభివృద్ధిని బిఆర్ఎస్, బిజెపి పూర్తిగా విస్మరించిందని అన్నారు. అసలు భగవం తుడికి రాజకీయాలకు సంబం ధం ఏమిటి అని... దేవుడు పేరు చెప్పుకొని బిజెపి రాజ కీయం చేస్తుందని మండి పడ్డా రు. 2014 ఎంపీ ఎన్నికల్లో కల్వకుంట్ల కవిత పసుపు బోర్డు తీసుకొస్తానని ప్రజలను మోసం చేసిన విషయం విధితమే. 2019ఎన్నికలో పసుపు బోర్డు తెస్తానని గత ఎంపీ ఎన్నికల్లో బాండ్ పేపర్ రాసి మోసం చేసిన ధర్మపురి అరవింద్ ఇప్పటివరకు పసుపు బోర్డు అడ్రస్ ఎక్కడ అని ప్రశ్నిం చారు. పసుపు బోర్డు దిక్కు లేదు కానీ ఇప్పుడు షుగర్ ఫ్యా క్టరీ తెరిపిస్తానని అరవింద్ అన డం విడ్డూరంగా ఉందన్నారు. గత కాంగ్రెస్ హయాంలో నిజా మాబాద్ లో క్రీడా ప్రాంగణాని కోసం ముబారక్ నగర్ లో స్థల సేకరణకు పరిశీలన చేశారని తెలిపారు. నిజామాబాద్ నగరంలో విచ్చలవిడిగా శివాల యాలు, రామాలయాల భూ ములను కబ్జా చేశారని, కబ్జా లని బిఆర్ఎస్ ,బిజెపి ఆప లేకపోయారని ధ్వజమెత్తారు. భూ కబ్జాలపై కాంగ్రెస్ పార్టీ పూర్తిగా విచారణ చేప డుతుందన్నారు. క్రీడా ప్రాంగణ ఏర్పా టుకు కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. జిల్లా నుంచి అంతర్జాతీయ స్థాయిలో ఎందరో క్రీడాకారులు రాణిం చారని అయినా ఇప్పటికీ నిజా మాబాద్ లో సరియైన క్రీడా ప్రాంగణం లేకపోవడం విచా రకరమన్నారు. నిజామాబాద్ లో పసుపు బోర్డు ఏర్పాటు చేసేది లేదని పార్లమెంట్లో కేంద్రమంత్రి చెబితే... ప్రధాని మోదీ మాత్రం నిజామాబాద్ లో పసుపు బోర్డు ఏర్పాటు చేస్తామని చెప్పడం అర్థం లేదని అన్నారు. ఈ మాటలు చూస్తుంటే కేవలం ఎన్నికల స్టంట్ గానే అనిపిస్తుందన్నారు.



## బీజేవైయం జిల్లా ఉపాధ్యాక్షలుగా కట్టగాని శ్రీకాంత్ గౌడ్



**పరకాల, ఏప్రిల్ 24 (నినాదం న్యూస్)**
పరకాల మండలం నాగారం గ్రామానికీ చెందిన కట్టగాని శ్రీకాంత్ గౌడ్‌ను బీజేవైఎం హన్మకొండ జిల్లా ఉపాధ్యాక్షులుగా నియమిస్తూ హన్మకొండ బిజెపి జిల్లా అధ్యక్షురాలు రావుపద్మా మరియు బీజేవైయం హన్మకొండ జిల్లా అధ్యక్షులు తీగల భరత్ గౌడ్ నియామక పత్రాన్ని అందజేయడం జరిగింది . ఈ సందర్బంగా కట్టగాని శ్రీకాంత్ మాట్లాడుతూ తన ప్రస్థానం 2012 లొ అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ కార్యకర్తగా మొదలై 2013 కాలేజ్ ప్రెసిడెంట్ గా 2014 లో పరకాల మండల ఉపాధ్యాక్షుడిగా 2015 పరకాల నగర కార్యదర్శిగా 2016 మండల భాగ్ కన్వినర్ గా 2017 లో జిల్లా ప్రేరణ ఇంచార్జిగా 2018 లో ఉమ్మడీ వరంగల్ జిల్లా కోకన్వినర్ గా 2019 లో ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గా పనిచేయడం జరిగింది అని అన్నారు విద్యార్థులకూ ఫీజు రియంబర్స్ మెంటు స్కాలర్ షిప్ మరియు పాఠశాలలో కాలేజ్ లలో మౌలిక వసతులు కల్పించాలని పెద్ద ఎత్తున ధర్నాలు రాస్తారోకో లు చేస్తూ స్పీకర్ మరియు ఎమ్మేల్యే మంత్రులనూ దాదాపు 2సార్లు పరకాలలో అడ్డుకోవడం జరిగింది అని తెలిపారు పోలిసులు కేసులు పెట్టి కూడా బనాయించడం జరిగింది అని తెలియజేశారు .2021 బిజెపి లో చేరి సభ్యత్వం తీసుకోని బీజేవైఎం హన్మకోండ జిల్లా అధికార ప్రతినిధి గా 2రెండు సంవత్సరాలు గా పనిచేయడం జరిగింది అలాగే పరకాలనూ అమరవీరుల జిల్లా లేదా పాతతాలుక రెవెన్యూ డివిజన్ చేయాలని ధర్నాలు రాస్తారోకో లో ముందు కీలక పాత్ర పోషిస్తూ ఉపముఖ్యమంత్రి మరియు మంత్రులనూ ఎమ్మేల్యే లనూ సైతం అడ్డుకోవడం జరిగింది తన నాగారం గ్రామాన్ని డెవలప్ మెంట్ కోసం మరియు సీసీ రోడ్ల కోసం కోట్లాడితే అప్పుడూ పరకాల ఎమ్మేల్యే చల్లా ధర్మారెడ్డి అక్రమ అరెస్టులు మరియు అక్రమ కేసులు బనాయించడం జరిగింది అని తెలిపారు. పుట్టి పెరిగిన గ్రామంలో కరోనా రోగులకూ ఉచ్చిత మందులు ఇవ్వడం జరిగింది అని అన్నారు. గత ప్రభుత్వ నాయకులు దాడులు చేస్తూ చంపే ప్రయత్నం చేశారు 3 రోజులు హస్పటల్ ఉండి ట్రిట్ మెంటు తీసుకోవడం జరిగింది ఎన్ని దాడులు జరిగిన ఇంకేన్ని కేసులు పెట్టిన గాని నా జీవితంలోని చివరి క్షణం వరకూ బిజెపిలో నే పనిచేస్తానూ అని తెలియజేశారు.. రాబోయే వరంగల్ పార్లమెంటు ఎన్నికల్లో బిజెపి అభ్యర్థి ఆరూరి రమేష్ ను అధిగ మెజార్టీతో గెలిపించేందుకు కృషి చేస్తానని తెలిపారు. నాపై అపూర్వమైన నమ్మకంతో నాకు ఇంత పెద్ద పదవి కట్టబెట్టిన జిల్లా స్థాయి నాయకులకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను తెలిపారు.

## పేదింటి అమ్మాయి పెళ్లికి పుస్తే, మెట్టలు అందజేత



**ఉమ్మడి మహబూబ్‌నగర్ బ్యూరో, ఏప్రిల్ 24 (నినాదం న్యూస్)**
కొత్త మొల్గర గ్రామ పంచాయతీ పరిధిలోని బోయ చెన్నమ్మ కూతురు వివాహానికి మొల్గర కాంగ్రెస్ నాయకులు యం.వెంకటేష్ పుస్తే,మెట్టలు సహకరించి తన దాతృత్వాన్ని చాటుకున్నారు.ప్రజల అవసరాలను తీర్చడంతోనే తనకు మానసిక ఆనందాన్ని ఇస్తుంది అని ఆయన ఈ సందర్భంగా అన్నారు.ఇదే క్రమంలో అమ్మాయి పెళ్లి కార్యక్రమంలో పాల్గొని దంపతులకు వివాహ శుభాకాంక్షలను తెలియజేశారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ మొల్గర గ్రామ అధ్యక్షుడు పి రాజేందర్ గౌడ్, రాములు పాల్గొన్నారు.

## నామినేషన్ దాఖలు చేసిన కాంగ్రెస్ అభ్యర్థి జీవన్‌రెడ్డి

- మూడో సెట్ నామినేషన్ దాఖలు చేసిన బిజెపి అభ్యర్థి
- నాల్గవ సెట్ నామినేషన్ దాఖలు చేసిన బాజిరెడ్డి గోవర్ధన్
- 33 మంది అభ్యర్థులు మొత్తం 62 నామినేషన్లు దాఖలు



**నిజామాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 24 (నినాదం న్యూస్)**
పార్లమెంటు ఎన్నికల నామినేషన్ల ప్రక్రియలో భాగంగా నిజామాబాద్ లోక్ సభ నియోజకవర్గ స్థానానికి బుధవారం పద్దెనిమిది (18) నామినేషన్లు దాఖలు అయ్యాయని రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు తెలిపారు. భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) అభ్యర్థిగా బాజిరెడ్డి గోవర్ధన్ నాల్గవ సెట్ నామినేషన్, భారతీయ జనతా పార్టీ అభ్యర్థిగా (బీజేపీ) అరవింద్ ధర్మపురి మూడవ సెట్ నామినేషన్, కాంగ్రెస్ అభ్యర్థిగా టి.జీవన్ రెడ్డి నాలుగు సెట్ల నామినేషన్ పత్రాలు సమర్పించారని అన్నారు. స్వతంత్ర అభ్యర్థి ఆరె రాజేందర్ మూడవ సెట్ నామినేషన్ వేశారని, జి.సాయికృష్ణ మూర్తి యుగ తులసి పార్టీ అభ్యర్థిగా నామినేషన్ పత్రాలు దాఖలు చేశారని వివరించారు. అలాగే, స్వతంత్ర అభ్యర్థులుగా కొండూరు గంగాధర్, పోతు నవీన్, దేశబోయిన లక్ష్మీనారాయణ, చెంచుల అశోక్, ఇండియా ప్రజా బంధు పార్టీ అభ్యర్థిగా మొగిలి రాజ్ కుమార్, పిరమిడ్ పార్టీ ఆఫ్ ఇండియా అభ్యర్థిగా పానుగంటి రజిత వాణి, ప్రజాసేన పార్టీ అభ్యర్థిగా పోతు నాగార్జున్ ఒక సెట్ చొప్పున, స్వతంత్ర అభ్యర్థిగా ముత్యం రఘు రెండు సెట్ల నామినేషన్లు సమర్పించారని తెలిపారు. ఆలిండియా నేషనల్ పార్టీ అభ్యర్థిగా ఎం.డీ.షాహెద్ ఖాన్ రెండవ సెట్ నామినేషన్ దాఖలు చేశారని వివరించారు. కాగా, నిజామాబాద్ పార్లమెంటు నియోజకవర్గ స్థానానికి ఇప్పటివరకు 33 మంది అభ్యర్థులు మొత్తం 62 నామినేషన్లు దాఖలు చేశారని రిటర్నింగ్ అధికారి రాజీవ్ గాంధీ హనుమంతు తెలిపారు.

## ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గిద్దాం..పర్యావరణాన్ని కాపాడుదాం..



**కేసముద్రం, ఏప్రిల్ 24 (నినాదం న్యూస్)**
మహబూబాద్ జిల్లా కేసముద్రం మండల సబ్ స్టేషన్ తండ సెయింట్ జాన్ స్కూల్లో ప్రపంచ ధరిత్రి దినోత్సవం నిర్వహించడం జరిగింది. ముఖ్య అతిథిగా ప్రిన్సిపాల్ కిరణ్ కుమార్ రెడ్డి .గుగులోతు నరేష్ ( హెచ్ ఆర్ డి )రావడం జరిగింది. శోభన్ మరియు సంపత్ సార్.శివారెడ్డి ఈ కార్య క్రమంలో విద్యార్థులు అందరూ పాల్గొనడం జరిగింది. డాక్టర్ మంగలాల్ మరియు డాక్టర్ నిర్మల కూడా పాల్గొనడం జరిగింది ఈ కార్యక్రమాన్ని ప్లాస్టిక్ వాడకం తగ్గిద్దాం. పర్యావరణాన్ని కాపాడుకుందాం అదేవిధంగా ఓజోన్ పోరా కూడా దెబ్బతినకుండా కాపాడుకోవాలని చెప్పడం జరిగింది చెట్లను పెంచడం వల్ల పర్యావరణం బాగుంటుంది యాక్షన్ యాడ్ స్వచ్ఛంద సంస్థ ద్వారా ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## అపోలో ఫార్మసీ జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలి



**సూర్యాపేట జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 24 (నినాదం న్యూస్)**
సూర్యాపేట పట్టణంలోని శ్రీ వెంకటేశ్వర డిగ్రీ కళాశాలలో ఏప్రిల్ 26 వ తేదీన అపోలో ఫార్మసీ వారు నిర్వహించే జాబ్ మేళా ను సద్వినియోగం చేసుకోవాలని కళాశాల ప్రిన్సిపాల్ కెప్టెన్ డా. వి. వెంకటేశులు తెలిపారు. హైదరాబాద్ మరియు పరిసర ప్రాంతాలలో ఫార్మసిస్ట్, ఫార్మసీ అసిస్టెంట్, అప్రెంటిస్, ప్యాకర్స్, పికర్స్ గా పని చేయుటకు ఎస్ఎస్ సి, ఇంటర్ ,డిగ్రీ చదివి అర్హులైన వారు ఈ అవకాశాన్ని వినియోగించుకోవచ్చని అన్నారు. ఉదయం 11 గంటల నుండి నాలుగు గంటల వరకు ఇంటర్వ్యూ ఉంటుందని 18 సంవత్సరముల నుండి 35 సంవత్సరముల వారు అప్లై చేసుకోవచ్చని సూచించారు. ఇతర వివరముల కొరకు 9989967088, 7207917714 నెంబర్లను సంప్రదించాలని కోరారు.

## ఇంటర్ ఫలితాలలో ఎన్ఆర్ఎస్ విద్యార్థుల అద్భుత ప్రతిభ

- బైపీసీలో రాష్ట్ర స్థాయిలో రెండవ ర్యాంకు
- ఎంపీసీలో రాష్ట్ర స్థాయిలో 4వ ర్యాంకు



**కోదాడ, ఏప్రిల్ 24 (నినాదం న్యూస్)**
బుధవారం ప్రకటించిన ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం పరీక్షా ఫలితాల్లో కోదాడ పట్టణానికి చెందిన ఎన్ ఆర్ ఎస్ కాలేజ్ విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించి రాష్ట్ర స్థాయిలో ర్యాంకులు సాధించారు. ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం బై పీ సీ విభాగంలో కాలేజ్ కు చెందిన భట్టు శిరీష శ్రీ 440 మార్కులకు గాను 435 మార్కులు సాధించి రాష్ట్ర స్థాయిలో రెండవ ర్యాంకు, జిల్లా స్థాయిలో మొదటి ర్యాంకు సాధించింది. ఆమెతో పాటు కాలేజ్ కు చెందిన బి. లక్ష్మీపార్వతి 433 మార్కులు, పల్లవి 431 మార్కులు సాధించి జిల్లా స్థాయిలో ర్యాంకులు పొందారు.ఎం పీ సీ విభాగంలో కాలేజ్ కు చెందిన గాయత్రి 466 మార్కులతో రాష్ట్ర స్థాయిలో నాలుగవ ర్యాంకు, పీ వీ ఎన్ మణికంఠ, గజ్జి వైష్ణవి 465 మార్కులు, హారిక, జీవన్ రాజ్ రెడ్డి, ప్రవల్లిక,హేమశ్రీ లు 464 మార్కులు సాధించి జిల్లా స్థాయిలో ర్యాంకులు సాధించినట్లు కాలేజ్ చైర్మన్ వద్దే రాజేష్ చౌదరి, డైరెక్టర్ మనోహర్ రెడ్డి, ప్రిన్సిపల్ వేణుగోపాల్ లు తెలిపారు. తమ కాలేజ్ ను స్థాపించిన మొదటి సంవత్సరం లోనే విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించడం పట్ల వారు హర్షం వ్యక్తం చేశారు. కాలేజ్ నిర్వహణలో ఎన్ని అవరోధాలు ఎదురైనా విద్యార్థులకు కావల్సిన సౌకర్యాలు ఏర్పాటు చేశామని,విద్యార్థులు కూడా పట్టుదలతో చదివి అద్భుతమైన ఫలితాలు సాధించారని వారు అన్నారు. ఈ సందర్భంగా ర్యాంకులు సాధించిన విద్యార్థులను యాజమాన్యం తో పాటు పలువురు అధ్యాపకులు, సిబ్బంది అభినందించారు.

## ఇంటర్ ఒకేషనల్ పరీక్షల్లో టౌన్ ఫస్ట్ ర్యాంకు సాధించిన సానియా..

- విద్యార్థినిని అభినందించిన కళాశాల యాజమాన్యం

**వనపర్తి జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 24 (నినాదం న్యూస్)**



ఇంటర్మీడియట్ ఒకేషనల్ ద్వితీయ సంవత్సరం పరీక్ష ఫలితాల్లో సానియా విద్యార్థిని టౌన్ ఫస్ట్ ర్యాంకు సాధించింది. బుధవారం ఇంటర్ మొదటి, ద్వితీయ సంవత్సరం ఫలితాలు విడుదలయ్యాయి. ఈ పరీక్షల్లో వనపర్తి జిల్లా కేంద్రంలోని శ్రీ చైతన్య ఒకేషనల్ జూనియర్ కళాశాల విద్యార్థినిలు కళాశాలతో పాటు టౌన్ ఫస్ట్ ర్యాంకులు సాధించి విజయదుందుబీ మోగించారు. (ఎం పి హెచ్ డబ్ల్యు ఫిమేల్) ద్వితీయ సంవత్సరంలో సానియా విద్యార్థిని 1000/960 మార్కులు సాధించి కళాశాల తోపాటు వనపర్తి టౌన్ ఫస్ట్ విజేతగా నిలిచింది. సుష్మా అనే విద్యార్థిని 1000/938 మార్కులు సాధించి కళాశాల రెండవ ర్యాంకు సాధించింది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ ప్రభు లింగం, యాజమాన్య సభ్యులు ఎండి.చాంద్ పాషా, రాంరెడ్డి, పార్వతి లు విద్యార్థినిలను అభినందించారు. భవిష్యత్తులో మంచిగా చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని వారు ఆకాంక్షించారు. టౌన్ ఫస్ట్ ర్యాంకు సాధించిన విద్యార్థినికి పలువురు అభినందనలు తెలిపారు.

## ఇనుగుర్తి విద్యార్థినికి రాష్ట్రస్థాయి ఉత్తమ మార్కులు



**కేసముద్రం, ఏప్రిల్ 24 (నినాదం న్యూస్)**
ఇనుగుర్తి గ్రామానికి చెందిన దేవులపల్లి సునీల్ కుమార్ కుమార్తె దేవులపల్లి పూజిత నెక్కొండ టీఎస్ రెసిడెన్షియల్ కళాశాలలో ఎంపీసీ ద్వితీయ సంవత్సరం పూర్తి చేయగా నేడు ప్రకటించిన ఇంటర్ ఫలితాలలో 1000 మార్కులకు గానూ 985 మార్కులతో రాష్ట్ర స్థాయి ఉత్తమ ప్రతిభ కనబర్చడం జరిగింది. ఈ సందర్భంగా పూజిత ను కళాశాల ప్రిన్సిపల్, అధ్యాపకుల బృందం మరియు ఇనుగుర్తి గ్రామస్తులు, తన కుటుంబ సభ్యులు అభినందనలు తెలిపారు.

## మెరిసిన ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు




**సూర్యాపేట జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 24 (నినాదం న్యూస్)**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బుధవారం విడుదల చేసిన ఇంటర్ ఫలితాలలో సూర్యాపేట ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు తమ ప్రతిభను చాటారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ పెరుమాళ్ళ యాదయ్య మాట్లాడుతూ ఎంఎల్ టి గ్రూపులో సిహెచ్ హర్షిత 470 మార్కులకు గాను 461, ఎంపీసీ విభాగంలో ఇస్మాయిల్ 421,బి. భార్గవి 385 మార్కులు, బైపిసి విభాగంలో కె .అఖిల 385 మార్కులు సాధించినట్లు తెలిపారు .అదేవిధంగా ద్వితీయ సంవత్సర ఫలితాలలో ఎలక్ట్రికల్ టెక్నీషియన్ విభాగంలో శంకరాచారి 978 ,ఎంపీసీ విభాగంలో జ్యోతిర్మయి 930, సిహెచ్ తేజస్వి 929 మార్కులు సాధించారని పేర్కొన్నారు. అనంతరం విద్యార్థులను శాలువతో సన్మానించారు.

## ఇంటర్మీడియట్ ఫలితాలలో నారాయణ నిజామాబాద్ విజయభేరి..

- రాష్ట్రస్థాయిలో మూడవ ర్యాంక్..
- జూనియర్ ఇంటర్ లో 470 మార్కులకు 467

**నిజామాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 24 (నినాదం న్యూస్)**
ఇంటర్మీడియట్ ఫలితాలలో నారాయణ నిజామాబాద్ విజయభేరి మ్రోగించింది. బుధవారం ప్రకటించిన తెలంగాణ ఇంటర్మీడియట్ ఏప్రిల్ 2024 రెండవ సంవత్సరం ఫలితాలలో నిజామాబాద్ నారాయణ జూనియర్ కాలేజ్ విద్యార్థి జూనియర్ ఇంటర్ లో 470 మార్కులకు గాను 467 మార్కులతో నారా మాధవి నాగశ్రావ్య హాల్ టికెట్ నెంబర్ 2545103732 రాష్ట్రస్థాయిలో మూడవ ర్యాంక్ పొంది నిజామాబాద్ జిల్లా ఫస్ట్ ర్యాంక్ సాధించి నిజామాబాద్ ఖ్యాతిని తెలంగాణకి నారాయణ జూనియర్ కాలేజీకి గర్వకారణం అని నారాయణ విద్యాసంస్థ నిజామాబాద్ ప్రిన్సిపాల్ కుంట లక్ష్మారెడ్డి, ఏవో మేదరి శేఖర్, కోర్ డీన్ యు.వి ప్రసాద్, జిఎం కాట్రగడ్డ శ్రీనివాసరావు అభినందించారు ఇటీవల విడుదలైన 2024 జేఈ మెయిన్, సెషన్ వన్ ఫలితాలలో కూడా నారాయణ 99.62 శాతం మర్రి హర్ష జిల్లాలో మొదటి స్థానంతో నారాయణ విజయప్రస్థానం ప్రారంభమైందని చెప్పడానికి గర్విస్తున్నామన్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ లక్ష్మారెడ్డి మాట్లాడుతూ.. నిజామాబాద్ లో ఇంటర్ విద్యలో స్థాపించిన రెండవ సంవత్సరంలోనే జిల్లాలో మొదటి స్థానం, రాష్ట్రస్థాయిలో మూడవ అత్యధిక ర్యాంక్ 467 అలాగే 466 లవంగా వైష్ణవి, పంచమహల్కర్ రియా ఇద్దరూ 465 కాటేపల్లి సాత్విక్ ,తాడూరి శ్రీరామ ప్రియ , రాచార్ల బాస్విని 464, బండి శ్రగ్వి ముగ్గురు, 462 అంబటి శర్వాణి, నల్లూరి శ్లోకా చౌదరి ఇద్దరూ, 461 ఆకుల సుహాస్, 456 గంజి నిహారిక, 455 మెగావత్ అజయ్, 451 గంగోని శ్రీదీప్తి సాధించడం మన నిజామాబాదులో కొత్త శకానికి నాంది పలుకుతున్నట్లు అయిందని అన్నారు. ఇలా జూనియర్ ఎంపీసీలో 470 కి 460 పైన మార్కులు 10 మంది సాధించారని, 466 పైన మార్కులు 3 మంది, 470 కి 450 పైన మార్కులు 13 మంది సాధించారని, రెండవ సంవత్సరం సెకండ్ ఇయర్ తెలంగాణ ఇంటర్మీడియట్ ఫలితాలులో శివ రాశి కీర్తన 1000 మార్కులకు గాను 991, మర్రి హర్ష, 987, మలిపాటి ఈశా 986, మాలే లిఖిత్ 985, లక్ష్మీ ప్రసన్న 984, శ్రీజ 982, మెహర్ నిధి 978, సిరి గారి హర్షిని 972, కట్టా శ్రీనివాసరెడ్డి 972, పెంట కారుణ్య 970 ఉత్తమ మార్కులు సాధించడం కాలేజీకి గర్వకారణంగా ప్రిన్సిపాల్ లక్ష్మారెడ్డి తెలియజేశారు .జూనియర్ బైపీసీ విభాగంలో 440 మార్కులకు గాను 424 బెస్ట్ మార్కుతో గోసాల దివ్యశ్రీ సాధించడం ఎంతో గర్వకారణంగా ఉంది అని తెలియజేస్తున్నామన్నారు.



**ఇంజనీర్ కావడమే లక్ష్యం..నారా మాధవి నాగశ్రావ్య**
నారాయణ జూనియర్ కళాశాలలో అనుభవజ్ఞులైన అధ్యాపక బృందంతో పాటు నిత్యం పర్యవేక్షణలో నాణ్యమైన విద్యను అందించడం ద్వారానే అత్యధిక మార్కులు సాధించడం జరిగింది. మొదట హైదరాబాదులో కాలేజీలో జాయిన్ అవుదాం అనుకున్నాను కానీ నిజామాబాద్ లోనే సీనియర్ ఫ్యాకల్టీ ఉన్నారని తెలుసుకొని ఇక్కడ జాయిన్ కావడం జరిగింది. తరగతి గదిలో ఎలాంటి సందేహాలు ఉన్న నివృత్తి చేసే అధ్యాపకులు ఉండడం ఇక్కడ ప్రత్యేకత. భవిష్యత్తులో ఇంజనీర్ కావాలన్నదే నా లక్ష్యం.

# దేవుళ్లపై ఒట్లు వేసి ఓట్ల రాజకీయం చేస్తున్న సీఎం రేవంత్ రెడ్డి

- కరీంనగర్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్

**కరీంనగర్, ఏప్రిల్ 24 (నినాదం న్యూస్)**
అధికారంలోకి ఎలాగైనా రాము నోటికి ఏది వస్తే అది చెప్పి ఇప్పుడు అధికారంలోకి వచ్చాక ఇచ్చిన హామీలను అమలు చేయలేక సీఎం రేవంత్ రెడ్డి మళ్లీ ప్రజలను మోసం చేసేందుకు దేవుళ్లపై ఒట్లు వేసి ఓట్ల రాజకీయం చేస్తున్నారని ఆరు గ్యారెంటీల పేరుతో అబద్దాలు చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం పై నాలుగు నెలల్లోనే వ్యతిరేకత వచ్చిందని కరీంనగర్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్ అన్నారు. బుధవారం వేములవాడ పట్టణంలో మార్నింగ్ వాక్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా బోయినపల్లి వినోద్ కుమార్ మాట్లాడుతూ, ఈ కాంగ్రెస్ ప్రభుత్వం అబద్దాల పునాదులపై ఏర్పాటైందని ఆరు గ్యారెంటీలలో అర గ్యారెంటీ కూడా అమలు చేయలేదని డిసెంబర్ 9 న రైతు రుణమాఫీ చేస్తామని..ఇప్పుడు ఆగస్టు 15 వరకు చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి అనడం హాస్యాస్పదంగా ఉందని అన్నారు.బీజేపీ కేంద్ర ప్రభుత్వం నదుల అనుసంధానం చేసి తమిళనాడు కు నీళ్లను తరలించే కుట్రలు చేస్తుందని, కేంద్ర ప్రభుత్వం పెండింగ్ ప్రాజెక్టులకు అనుమతులు



ఇచ్చి గోదావరి బేసిన్ లో తెలంగాణ నీళ్ల వాటా ఎంతనో తేల్చాకనే మాట్లాడాలని అన్నారు.నదుల అనుసంధానంపై రాష్ట్ర ప్రభుత్వం నోరుమెదపడం లేదన్నారు.కరీంనగర్ లో కాంగ్రెస్, బీజేపీ ఒక్కటై ఇప్పటి వరకు ఎంపీ అభ్యర్థిని ప్రకటించలేదన్నారు.బండి సంజయ్ వేములవాడ రాజన్న గుడికి ఐదుకొత్తలు తేలేదు, బండి సంజయ్ మతరాజకీయాలు చేస్తూ రాజకీయ పబ్బం గడుపుకుంటున్నారని కానీ ఐదేళ్ల కాలంలో బండి సంజయ్ వేములవాడ రాజన్న గుడికి ఐదు కొత్తలు కూడా తీసుకురాలేదని అన్నారు. నేను 2014 నుంచి 2019 వరకు ఎంపీగా ఉన్న సమయంలో కొత్తపల్లి-మనోహరబాద్ వరకు రైల్వేలైన్ తెచ్చానని మరో ఏడాదిలో వేములవాడ కు రైలు వస్తుందన్నారు. కొండగట్టు ఆలయం రాబోయే రోజుల్లో ఇంకా అభివృద్ధి చెందాలనే లక్ష్యంతో 332 ఎకరాల ఫారెస్ట్ భూములను కొండగట్టు ఆలయానికి అప్పగించడం జరిగిందన్నారు. కరీంనగర్ 25 కోట్లతో తిరుమల తిరుపతి దేవస్థానం తీసుకొచ్చానని పేర్కొన్నారు. ఐదేళ్లలో అభివృద్ధి కోసం ఐదు కొత్తలు తీసుకురాని బండి సంజయ్ ఇప్పుడు ప్రజలను ఎలా ఓట్లు అడుగుతున్నారని అన్నారు. ఐదేళ్లలో బండి సంజయ్ ఒక్క నవోదయ పాఠశాల కూడా తీసుకురాలేదని దుయ్యబట్టారు.ప్రజా సమస్యలపై తెలంగాణ రాష్ట్రానికి రావాల్సిన ప్రయోజనాల కోసం ప్రశ్నించే గొంతునవుతాను ప్రజలు ఆశీర్వదించి పార్లమెంట్ కు పంపాలన్నారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ వేములవాడ నియోజకవర్గ ఇంచార్జి చల్మేడ లక్ష్మీ నర్సింహారావు, జడ్పీ చైర్మన్ న్యాలకొండ అరుణ, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, టెక్స్ టైల్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ గూడూరి ప్రవీణ్, మాజీ జడ్పీ చైర్మన్ తీగల రవిందర్ గౌడ్, మాజీ సెస్ డైరెక్టర్ రామతీర్థపు రాజు, కౌన్సిలర్లు గోలి మహేష్, నిమ్మశెట్టి విజయ్, రామచందర్, శంకర్ బీఆర్ఎస్ సీనియర్ నాయకులు , గజనందరావు, ఈర్లపల్లి రాజు, శ్రీకాంత్ గౌడ్, రాంబాబు, క్రాంతి , భాస్కర్ రావు, ప్రసాదరావు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ ఫలితాలలో మెరిసిన పేదింటి విద్యా కుసుమం

- ఇంటర్ పరీక్షలో రాష్ట్రస్థాయిలో నాలుగవ ర్యాంక్ సాధించిన సిద్ధార్థ్

**జమ్మికుంట, ఏప్రిల్ 24 (నినాదం న్యూస్)**
జమ్మికుంట పట్టణానికి చెందిన అనుముల సిద్ధార్థ బుధవారం వెలుబడిన ఇంటర్ పరీక్ష ఫలితాలలో రాష్ట్రస్థాయిలో నాలుగో ర్యాంకు సాధించి తన సత్తా చాటారు. బుధవారం తెలంగాణ ఇంటర్ బోర్డు విడుదల చేసిన ఇంటర్ పరీక్ష ఫలితాలలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం చదువుతున్న అనుముల సిద్ధార్థ్ ఎంపీసీ లో 470 మార్కులకు గాను 466 మార్కులు సాధించి తన సత్తాను చాటారు. సిద్ధార్థ చిన్నప్పటినుండి కష్టపడి చదువుతూ ప్రతి తరగతిలోనూ మొదటి స్థానంలో ఉత్తీర్ణత సాధించి విద్యాబుద్ధులు నేర్పించిన ఉపాధ్యాయులకు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకువచ్చాడు. సిద్ధార్థ పదవ తరగతి జమ్మికుంట పట్టణంలోని ఒక పాఠశాలలో చదివి 10 జీపీఏ సాధించారు. సిద్ధార్థ తండ్రి ప్రసాద్ కార్పెంటర్ గా పనిచేస్తూ ఉండగా తల్లి ఒక ప్రైవేట్ పాఠశాలలో ఆయాగా పనిచేస్తూ సిద్ధార్థ ను చదివిస్తున్నారు. గత సంవత్సరం 10 వ తరగతి పరీక్షలో కూడా పది జీ పీ ఏ సాధించి మంచి పేరు తీసుకొచ్చిన సిద్ధార్థ ను పాఠశాల యజమాన్యం అభినందించడమే కాకుండా ఇంటర్మీడియట్ చదువు కొరకు వరంగల్ లోని ఎస్సార్ కళాశాలకు పంపించి ఇంటర్మీడియట్ చదువుకోవడానికి అవకాశం కల్పించారు. చిన్నప్పటినుండి కష్టపడి చదువుపై మక్కువ ఉన్న సిద్ధార్థ ఇంటర్ పరీక్షలోనూ తన సత్తా చాటి ఇటు కుటుంబ సభ్యుల కలను నిజం చేశాడు. ఈ సందర్భంగా సిద్ధార్థ మాట్లాడుతూ మొదటి నుంచి నన్ను వెన్నంటి ఉండి ప్రోత్సహించిన నా తల్లిదండ్రులు న్యూ మిలీనియం స్కూల్ అధ్యాపక బృందానికి జీవితాంతం రుణపడి ఉంటానని వారు నాపై పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని భవిష్యత్తులో కష్టపడి చదివి మరింత ఉన్నత స్థితికి చేరుకుంటానని సిద్ధార్థ తెలిపారు.



## మానవత్వం చాటుకున్న ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి

- ప్రమాదంలో గాయపడ్డ వ్యక్తిని ఆసుపత్రికి తరలింపు

**జమ్మికుంట, ఏప్రిల్ 24 (నినాదం న్యూస్)**



హుజరాబాద్ నియోజకవర్గంలో బుధవారం వివిధ వివాహ కార్యక్రమాలకు హాజరయ్యేందుకు వెళ్తున్న హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ప్రమాదంలో గాయపడ్డ యువకుడ్ని గుర్తించి దగ్గరుండి ఆసుపత్రికి పంపించి మానవత్వం చాటుకున్నారు. వివరాలు ఇలా ఉన్నాయి. నియోజకవర్గంలోని పలు వివాహ కార్యక్రమాల్లో పాల్గొనేందుకు వెళ్తున్న హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఓ వివాహ వేడుకల్లో పాల్గొనేందుకు మఖ్రిపల్లి గూడెం నుంచి కన్నూరుకి వెళ్తుండగా మార్గమధ్యంలో ట్రాక్టర్ ఢీకొని మధు అనే యువకుడు తీవ్రంగా గాయపడటాన్ని గమనించిన ఎమ్మెల్యే తన కాన్వాయ్ ని వెంటనే ఆపారు. హుటాహుటిన సంఘటన స్థలానికి వెళ్లి ప్రమాదంలో గాయపడ్డ మధుని తానే స్వయంగా పట్టుకొని మెరుగైన వైద్యం కోసం ప్రైవేట్ ఆస్పత్రికి తరలించి ఫోన్ చేసి చికిత్స అందించాల్సిందిగా డాక్టర్ని విజ్ఞప్తి చేశారు. అనంతరం బాధిత కుటుంబానికి ధైర్యం చెప్పి మెరుగైన వైద్యం అందించడానికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని చెప్పారు. ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి మానవతా దృక్పథానికి నియోజకవర్గంలోని ప్రజలంతా అభినందనలు తెలిపారు.

## వైభవంగా సత్య సాయిబాబా ఆరాధన మహోత్సవ వేడుకలు

- నిరుపేదలకు బట్టల పంపిణీ
- అనాథ పిల్లలకు నగదు బహుకరణ
- భక్తులకు మహా అన్నదానం

**జమ్మికుంట, ఏప్రిల్ 24 (నినాదం న్యూస్)**
జమ్మికుంట పట్టణంలోని శ్రీ సత్యసాయి బాబా మందిరంలో భగవాన్ శ్రీ సత్య సాయి బాబా 13వ ఆరాధన మహోత్సవాన్ని పురస్కరించుకొని ఆధ్యాత్మిక, సామాజిక సేవా కార్యక్రమాలను ఏర్పాటు చేసుకున్నారు... ఈ కార్యక్రమంలో సత్య సాయి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.. ఈ సందర్భంగా సమితి కన్వీనర్ గన్ను సతీష్ కుమార్ మాట్లాడుతూ సమస్త మానవ జాతికి దైవం యొక్క ఏకత్వమును, మానవత్వము యొక్క సమత్వమును చాటిచెప్పి, సర్వుల హృదయాలలో ఆధ్యాత్మిక జ్యోతిని వెలిగించిన మహిమాన్విత ప్రేమ మూర్తి మన భగవాన్ శ్రీ సత్యసాయి బాబా అని వారు కొనియాడారు..ఆరాధన మహోత్సవం సందర్భంగా భగవాన్ శ్రీ సత్యసాయి సేవా సమితి, జమ్మికుంట ఆధ్వర్యంలో ఉదయం ఓంకారం, సుప్రభాతం,నగర సంకీర్తన, రైల్వే స్టేషన్ వద్ద అల్పాహారం, బస్టాండ్ లో రాగి జావా వితరణ ఏర్పాటు చేశారు. అనంతరం రుద్ర పారాయణం,రుద్రాభిషేకం నిర్వహించారు..మధ్యాహ్నం ఎంపిక చేసిన





నారాయణులకు అమృత కలశాలు, దుస్తుల పంపిణీ చేశారు..అన్నదాన కార్యక్రమము చేసి, కొత్తపల్లి లోని స్పందన అనాథ శరణాలయంలో వారి యొక్క నిర్వహణ ఖర్చుల నిమిత్తం సుమారు 13వేల రూపాయల నగదు అందజేశారు..సాయంత్రం భజన, సాంస్కృతిక కార్యక్రమాలు సంగీత విభావరి నిర్వహించారు.. అనంతరం భజన లో పాల్గొన్న ప్రతి ఒక్కరితో స్వామి వారికి మహా మంగళ హారతి, తీర్థ ప్రసాదం భక్తులకు అందించారు..ఆరాధన మహోత్సవ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని సేవించుకున్నారు.

## బీఎస్పీకి రాజీనామా చేసిన వాసాల రామస్వామి

- నినాదం చెప్పిందే నిజమైంది

**జమ్మికుంట, ఏప్రిల్ 24 (నినాదం న్యూస్)**
జమ్మికుంట మండలం తనుగుల గ్రామపంచాయతీ ఎంపీటీసీ భర్త బహుజన సమాజ్ పార్టీ హుజరాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ వాసాల రామస్వామి బి ఎస్పి పార్టీకి బుధవారం రాజీనామా చేసినట్లు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వాసాల రామస్వామి మాట్లాడుతూ బహుజన సమాజ్ పార్టీ కి రాజీనామా చేస్తున్నానని ఇకపై ఆ పార్టీకి నాకు ఎలాంటి సంబంధం లేదని తన భవిష్యత్ కార్యాచరణ రెండు రోజుల్లో తెలియజేస్తానని ఆయన అన్నారు. నేను ఏ పార్టీలో ఉన్నప్పటికీ నన్ను ఆదరించిన ఆదరిస్తున్న నా గ్రామస్తులకు శిరస్సు వంచి నమస్కరిస్తున్నానని ఆయన అన్నారు. తనతో పాటు బీఎస్పీ వీణవంక ఇల్లంతకుంట జమ్మికుంట మండలాల అధ్యక్షులు మంద శివ శంకర్ మంచాల దిలీప్ గౌడ్ కొంగల కుమార్ యాదవ్ తో పాటు ఇతర మండల కమిటీ సభ్యులందరూ కూడా రాజీనామా చేశారని రామస్వామి తెలిపారు.



**నినాదం చెప్పిందే నేడు నిజమైంది...**

సోమవారం నినాదం దినపత్రికలో వచ్చిన హస్తం గూటికి ఎంపిటిసి దంపతులు వార్త నేడు నిజమైంది. మండలంలోని తనుగుల గ్రామపంచాయతీ ఎంపీటీసీ వాసాల నిరోషా రామస్వామి బీఎస్పీ పార్టీకి రాజీనామా చేసి త్వరలోనే కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు నినాదం దినపత్రిక సోమవారం ఒక వార్త కథనాన్ని రాసింది. నేడు ఆ దంపతులు బీఎస్పీ పార్టీకి రాజీనామా చేసి రెండు రోజుల్లో కాంగ్రెస్ పార్టీలో చేరనున్నట్లు సమాచారం. వారితోపాటు బీఎస్పీ మండల నాయకులు కూడా కాంగ్రెస్ పార్టీలో చేరనున్నారు.

## జమ్మికుంటలో విష్ణు హొటల్ ప్రారంభించిన ఎమ్మెల్యే పాడి



**జమ్మికుంట, ఏప్రిల్ 24 (నినాదం న్యూస్)**
జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని కొండూరి కాంప్లెక్స్‌లో బుధవారం విష్ణు హొటల్ ను హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ విష్ణు టిఫిన్ సెంటర్ ను ప్రారంభించడం సంతోషంగా ఉందని నిర్వాహకులు ప్రజలకు శుభ్రమైన రుచికరమైన వంటకాలను అందించి ప్రజల నుండి మెప్పు పొందాలని ఆయన అన్నారు. అనంతరం మున్సిపల్ చైర్మన్ తక్కల్లపల్లి రాజేశ్వరరావు మాట్లాడుతూ జమ్మికుంట ప్రముఖ వ్యాపార కేంద్రం కాబట్టి ప్రతి రోజు వివిధ గ్రామాల నుండి వేలాదిమంది ప్రజలు జమ్మికుంటకు వస్తారు వారికి అందుబాటులో విష్ణు టిఫిన్ సెంటర్ ఉండడం సంతోషకరమని ప్రజలకు నాణ్యమైన టిఫిన్లు భోజనాలు అందించి అందరి ప్రశంసలు పొందాలని ఆయన సూచించారు. అంతేకాకుండా హొటల్లో మిగిలిపోయిన పదార్థాలను ఇష్టానుసారంగా పడేయకుండా మున్సిపల్ సిబ్బంది వచ్చినప్పుడు వారికి అందించాలని యాజమాన్యానికి సూచించారు. హొటల్ అంటే శుభ్రతకు మారుపేరు గా ఉండాలని పరిశుభ్రత ను మైంటైన్ చేస్తూ ప్రజల మన్ననలను పొందాలని ఆయన సూచించారు. అనంతరం హొటల్లో వారు టిఫిన్ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు ఆకినపల్లి శిరీష మునిపట్ల తిరుపతిరెడ్డి దిలీప్ కౌన్సిలర్లు దెయ్యాల శ్రీనివాస్ గాజుల భాస్కర్ తదితరులు ఉన్నారు.

# ఓటు వేయడం మన బాధ్యత

**జగిత్యాల, ఏప్రిల్ 24 (నినాదం న్యూస్)**
ఓటు వేయడం మనందరి బాధ్యత అని అర్హత గల ప్రతి ఒక్కరూ రానున్న లోక్ సభ ఎన్నికల్లో తమ తమ ఓటు హక్కును స్వేచ్ఛగా, నిర్భయంగా వినియోగించుకోవాలని జిల్లా స్వీప్ అధికారులు కోరారు. జిల్లా కలెక్టర్,జిల్లా ఎన్నికల అధికారిణి షేక్ యాస్మిన్ బాషా ఆదేశాల మేరకు మున్సిపల్ 6వ వార్డులో బుధవారం స్వీప్ ఆధ్వర్యంలో జిల్లా మహిళా సంక్షేమశాఖ సహకారంతో ట్రాన్స్ జెండర్ లతో ఓటరు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా సంక్షేమశాఖ అధికారిణి వాణిశ్రీ, స్వీప్ అధికారులు ఎస్ సి కార్పొరేషన్ ఈ.డి.కె.లక్ష్మినారాయణ, జిల్లా మైనారిటీ సంక్షేమశాఖ అధికారి చిత్రు, స్వీప్ జిల్లా కమిటీ సభ్యుడు శ్రీనివాస్ తో పాటు అంగన్ వాడి ఉద్యోగులు, బిఎల్వోలు, ఉమెన్ ఎంపవర్ మెంట్ ఉద్యోగులు, జిల్లా ఎన్నికల ఐకాన్, ట్రాన్స్ జెండర్ నిహారిక, ట్రాన్స్ జెండర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వార్డులో ఒక ర్యాలీ నిర్వహించిన అనంతరం వారు మాట్లాడుతూ మే 13న జరగనున్న లోక్ సభ ఎన్నికల్లో అర్హత గల ప్రతి ఒక్కరు నిర్భయంగా తమ ఓటు హక్కును




వినియోగించుకోవాలని కోరారు.ఏదైనా సమస్యలు ఉన్నట్లయితే వెంటనే సివిజిల్ యాప్, ఓటర్ హెల్ప్ లైన్ యాప్ లను ను వినియోగించుకోవచ్చని అన్నారు.అంతకుముందు సమావేశంలో ట్రాన్స్ జెండర్లు తమ జీవనోపాధి, వారు ఎదుర్కొంటున్న సమస్యలపై జిల్లా అధికార యంత్రాంగం దృష్టి పెట్టి పరిష్కరించి, తమకు ఉపాధి కల్పించాలన్నారు.

## విద్యావంతుడిని ఎంపీగా గెలిపించాలి

**కరీంనగర్, ఏప్రిల్ 25 (నినాదం న్యూస్)**
విద్యావంతుడు.ప్రజా సమస్యలపై కొట్లాడే దమ్మున్న నాయకుడు. ఆపదలో అండగా కొండంత ధైర్యం చెప్పే మనసున్న నాయకుడు బోయినపల్లి వినోదన్న ను కరీంనగర్ ఎంపీగా గెలిపించాలని బీఆర్ఎస్ విద్యార్థి ఉద్యమ నాయకులు లిఏనుగు రవిందర్ రెడ్డి, జక్కుల నాగరాజు యాదవ్, భూక్య తిరుపతి నాయక్, కేంసారం తిరుపతి, సుదగోని శ్రీనాథ్ గౌడ్ లు అన్నారు.బీఆర్ఎస్ కరీంనగర్ ఎంపీ అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్ తరపున జిల్లా కలెక్టర్ ఫమేల సత్పతి కి నామినేషన్ పత్రాలను అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, బండి సంజయ్ కేవలం మతరాజకీ యాలు చేస్తుంటారని అభివృద్ధి పై బండి సంజయ్ కి అసలు సోయి లేదన్నారు. విద్యార్థులు, యువత మేల్కొని పార్లమెంట్ లో ప్రశ్నించే గొంతుకయినటువంటి బోయినపల్లి వినోదన్ననే భారీ మెజారిటీతో గెలిపించాలన్నారు.కరీంనగర్ కు బోయినపల్లి ఏంపి ఉన్న సమయంలో వెయ్యి కోట్లతో స్మార్ట్ సిటీ తీసుకొచ్చి హైదరాబాద్ మహానగరంతో పోటీ




పడే విధంగా అభివృద్ధి చేశాడని అన్నారు. కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్ధి పై విజన్ కలిగిన వ్యక్తి వినోదన్న మాత్రమేనన్నారు. బండి సంజయ్ ఐదేళ్ల పదవికాలంలో ఒక్క బడి తేలేదు కనీసం ఒక్క గుడికి నయాపైసా నిధులు తేలేదని అన్నారు. ఈసారి పార్లమెంట్ ఎన్నికల్లో బోయినపల్లి వినోదన్ననే కావాలి వినోదన్న వస్తేనే అభివృద్ధి జరుగుతుంది బడుగు, బలహీన, నిరుపేద వర్గాల ప్రజలకు వినోదన్న అండగా ఉంటారని. పేర్కొన్నారు.

## పేద ప్రజల రక్తం తాగుతున్న ప్రైవేటు ఆసుపత్రి యజమాన్యం




**జమ్మికుంట, ఏప్రిల్ 24 (నినాదం న్యూస్)**
జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని మమత హాస్పిటల్ లో వైద్య సేవల కొరకు వచ్చే నిరుపేద రోగుల రక్తం తాగుతూ ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారని బాధితులు తెలిపారు. జమ్మికుంట పట్టణ గ్రామీణ ప్రాంత నిరుపేద రోగులు ఆసుపత్రికి రాగానే టెస్టుల పేరుతో వేలకు వేలు దోచుకుంటున్నారు. ప్రాణాల మీద ఆశతో ప్రభుత్వ ఆసుపత్రిలో సౌకర్యాలు ఉంటాయో లేవో ప్రాణం కంటే ఏమి ఎక్కువ అని అప్పు చేసి ప్రైవేటు ఆసుపత్రులను ఆశ్రయిస్తే నిరుపేద రోగుల రక్తాన్ని టెస్టుల కొరకు తీసుకొని నిర్లక్ష్యం గా వ్యవహరించి శాంపిల్స్ మిస్ అయ్యాయని ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారని జమ్మికుంటకు చెందిన బాధితులు మీడియాతో తెలిపారు. పట్టణానికి చెందిన ఒక మహిళ థైరాయిడ్ టెస్ట్ కోసం రక్త నమూనా ఇవ్వగా, 20 రోజులు మండుటెండలో ఆస్పత్రి చుట్టూ తిప్పుకొని, చావు కబురు చల్లగా చెప్పినట్టు శాంపిల్ పోయింది మళ్లీ రక్తం ఇవ్వండి అని మమతా హాస్పిటల్ సిబ్బంది నిర్లక్ష్యపు సమాధానం చెబుతున్నారని ఆ మహిళ తెలిపింది. సదరు రోగి రిపోర్టు అందకపోవడంతో సరైన చికిత్స అందక మరింత అనారోగ్యానికి గురైనట్లు ఆ మహిళ ఆవేదన వ్యక్తం చేసింది. రోగుల పట్ల ఇంత నిర్లక్ష్య వైఖరితో వ్యవహరిస్తున్న మమత హాస్పిటల్ యజమాన్యంపై జిల్లా కలెక్టర్, జిల్లా వైద్యాధికారి చర్యలు తీసుకోవాలని,రాష్ట్ర వైద్య ఆరోగ్య పరిషత్ కు కూడా ఫిర్యాదు చేయనున్నట్లు బాధితులు తెలిపారు.

# ఇంటర్ ఫలితాల్లో విజయ దుందుభి మోగించిన కాకతీయ విద్యార్థులు

- పరీక్ష ఏదైనా విజేత కాకతీయనే..
- బైపీసీ విభాగంలో రాష్ట్రస్థాయిలో రెండవ ర్యాంకులు
- సాధారణ విద్యార్థుల తో అసాధారణ ఫలితాలు
- విద్యార్థుల ను అభినందించిన కాకతీయ విద్యాసంస్థల అధినేత

**జమ్మికుంట, ఏప్రిల్ 24 (నినాదం న్యూస్)**
బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ బుధవారం విడుదల చేసిన ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాలలో కాకతీయ జూనియర్ కళాశాల విద్యార్థులు విజయ దుందుభి మోగించినట్లు కాకతీయ విద్యాసంస్థల చైర్మన్ అవిర్నేని సుధాకర్ రావు పేర్కొన్నారు...ఈ మేరకు జమ్మికుంట పట్టణంలో కాకతీయ కలశాలలో ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో విద్యార్థులను అభినందించారు. కళాశాలలో ప్రతిరోజు ప్రణాళికతో దిశానిర్దేశం చేయడం వలన, విద్యార్థుల నిరంతర సాధన వల్లే ఈ ఫలితాలు సాధ్యమయ్యాయని పేర్కొన్నారు.. కాకతీయ కళాశాలలో తక్కువ ఫీజులు విద్యార్థుల కు ఎక్కువ మార్కులు అని తెలిపారు.. ఇంటర్ లో ప్రతి విద్యార్థి పై ప్రత్యేక శ్రద్ధ వహించి సాధారణ విద్యార్థులను సైతం కార్పొరేట్ విద్యా సంసలకు దీటుగా మార్కులు సాధించి మండల కేంద్రంలో రాష్ట్రస్థాయి మార్కులు సాధించడం పట్ల విద్యార్థులను అధ్యాపకులను అభినందించారు.. అనంతరం అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు స్వీట్ల పంపిణీ చేసి పుష్పగుచ్చం అందించారు.. భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని విద్యార్థుల ను ఆశీర్వదించారు.. ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్ష ఫలితాలలో బైపిసి విభాగం నుండి సామ్రీన్ ముస్కాన్ 440 మార్కులకు గాను 437 మార్కులు సాధించి రాష్ట్రస్థాయిలో రెండవ ర్యాంక్ ని సాధించడం తో విద్యార్థినిని ప్రత్యేకంగా అభినందించారు.. ఎంపీసీ విభాగం లో ఆఫ్రిన్ సుల్తానా 470 మార్కుల గాను 465 మార్కులతో మండల్ ఫస్ట్ గా నిలిచిందని , సీఈసీ విభాగంలో సిరి చందన 500 మార్కులకు 484 మార్కులు సాధించి హుజురాబాద్ డివిజన్ స్థాయిలో మొదటి స్థానం సాధించారని తెలిపారు..





ద్వితీయ సంవత్సరం ఎంపీసీ విభాగంలో శ్రీ వాణిదేవి 1000 మార్కులకు గాను 984 మార్కులు, బైపిసి విభాగంలో జైనాబ్ ఆఫ్రిన్ 1000 మార్కులకు గాను 989 మార్కులు, సీఈసీ విభాగంలో కోమల 1000 మార్కులకు గాను 947 మార్కులు సాధించి అత్యుత్తమ ప్రతిభ కనబరిచారని విద్యార్థులను అభినందించారు.

# ఎనర్జీ డ్రింక్ మంచిదేనా..?

పిల్లలు పుట్టాక వారి ఎదుగుదల కోసం పేరెంట్స్ ఎన్నో రకాలుగా ఆలోచిస్తారు. ఫుడ్స్‌లో అనేక చేంజెస్ చేస్తారు. ఇందులో భాగంగా, ప్రతీ తల్లి తమ పిల్లలకి పాలలో ఎనర్జీ డ్రింక్ కలిపి ఇస్తారు. ఇక ఆయా పాడర్స్ కూడా పిల్లలకి ఇష్టమయ్యేలా వాటిని తియ్యగా, రకరకాల ఫ్లేవర్స్‌లో తయారు చేస్తున్నారు.




ఎనర్జీ డ్రింక్ పాడర్... ఈ ఎనర్జీ డ్రింక్ పాడర్స్‌లో ఎక్కువగా ప్రోటీన్ కార్బోహైడ్రేట్స్, ఉంటాయి. అంతేకంటే ఎక్కువగా చక్కెర కూడా ఉంటుంది. అయితే, వీటిని పిల్లలకి ఎక్కువగా ఇవ్వడం అంత మంచిది కాదు. దీని వల్ల పిల్లల్లోనూ డయాబెటిస్ వచ్చే ప్రమాదం ఉంది.




**పంచదార...** ఈ ఎనర్జీ డ్రింక్స్‌లో పోషకాలు ఉన్నప్పటికీ, ఇందులో ఎక్కువగా రుచికోసం స్వీటెనర్స్, తీపి ఉంటుంది. ఇవి మనకి మేలు చేయడం కంటే ఎక్కవగా నష్టాన్నే మిగిలుస్తాయి. నిజానికీ ఎనర్జీ డ్రింక్‌తో లభించే పోషకాలన్నీ సహజ ఆహార పదార్థాలతో లభిస్తాయి.

**ఆహారం...** ఎనర్జీ డ్రింక్స్‌లోని పోషకాలు శక్తిని అందిస్తాయి. అదే సమయంలో బిడ్డకు కావాల్సిన ప్రోటీన్స్, శక్తి, కార్బోహైడ్రేట్స్ కావాలంటే సహజంగా ఆహారం ద్వారా తీసుకుంటే మంచిది . ఇందుకోసం కూరగాయలు, పండ్లు, నట్స్, హెూల్ గ్రెయిన్స్ ఇస్తే మంచిది.



**పెద్దవారికి...** మరి పెద్దవారు ఈ డ్రింక్‌ని తీసుకోవచ్చా అంటే అది కూడా మంచిది కాదు అంటున్నారు నిపుణులు. వీటిని అప్పుడప్పుడు తాగితే మంచిదే. కానీ, రెగ్యులర్‌గా తీసుకుంటే మనం అడిక్ట్ అయిపోయినట్లే. ఆ డ్రింక్ లేకుండా ఉండాలంటే కష్టమవుతుంది. దీనిని అధిగమించేందుకు పాలలో తియ్యగా ఉండేందుకు తేనె, బెల్లం పొడి వంటివి కలిపి తీసుకోవచ్చు. వీటిని కూడా తక్కువ పరిమాణంలోనే కలపాలి.



# సోంపుతో రక్తం శుద్ధి

**పాలు, సోంపు రెండు కూడా విడివిడిగా ఎన్నో ప్రయోజనాలు కలిగి ఉంటాయి. ఇందులో విటమిన్స్, ఖనిజాల వంటి గుణాలు ఉన్నాయి. ఈ రెండింటి కలయిక అద్భుత లాభాలను అందిస్తుంది.**




**ఎలా తయారు చేయాలి..** గిన్నెలో పాలు, అరచెంచా సోంపు వేయాలి. దీనిని కనీసం 5 నిమిషాలు మరిగించాలి. మీకు అవసరమనుకుంటే తేనె, బెల్లం వేయండి. దీనిని అలానే తాగొచ్చు. లేద వడపోసి తాగొచ్చు.



**జీర్ణ సమస్యలు..** ఇది గ్యాస్ట్రిక్ ఎంజైమ్స్ ఉత్పత్తి పెరుగుతుంది. దీని ద్వారా జీర్ణ సమస్యలు దూరమవుతాయి. జీర్ణ వ్యవస్థ మెరుగ్గా పనిచేస్తుంది. రెగ్యులర్‌గా తాగితే లాభం ఉంటుంది.


**రక్తహీనత...** ఐరన్, పొటాషియంలు ఎక్కువగా ఉన్న ఈ పాలని తీసుకుంటే బాడీకి కావాల్సిన ఐరన్ అందుతుంది. బ్లడ్‌లో షుగర్ లెవల్స్‌ని బ్యాలెన్స్ చేసి రక్తహీనతని దూరం చేస్తుంది.





**సమస్యల పరిష్కారానికి...** యాంటీ ఆక్సిడెంట్స్ ఎక్కువగా ఉన్న ఈ పాలను తాగితే క్యాన్సర్, అధికబరువు, గుండె సమస్యలు,షుగర్ వంటి అనేక సమస్యల్ని కంట్రోల్ చేస్తాయి. దీంతో పాటు, ఈ పాలలో ఫైటో న్యూట్రియెంట్స్ ఉంటాయి. ఇవి శ్వాసకోశ వ్యాధులకు వ్యతిరేకంగా పోరాడతాయి.

**గుండె ఆరోగ్యానికి...** ఈ పాలలో కాల్షియం, పొటాషియం, ఫైబర్, మెగ్నీషియంలు ఉన్నాయి. ఇవి గుండె ఆరోగ్యాన్ని కాపాడే కొలెస్ట్రాల్‌ని బ్యాలెన్స్




చేయడంలో హెల్ప్ చేస్తుంది. కాబట్టి, ఈ పాలను హ్యాపీగా తీసుకోవడం మంచిది.

**కంటి సమస్యలు...** కంటి సంబంధిత సమస్యలు ఉన్న వారు ఓ గ్లాసు సోంపు పాలని తీసుకోవాలి. దీని వల్ల ఇది పొర ఏర్పడకుండా చేస్తుంది.

**చర్మ ఆరోగ్యానికి...** అంతేకాదు.. ఈ పాలు తాగితే రక్తం శుద్ధి అవుతుంది. దీంతో మొటిమలు తగ్గుతాయి. ఇందులోని యాంటీ బ్యాక్టీరియల్ గుణాలు అందుకోసం హెల్ప్ చేస్తాయి.

**గమనిక:** ఆరోగ్య నిపుణులు, అధ్యయనాల ప్రకారం ఈ వివరాలను అందించాం. ఈ కథనం కేవలం మీ అవగాహన కోసమే. ఇవి పాటించడం వల్ల ఫలితాలు అనేవి వ్యక్తిగతం మాత్రమే. వీటిని పాటించే ముందు డైటీషియన్‌ని సంప్రదించడమే ఉత్తమ మార్గం. గమనించగలరు.

## అవని



### మధుమేహులు ఈ పండ్లు తీసుకుంటే

# ఆరోగ్యానికి మేలు


ప్రపంచవ్యాప్తంగా కోట్లాది మందిని మధుమేహం బాధిస్తోంది. అనారోగ్యకర జీవనశైలి, వంశపారం పర్యంగా ఇలా కారణమేదైనా మధుమేహం ఎందరినో వెంటాడుతోంది. మధుమేహం బారిన పడితే దీన్ని రివర్స్ చేయలేకున్నా సరైన నిర్ణయాలు, ఆరోగ్యం, వ్యాయామం ద్వారా అదుపులో ఉంచుకోవచ్చు. మధుమేహ నియంత్రణలో ఆహారం కీలక పాత్ర పోషిస్తుందని వైద్యులు చెబుతుంటారు. మన ఆహారంలో ఏం చేర్చుకోవాలి, వేటికి దూరంగా ఉండాలనే దానిపై మధుమేహులకు పూర్తి అవగాహన ఉండాలని వైద్య నిపుణులు చెబుతున్నారు. ఇక ప్రతిరోజూ ఓ యాపిల్ తింటే వైద్యుడికి దూరంగా ఉండవచ్చనే నానుడి మధుమేహం విషయంలోనూ సరైనదే అంటారు వైద్య నిపుణులు. యాపిల్‌లో ఫైబర్ అధికంగా ఉండటంతో ఇది మధుమేహంతో బాధపడేవారికి మేలు చేస్తుంది. యాపిల్ తీసుకోవడంతో శరీరంలో తక్షణమే బ్లడ్ షుగర్ లెవెల్స్ పెరగవు. అయితే మితంగా తీసుకుంటే దీని సత్ఫలితాలు పొందవచ్చు. ఇక యాపిల్‌తో పాటు తక్కువ గ్లైసెమిక్ ఇండెక్స్ కలిగిన జామ పండ్లను తీసుకోవచ్చు. తొక్క తీసి జామ పండ్లను తీసుకుంటే మెరుగైన ఫలితాలు వస్తాయని నిపుణులు సూచిస్తున్నారు. యాపిల్, జామతో పాటు మధుమేహులు ఆరెంజ్, కివీ పండ్లను తీసుకోవచ్చు. మరోవైపు మధుమేహంతో బాధపడేవారు మామిడి, లిచి, ద్రాక్ష, అరటి పండ్లకు దూరంగా ఉండాలని వైద్య నిపుణులు పేర్కొంటున్నారు.



## మార్కెట్

### నాలుగో రోజు లాభాల్లో

# స్టాక్ మార్కెట్లు...



దేశీయ స్టాక్ మార్కెట్లు వరుసగా నాలుగో రోజు లాభాల్లో ముగిశాయి. అంతర్జాతీయ మార్కెట్లలో సానుకూల సంకేతాలు దేశీయ మార్కెట్లకు ఊతమిస్తున్నాయి. దీంతో మార్కెట్లు పరుగులు తీస్తున్నాయి. కిత్రం సెషన్‌తో పోలిస్తే సెన్సెక్స్ 73,957.57 పాయింట్ల వద్ద లాభంతో మొదలైంది. ఆ తర్వాత కొద్దిసేపటి సెన్సెక్స్ 74వేల పాయింట్ల ఎగువన ట్రేడయ్యింది. చివరి సెషన్‌లో మదుపరులు లాభాల స్వీకరణకు దిగడంతో స్వల్పంగా పతనమైంది. ఆ తర్వాతో కోలుకుంది. ఇంట్రాడేలో 73,788.61 పాయింట్ల కనిష్ఠాన్ని నమోదు చేసిన సెన్సెక్స్.. 74,121.61 పాయింట్ల గరిష్ఠాన్ని తాకింది. చివరకు 114.48 పాయింట్ల లాభంతో 73,852.94 వద్ద స్థిరపడింది. నిఫ్టీ సైతం 34.40 పాయింట్లు పెరిగి 22,402.40 వద్ద ముగిసింది. సెన్సెక్స్‌లో జేఎస్‌డబ్ల్యూ స్టీల్, టాటా స్టీల్, పవర్ గ్రిడ్, కోటక్ మహీంద్రా బ్యాంక్, అల్ట్రాటెక్ సిమెంట్, ఎన్‌టీపీసీ, ఎల్‌అండ్‌టీ, బజాజ్ ఫైనాన్స్, యాక్సిస్ బ్యాంక్, బజాజ్ ఫిన్సర్వ్ లాభపడ్డాయి. టీసీఎస్, టెక్ మహీంద్రా, మారుతీ, రిలయన్స్ ఇండస్ట్రీస్, టైటాన్, ఇన్ఫోసిస్, హెచ్‌సీఎల్ టెక్, ఎంఅండ్‌ఎం నష్టాల్లో ముగిశాయి.

# శ్రీచైతన్య సూపర్ ఇంటర్ ఫలితాల్లో టాపర్

**హైదరాబాద్ ఏప్రిల్ 24(నినాదం న్యూస్):**తెలంగాణ ఇంటర్ ఫలితాల్లో ఎంపీసీ, బైపీసీ గ్రూప్ లలో శ్రీచైతన్య విద్యార్థులు టాప్ మార్కులు సాధించారు. బుధవారం విడుదలైన ఇంటర్మీడియేట్ 2024 ఫలితాల్లో జూనియర్ ఇంటర్ ఎంపీసీ, బైపీసీ గ్రూప్ లు, సీనియర్ ఇంటర్ ఎంపీసీ, బైపీసీ గ్రూపుల్లో స్టేట్ ఫస్ట్ మార్క్ లను శ్రీచైతన్య విద్యార్థులు సాధించారు. జూనియర్ ఇంటర్ ఎంపీసీ స్టేట్ ఫస్ట్ మార్క్468, బైపీసీ స్టేట్ ఫస్ట్ మార్క్ 438, సీనియర్ ఇంటర్ ఎంపీసీ స్టేట్ ఫస్ట్ మార్క్ 993, బైపీసీ లో స్టేట్ ఫస్ట్ మార్క్ 994 లను సాధించుకున్నారు. జూనియర్ ఇంటర్ ఎంపీసీ లో 470 మార్కులకు గాను స్టేట్ ఫస్ట్ మార్క్ 468 తో 26 మంది, 467 ఆపైన 422 మంది ఉత్తీర్ణత సాధించారు. అంతేకాక 466 మార్కులు ఆపైన 1100 మంది, 460 మార్కులు ఆపైన 3822 మంది సాధించారు. జూనియర్ ఇంటర్ బైపీసీలో 440 మార్కులకు గాను స్టేట్ ఫస్ట్ మార్క్ 438 తో 19 మంది, 437 తో 162 మంది ఉత్తీర్ణత సాధించారు. 436 5 404, 435, 631, 430, 5 1624 సీనియర్ ఇంటర్ ఎంపీసీ లో లో 1000 మార్కులకు గాను స్టేట్ ఫస్ట్ మార్క్ 993 తో 5 మంది, బైపీసీ లో స్టేట్ ఫస్ట్ మార్క్ 994తో పాటు, 990 మార్కులు ఆపైన 83 మంది, 985 మార్కులు ఆపైన 603 మంది, 980 మార్కులు ఆపైన 1566 మంది, 900 మార్కులు ఆపైన 16431 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. ఇప్పటికే ఎన్టీఏ విడుదల చేసిన కీ ప్రకారం జేఈఈ మెయిన్ 2024 లో 300 కి 300 మార్కులు సాధించిన నలుగురు విద్యార్థులు ఆంధ్ర ప్రదేశ్, తెలంగాణ లో నుండి శ్రీచైతన్య విద్యార్థులు కావడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ.. రేపటి అడ్వాన్స్ నీట్ లలోనూ నంబర్ వన్ ర్యాంకులు సాధిస్తారని సదరు విద్యాసంస్థల అకడమిక్ డైరెక్టర్ సుష్మ శ్రీ ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... శ్రీచైతన్య సృష్టించిన పటిష్ఠమైన ప్రోగ్రాములు, సరైన ప్రణాళిక, అగ్రశ్రేణి ఆధ్యాపకుల శిక్షణతో తమ శ్రీ చైతన్య విద్యార్థులు ఇంటర్మీడియేట్ లో సబ్జెక్ట్స్ పై కాన్సెప్చువల్ గా పట్టు సాధించడంతో రేపు రాబోయే జేఈఈ మెయిన్, అడ్వాన్స్, నీట్ లలో అత్యధిక ర్యాంకులు తమ విద్యార్థులు సాధిస్తారనే నమ్మకం ఏర్పడిందని తెలిపారు. గత సంవత్సరం జేఈఈ మెయిన్, అడ్వాన్స్ మరియు నీట్ జాతీయ స్థాయి పోటీ పరీక్షల్లో నంబర్ వన్ హ్యాట్రిక్ ర్యాంకు లతో శ్రీచైతన్య రికార్డ్ బ్రేక్ చేసి తమ విద్యార్థులు సత్తా చాటారని ఈ సందర్భంగా ఆమె గుర్తుచేశారు. అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను, తమ విద్యాసంస్థపై నమ్మకం ఉంచిన తల్లిదండ్రులను, దోహదపడిన ఆధ్యాపక, అధ్యాపకేతర బృందాన్ని, శ్రీచైతన్య విద్యాసంస్థల అకడమిక్ డైరెక్టర్ సుష్మ శ్రీ బొప్పన ఈ సందర్భంగా అభినందించారు.

# కొటక్ మహీంద్రా బ్యాంక్‌కు ఆర్‌బీఐ.. షాక్

### ఆన్‌లైన్, మొబైల్ బ్యాకింగ్ మార్గాల ద్వారా కొత్త కస్టమర్లను చేర్చుకోవడంపై ఆంక్షలు - క్రెడిట్‌కార్డుల జారీని తక్షణం నిలిపివేయాలనిఆదేశం..!

కొటక్ మహీంద్రా బ్యాంకుకు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బుధవారం షాక్ ఇచ్చింది. ఆన్‌లైన్, మొబైల్ బ్యాకింగ్ మార్గాల ద్వారా కొత్త కస్టమర్లను చేర్చుకోవడంపై ఆంక్షలు విధించింది. అదే సమయంలో క్రెడిట్ కార్డుల జారీని తక్షణం నిలిపివేయాలని ఆదేశించింది. ప్రస్తుతం ఉన్న క్రెడిట్‌కార్డులతో పాటు ఖాతాదారులకు సేవలు యథావిధిగా కొనసాగించవచ్చని ఆర్‌బీఐ చెప్పింది. కొటక్ మహీంద్రా బ్యాంక్ ఐటీ రిస్క్ మేనేజ్‌మెంట్, ఇన్ఫర్మేషన్ సెక్యూరిటీ అడ్మినిస్ట్రేషన్‌లో లోపాలను గుర్తించిన తర్వాత చర్యలు చేపట్టినట్లు ఆర్‌బీఐ పేర్కొంది. 2022-23 ఆర్థిక సంవత్సరంలో ఐటీ ఆడిట్‌లో గుర్తించిన లోపాల ఆధారంగా చర్యలు తీసుకున్నట్లు ఆర్‌బీఐ ఒక ప్రకటనలో పేర్కొంది. ఆయా లోపాలు, సమస్యలను పరిష్కరించడంలో బ్యాంక్ విఫలమైందని ఆర్‌బీఐ పేర్కొంది. బ్యాంక్ ఐటీ ఇన్వెంటరీ మేనేజ్‌మెంట్, ప్యాచ్ అండ్ ఛేంజ్ మేనేజ్‌మెంట్, యూజర్ యాక్సెస్ మేనేజ్‌మెంట్, వెండర్ రిస్క్ మేనేజ్‌మెంట్, డేటా సెక్యూరిటీ, డేటా లీక్‌లను ప్రివెన్షన్‌లో స్ట్రాటజీ లోపభూయిష్టంగా ఉందని ఆర్‌బీఐ ప్రకటనలో పేర్కొంది. బ్యాంకు ఐటీ రిస్క్, ఇన్ఫర్మేషన్ సెక్యూరిటీ గవర్నె న్స్ విషయంలో రెండు సంవత్సరాలు మార్గదర్శకాలు పాటించలేదని తెలిపింది. ఈ క్రమంలో బ్యాంకుపై చర్యలు తీసుకుంటున్నట్లు ఆర్‌బీఐ




పేర్కొంది. ఇకపై బ్యాంకు ఆన్‌లైన్, మొబైల్ బ్యాంకింగ్ ఛానెల్స్ ద్వారా కొత్త కస్టమర్లను చేర్చుకోవడంతో పాటు కొత్త క్రెడిట్ కార్డులను జారీ చేయడం నిలిపివేయాలని ఆదేశించినట్లు పేర్కొంది. అయితే, ప్రస్తుతం ఉన్న క్రెడిట్ కార్డు వినియోగదారులతో పాటు ఇతర వినియోగదారులకు గతంలో మాదిరిగానే సేవలు అందించవచ్చని ఆర్‌బీఐ ప్రకటనలో స్పష్టం చేసింది.

# మహిళలూ ఇది మీకోసమే..

9 టూ 6 జాబ్స్‌పై ఇప్పుడు చాలామంది విసిగిపో యారా.? వర్క్ ప్రెజర్, ఒత్తిడి తదితర కారణాల వల్ల సొంతంగా ఏదైనా స్టార్టప్ లేదా ఇంట్లో నుంచే కాలు కదపకుండా చిన్నపాటి వ్యాపారం ఏదైనా మొదలుపెట్టాలని అనుకుంటున్నారు. ఇక ఇప్పుడు వేసవికాలం నడుస్తోంది కాబట్టి.. ఓ వ్యాపారం మంచి లాభసాటిగా సాగుతుంది. తక్కువ పెట్టుబడితో.. ఈ బిజినెస్ స్టార్ట్ చేస్తే.. మాంచి లాభాలు ఆర్జించవచ్చు. ప్రస్తుతం బిజీబిజీగా మారిన జీవనశైలికి అనుగుణంగా చాలామంది ఇన్‌స్టాంట్ పచ్చళ్ల వైపే మొగ్గు చూపుతున్నారు. ఈ పచ్చళ్ల వ్యాపారానికి సమ్మర్ చాలా బెస్ట్ ఆప్షన్. మామిడికాయలకు ఇది బెస్ట్ సీజన్.. ఇక వాటితో తయారయ్యే పలు రకాల పచ్చళ్లు.. ఇప్పుడు మంచి లాభాలు తెచ్చిపెడతాయి. అరకేజీ రూ. 500 నుంచి కేజీ రూ. వెయ్యి వరకు వీటిని అమ్మవచ్చు. అలాగే ఇడ్లీ కారం, కారంపొడి, కూర పొడి లాంటివి.. అటు నాన్ వెజ్ పచ్చళ్లకు ఇప్పుడు గిరాకీ ఎక్కువ. ప్రస్తుతం చికెన్ పచ్చడిని అరకేజీ రూ. 800కి అమ్ముతుంటే.. మటన్ పచ్చడి అరకేజీ దాదాపుగా రూ. 1200 పలుకుతోంది. అటు చేపల పచ్చడి రూ. 700, రొయ్యల పచ్చడి రూ. 1800 వరకు అరకేజీ అమ్ముతున్నారు. క్వాలిటీ, క్వాంటిటీ మనం ఎప్పుడూ సరిగ్గా మైంటైన్ చేస్తూ.. ఈ పచ్చళ్ల బిజినెస్ ద్వారా మంచి లాభాలు తెచ్చుకోవచ్చు. మీ ఇంటి దగ్గరలోని హెూల్‌సేల్ షాపుల్లో మంచి ధరకు ఈ పచ్చళ్లను అమ్మవచ్చు. అలాగే మీకు ప్రతీ నెలా ముడిసరుకుకు అయ్యే ఖర్చు తీయగా.. దాదాపు నెలకు రూ. 50 నుంచి 65 వేల వరకు సంపాదించవచ్చు అని అంచనా..! ఈ బిజినెస్ స్టార్ట్ చేసేందుకు మొదటిగా రూ. 10 వేలు పెట్టుబడి పెడితే చాలు.. లేట్ ఎందుకు ఓసారి మీరూ ప్రయత్నించండి. ఈ బిజినెస్ మరీ ముఖ్యంగా మహిళలకు బెస్ట్ ఆప్షన్‌గా నిలుస్తుంది.

# సబ్ రిజిస్టర్ కార్యాలయంలో అక్రమ మార్గంలో అడ్డగోలు రిజిస్ట్రేషన్లు




**మంచిర్యాల్ టౌన్, ఏప్రిల్ 24 (నినాదం న్యూస్)**
మంచిర్యాల నియోజకవర్గంలో స్థానిక మంచిర్యాల పట్టణంలో మంచిర్యాల సబ్ రిజిస్టర్ ఆఫీస్ నెలకొంది. అక్రమ దారుల్లో అడ్డగోలు లంచం తీసుకోవడంలోనూ ముందు స్థానంలో ఉంది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా టి ఎస్ బి పాస్ మున్సిపల్ చట్టాన్ని తీసుకొచ్చింది. అలాగే రెవెన్యూ చట్టం 2020ధరణి పోర్టల్ ఆర్ఓఆర్ చట్టాన్ని తీసుకొచ్చింది. ఈ చట్టాల వలన వ్యవసాయ భూములు స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్ చేయడానికి తాసిల్దార్లకు బాధ్యతలు అప్పగించింది. అలాగే ఇళ్ల స్థలాలను ప్లాట్లను రిజిస్ట్రేషన్ చేయడానికి సబ్ రిజిస్టర్ కి అధికారాలు బాధ్యతలు కట్టబెట్టింది. కానీ మంచిర్యాల సబ్ రిజిస్టర్ ఆఫీస్ లో స్థానిక మున్సిపాలిటీ నుండి లేఔట్ పర్మిషన్లు తీసుకోకుండా కొంతమంది బడా రియల్ స్టేట్ వ్యాపారులు భూములను రిజిస్ట్రేషన్ చేయించుకోవడం జరుగుతుంది. భూములకు నాలా కన్వర్జేషన్ చేయించి సబ్ రిజిస్టర్ ఇంత దాదాపుగా 30 నుండి 50 వేల వరకు ముట్ట చెబుతున్నారు. అది ఉన్నతాధికారులకు సైతం ఇందులో వాటా ఉండడం గమనార్హం. హాజీపూర్ మండలం వేంపల్లి గ్రామంలో సర్వేనెంబర్ 23 లో ఎస్ బి ఆర్ కాలనీ నిర్మించాడు. బడా రియల్ ఎస్టేట్ వ్యాపారి అతను ఎలాంటి మున్సిపాలిటీ నుండి గాని గ్రామపంచాయతీ ఆఫీస్ నుండి గాని లేఔట్ పర్మిషన్ కోసం దరఖాస్తు చేసుకోకుండా అధికారులకు లంచాలు మూట చెప్పుతో రిజిస్ట్రేషన్లు చేయించి ప్రజలను నమ్మించి మోసగిస్తూ వ్యాపారం చేస్తున్నాడు. ఆరు ఎకరాల భూమిలో ప్లాట్లు చేసి నాలా కన్వెన్షన్స్ తో రిజిస్ట్రేషన్లు చేయించి బ్యాంకుల్లో సైతం రుణాలు మంజూరు చేయించి ప్రజలను మభ్యపెట్టి మోసపూరిత మాటలతో కొనుగోలు చేయిస్తున్నాడు. స్థానిక పాత మంచిర్యాల పట్టణంలో సర్వేనెంబర్ 37 లో మాజీ కౌన్సిలర్ కి దాదాపుగా మూడు ఎకరాల వ్యవసాయ భూమి కలదు. అతను మరో బడా రియల్ ఎస్టేట్ వ్యాపారి టిఆర్ఎస్ ప్రభుత్వంలో చక్రం తిప్పిన నాయకుడు అతని బంధువులకి అతని కుటుంబ సభ్యులకు కలిపి నాన్ లేఔట్ వెంచర్ చేయించి దాదాపు 30 ఫ్లాట్లను అమాయక ప్రజలకు మాయమాటలు చెప్పి అమ్మి వేశారు. లేఅవుట్ పర్మిషన్ల ద్వారా ప్రభుత్వానికి ఖజానాకు రావలసిన సొమ్మును అక్రమార్గాల్లో అధికారులు వారి జేబులు నింపుకుంటున్నారు. సంబంధిత రిజిస్ట్రేషన్ల శాఖ ముఖ్య అధికారులు సైతం పట్టించుకోకుండా నిద్రపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు కళ్ళు తెరిచి కార్యాలయంలోని సబ్ రిజిస్టర్ పై ఇతర అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆర్థిక నిపుణులు డిమాండ్ చేస్తున్నారు.

## పారిశుద్ధ్యం నిర్వహణలో నిర్లక్ష్యం వహించద్దు

- మున్సిపల్ కమిషనర్ కట్ల వేణుమాధవ్



**సుల్తానాబాద్, ఏప్రిల్ 24 (నినాదం న్యూస్)**
పారిశుద్ధ్యం నిర్వహణలో నిర్లక్ష్యంవహించద్దు అని మున్సిపల్ కమిషనర్ కట్ల వేణుమాధవ్ ము న్సిపల్ సిబ్బందికి ఆదేశించారు. ఈ మేరకు బుధవారం మున్సిపల్ పరిధిలోని 11 వ వార్డు శాస్త్రి నగర్ లో పారిశుద్ధ్య పనులను పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ కాలనీవాసులు తమ కాలనీలకు వచ్చే చెత్త వాహనాలకు చెత్త ను అందించాలని రోడ్లపై మురుగు కాలువల్లో పడవేయకుండా కాలనీలను పరిశుభ్రంగా ఉం చుకోవాలని సూచించారు. అలాగే మున్సిపల్ సిబ్బంది నిత్యం కాలనీలలో రోడ్లపై చెత్త లేకుం డా శుభ్ర పరచాలని నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని అన్నారు. కమిషనర్ వెంట వార్డ్ ఆఫీసర్ నాగరాజు, సానిటరీ సూపర్వైజర్ రాజు మున్సి పల్ సిబ్బందితో పాటు పలువురు పాల్గొన్నారు.

## ఇసుక డంపును పట్టుకొన్న టాస్క్‌ఫోర్స్ పోలీసులు



**మంథని, ఏప్రిల్ 24 (నినాదం న్యూస్)**
ముత్తారం పోలీస్ స్టేషన్ పరిధిలోని ఖమ్మంపల్లి శివారులో ఇసుక నిల్వ చేశారని సమాచారం తో మంగళవారం టాస్క్ ఫోర్స్ అధికారులు ఇన్స్పెక్టర్, ఎస్ ఐ సిబ్బందితో కలిసి తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో 60 టాక్టర్ల ఇసుక నిల్వ ఉంచిన దంపును గుర్తించారు. ఈ ద%శీ%పు ను ముత్తారం పోలీసు, రెవెన్యూ సిబ్బంది కి అప్పగించారు. ఈ దాడుల్లో టాస్క్ ఫోర్స్, పోలీసులు, ఆర్ ఐ పాల్గొన్నారు.

## కౌటాల మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం ప్రారంభం

**సిర్పూర్, ఏప్రిల్ 24(నినాదం న్యూస్)**



సిర్పూర్ నియోజకవర్గం కౌటాల మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ నూతన కార్యాలయాన్ని బుధవారం ఎమ్మెల్సీ దండేవిటల్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్యకర్తలు ప్రతిరోజు ఇంటింటి ప్రచారం చేయాలని, ఆదిలాబాద్ పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి ఆత్రం సక్కు ను భారీ మెజారిటీతో గెలిపించేందుకు కార్యకర్తలు గట్టిగా ప్రచారం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నక్క శంకర్, మండల నాయకులు నాగపూరే బండు పటేల్, దుర్గం వెంకటేష్, కత్తెరసాల శంకర్, దొబ్బల మంగేష్, గోగర్ల సాయి, దుర్గం ప్రశాంత్, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఇంటర్ ఫలితాల్లో బాలికలదే పైచేయి..

**పెద్దపల్లి ప్రతినిధి, ఏప్రిల్ 24 (నినాదం న్యూస్)**
ఇంటర్ ఫలితాల్లో జిల్లాలో బాలికలు పైచేయి సాధించారు. ఇంటర్ సెకండియర్ (జనరల్) లో మొత్తం 4007 మంది విద్యార్థులు పరీక్షలు రాశారు. ఇందులో 2454 మంది బాలికల్లో1718 మంది ఉత్తీర్ణులయ్యారు. అలాగే 1553 బాలురకు గాను 659 మంది ఉత్తీర్ణులయ్యారు. వొకేషనల్‌లో 1037 మందికి గాను 659 మంది ఉత్తీర్ణులయ్యారు. వీరిలో బాలికలు 544 మంది పరీక్షలు రాయగా 449 మంది, బాలురు 493 మందికి గాను 210 మంది ఉత్తీర్ణులయ్యారు. ఫస్ట్ ఇయర్( జనరల్) 4120 మంది విద్యార్థులకు గాను 1908 మంది ఉత్తీర్ణత సాధించారు. వీరిలో బాలికలు 575 మందికి 409 మంది, బాలురు 517 మందికి 147 మంది ఉత్తీర్ణులయ్యారు. వొకేషనల్లో 1092 మందికి గాను 556 మంది ఉత్తీర్ణులయ్యారు.
ప్రభుత్వ కళాశాలల్లో మెరుగైన ఫలితాలు ప్రభుత్వం విడుదల చేసిన ఇంటర్ ఫలితాలలో పెద్దపల్లి జిల్లాలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలు మెరుగైన ఫలితాలు సాధించాయని జిల్లా ఇంటర్మీడియట్ నోడల్ అధికారి కల్పన బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇంటర్ ప్రథమ సంవత్సర పరీక్ష ఫలితాలలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలు 48.95, ప్రైవేట్ జూనియర్ కళాశాలలు 43.36, ద్వితీయ సంవత్సర పరీక్ష ఫలితాలలో ప్రభుత్వ కళాశాలలో 60.6, ప్రైవేటు కళాశాలలో 44.6 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారని తెలిపారు. కమాన్పూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదివిన ఆర్. శ్రీనిధి జిల్లా టాపర్ గా నిలిచి 1000 మార్కులకు గాను 985 మార్కులు సాధించిందని తెలిపారు. గోదావరిఖని జూనియర్ కాలేజ్ కు చెందిన మునజ్జ అనే విద్యార్థిని ఫస్ట్ ఇయర్లో 500 మార్కుల గాను 493 మార్కులు, కె.స్ఫూర్తి 486 మార్కులు సాధించారని అన్నారు . మంథనిలోని తెలంగాణ మైనారిటీస్ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాల విద్యార్థులు మంచి ఫలితాలు సాధించారని, ప్రథమ సంవత్సరంలో ఎంపీసీ 470 మార్కులకు గాను సిహెచ్.సాహిత్య, ఆర్. వైష్ణవి లకు 441 మార్కులు, టి.సౌజన్య 430 మార్కులు, బైపీసీ 440 మార్కులకు గాను బి.మనీషా, ఎన్.హర్షిత, ఎం.లిపిక 432 మార్కులు, కె.గ్రేస్ 430 మార్కులు సాధించారని తెలిపారు. ద్వితీయ సంవత్సర పరీక్ష ఫలితాలలో ఎంపిసిలో 1000 మార్కులకు గాను ఎన్.అక్షిత 972 మార్కులు, కె.లతా దేవి 935 మార్కులు, బైపిసిలో 1000 మార్కులకు గాను ఎం.డి సానియా 980 మార్కులు, నైనా అన్జుమ్ 975 మార్కులు సాధించారని వివరించారు.

## సామాజిక సేవే వారి మార్గం....

- ఆపదలో ఉన్నవారికి ఆర్థిక సహాయం చేయడమే లక్ష్యం
- సామాజిక కార్యకర్తలు అల్లం భాగ్యలక్ష్మి సత్యనారాయణ



**సుల్తానాబాద్, ఏప్రిల్ 24 (నినాదం న్యూస్)**
ఆపదలో ఆప్తులు,సామాజిక సేవ వారి మార్గం, సహాయానికి మారు పేరు అల్లం భాగ్యలక్ష్మి స త్యనారాయణ అనడం తప్పు కాదేమో.. ఎవరై నా కష్టాల్లో ఉన్నారని తెలి యడం ఆలస్యం క్షణం ఆలోచించ కుండా సహాయం చేస్తారు. వీ ళ్ళ వాలకం చూస్తుంటే సహాయం చేయడానికి పుట్టారేమో అనిపిస్తుంది.ఏ కష్టం వచ్చినా పిలిస్తే పలికే దేవుళ్ళు అల్లం భాగ్యలక్ష్మి సత్యనారాయ ణ, మానవత్వానికి నిలువెత్తునిదర్శనం,నిస్వా ర్థ సమాజ సేవకు చేతుల అందిస్తారు. అలాగే సుల్తానాబాద్ మండల కేంద్రంలోని ధర్మశాస్త్ర గో శాలలోని మూగ జీవాలు ఎండలో ఎండుతూ వానలో నానుతున్న వాటికి రేకుల షెడ్డు నిర్మా ణానికి తమ వంతు 50 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేసి మానవత్వాన్ని నిరూపించు కున్నారు. సుల్తానాబాద్ మున్సిపల్ కేంద్రంలో ని గాంధీనగర్ లో రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు సా మాజిక కార్యకర్తలు అల్లం భాగ్యలక్ష్మి సత్య నా రాయణ లు నివాసం ఉంటున్నారు. ధర్మశాస్త్ర గో శాలలోని ఆవులు ఎండలో తీవ్ర ఇబ్బంది పడు తున్నారని వారి దృష్టికి తీసుకెళ్లగానే గోశాల షె డ్డు నిర్మాణం కోసం తమ వంతుగా తక్షణమే 50 వేల రూపాయలు సహాయం అందజేశారు. అ నంతరం వా రు మాట్లాడుతూ గోమాతలో 33 వేల దేవతలు కొలువుతీరి ఉంటా రని గోమాత ను ఒక్కదాన్ని పూజిస్తే సర్వ దేవతను పూజించి నట్టేనని పట్టణంలో ఈ గోశాల ఉండడం చాలా అదృష్టమని ఆ గోవులను కాపాడుకోవాల్సిన బా ధ్యత మన అందరిపై ఉందని కాబట్టి ఆ షెడ్డు ని ర్మాణానికి తమ వంతుగాఎంతో అంత సహాయ సహకారాలు అందించి ఆ గోమాత ఆశీస్సులు పొందాలని అన్నారు.ఈ కార్యక్రమంలో శ్రీ ధర్మ శాస్త్ర గోశాల వ్యవస్థాపక అ ధ్యక్షులు బండారి సూర్యం,యువ సంకల్ప ఫౌండేషన్ అధ్యక్షులు తు మ్మ రాజ్ కుమార్ పాల్గొన్నారు.

## ఇంటర్ ఫలితాల్లో ప్రభంజనం సృష్టించిన కృష్ణవేణి వికాస్







**గోదావరిఖని, ఏప్రిల్ 24 (నినాదం న్యూస్)**
ప్రతి సంవత్సరం విడుదల అవుతున్న ఇంటర్మీడియెట్ ఫలితాల్లో స్టేట్ టాప్ లో నిలుస్తున్న కృష్ణవేణి వికాస్ నియర్ కళాశాల ఈ సారి కూడా రికార్డులు సృష్టించింది. ప్రకటించిన ఇంటర్మీడియట్ ఫలితాలలో స్థానిక గోదావరిఖని లోని కృష్ణవేణి వికాస్ విద్యార్థులు విజయ పరంపరను కొనసాగించారు. సెకండ్ ఇయర్ ఎంపీసీ విభాగంలో ఈ. నవ్య శ్రీ 990/1000 సి ఎచ్ . సాత్విక 983/1000 ఏ. అక్షిత రెడ్డి 980/1000 ఏం. హన్సిక 980/1000 సెకండ్ ఇయర్ బైపిసి విభాగంలో బి. భావన తేజస్వి 959/1000 సెకండ్ ఇయర్ సిఈసి విభాగంలో ఎస్. అభినయశ్రీ 914/1000. అదేవిధంగా ఫస్ట్ ఎంపీసీ విభాగంలో ఒ. యశ్వంత్ 465/470 ఆర్ . మోక్షిత్ 456/470 ఎస్.రుషికేష్ 455/470 ఫస్ట్ ఇయర్ బైపిసి విభాగంలో ఏం. దీక్షిత్ గౌడ్ 408/440 ఫస్ట్ ఇయర్ సీఈసి విభాగంలో ఆర్. అక్షయ 450/ 500 తస్మియా ఫాతిమా 440/500 ఏండి. సాహిల్ 437/500. ఈరోజు విడుదల అయిన్ ఇంటర్మీడియట్ రిజల్ట్స్ లో మరోసారి విద్యార్థులు సత్తా చాటడంతో కృష్ణవేణి వికాస్ జూనియర్ కళాశాల చైర్మన్ డా.నాగండ్ల రవికుమార్,డైరెక్టర్ నాగండ్ల జమున,ప్రిన్సిపల్ ఎం.వెంకన్న,అకామెడిక్ ప్రిన్సిపల్ సందుపట్ల తిరుపతిరెడ్డి కళాశాల అధ్యాపకులు అభినందించారు,మరియు తల్లిదండ్రులు ఆనందని వ్యక్తం చేశారు.

# మరమ్మతులకు నోచుకోని మంచిర్యాల జిల్లా కలెక్టరేట్ కార్యాలయం

**మంచిర్యాల టౌన్, ఏప్రిల్ 24 (నినాదం న్యూస్)**
మంచిర్యాల జిల్లాలోని సమీకృత కలెక్టరేట్ భవన నిర్మాణం నస్పూర్ మున్సిపాలిటీ పరిధిలో సర్వేనెంబర్ 42 గల భూమిలో నామమాత్రంగా అన్ని హంగులతో సకల సౌకర్యాలతో నిర్మాణాన్ని పూర్తి చేసినట్టు అప్పటి తెరాస ప్రభుత్వం అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా హడావుడిగా ప్రారంభోత్సవం నిర్వహించి ప్రజలకు కళ్ళబుల్లి కథలు మాటలు చెప్పి మోసగించి కార్యాలయంలో నిర్మాణంలోని డొల్లతనాన్ని కప్పిఉంచారు. కార్యాలయంలో దాదాపు 72 శాఖల అధికారులు వివిధ విధులు కార్యకలాపాలు నిర్వహిస్తుంటారు. అధికారులకు విధులకు ఆటంకం కలగకుండా అన్ని వసతులు కల్పించమని కార్యాలయంలోని కింది స్థాయి ఉద్యోగులను సైతం నమ్మించారు. జిల్లా సమకృత కలెక్టరేట్ కార్యాలయం ప్రారంభించిన నాటినుండి దూర ప్రాంతం వెళ్ళవలసిన భారం తగ్గిందని ప్రజలు భావించారు కానీ ప్రజలకు కనీస మౌలిక సదుపాయాలు అయినా



త్రాగునీరు కాలకృత్యాలు తీర్చుకోవడానికి మూత్రశాలలు మరుగుదొడ్లు కల్పించారు కానీ సరైన సమయంలో శుభ్రపరచడం లేదు మరుగుదొడ్లు మూత్రశాలలో నీళ్లు రావడం లేదు అపరిశుభ్రతతో కార్యాలయం ఆవరణలో దుర్వాసన వెదజల్లుతున్నాయి. కార్యాలయంలోని ఉన్నత అధికారులకు సైతం అత్యాధునికమైన హంగులతో మూత్రశాలలు మరియు మరుగుదొడ్లు నిర్మించారు వాటిలో సైతం అపరిశుభ్రత నీటి వసతి కొరవడింది. కార్యాలయంలోని డ్రైనేజీ వ్యవస్థ సరిగ్గా నిర్మించకపోవడం వలన వ్యర్థమైన నీరు పొంగి కార్యాలయం బయటి ప్రదేశంలో పారుతుంది. కార్యాలయంలో వెనుక భాగంలో మరి ముందు భాగంలో పిచ్చి మొక్కలు మొలిచి అంద వికారంగా కనబడుతున్నాయి. ఆఫీసులో విధులు నిర్వహించే ఉద్యోగులు అలాగే వివిధ ప్రజలు నిత్యం ఆఫీస్ కి వస్తువెళు ంటారు ఆఫీసులో నెలకొన్న సమస్యలను చూసి నిర్ఘాంతపోతున్నారు . కలెక్టరేట్ కార్యాలయంలోని వసతులు ఈ పరిస్థితుల్లో ఉంటే జిల్లాలోని ఇతర ప్రభుత్వ ఆఫీసులో వసతులు ఏ పరిస్థితుల్లో ఉంటాయో అర్థం చేసుకోవచ్చు. ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు దృష్టి సారించి మౌలిక వసతులను సక్రమంగా అందేలా చూడాలని అధికారులు ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## సుల్తానాబాద్ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ సస్పెన్షన్

- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్..

**సుల్తానాబాద్, ఏప్రిల్ 24 (నినాదం న్యూస్)**
సుల్తానాబాద్ సాంఘిక సంక్షేమ గురుకుల పా ఠశాల ప్రిన్సిపాల్ ను సస్పెండ్ చేస్తూ జిల్లా కలె క్టర్ ముజమ్మిలా?న్ బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు ఏప్రిల్ 18న సుల్తానాబాద్ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో అందిం చిన అల్పాహారంవికటించడం తో 24 మంది వి ద్యార్థులు అస్వస్థతకు గురి కావడం జరిగింది. దీనిపై జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికా రి అందించిన నివేదిక ప్రకారం గురుకుల పాఠ శాల ప్రిన్సిపాల్ అలసత్వం ఉందని ప్రాథమికం గా భావించిన కలెక్టర్ ప్రిన్సిపాల్ ఎస్. సత్య ప్ర సాద్ రాజ్ ను సస్పెండ్ చేశారు.గురుకుల పాఠ శాల కేర్టేకర్,అసిస్టెంట్ కేర్టేకర్లకు షోకాజ్ నోటీసు లు జారీ చేసిన కలెక్టర్ జరిగిన సంఘటనపై సం జాయిషీ ఇవ్వాలని ఆదేశించారు.సస్పెన్షన్ కా లంలో ప్రిన్సిపాల్ సత్య ప్రసాద్ అనుమతి లే కుండా హెడ్ క్వార్టర్ వదిలి వెళ్ళవద్దని, సుల్తా నాబాద్ సాంఘిక సంక్షేమ పాఠశాల వైస్ ప్రిన్సి పాల్ సిహెచ్.రామ స్వామి కి ప్రిన్సిపాల్ గా అ దనపు బాధ్యతలు అప్పగిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఆ ఉత్తర్వులో పేర్కొన్నారు.

## గంజాయి రహిత జిల్లా కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలి

**కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 24 (నినాదం న్యూస్)**



యువత గంజాయి ఇతర మత్తు పదార్థాలకు బానిసలుగా కావద్దని వారి భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా ఎస్పీ సురేష్ కుమార్ బుధవారం రోజున ఒక ప్రకటనలో తెలిపారు. విద్యార్థులు,యువత, తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులలో ఎవరైనా మత్తుపదార్థాలకు బానిసగా మారితే అటువంటి వారి వివరాలను 8712670523 ఫోన్ చేసి తెలియజేయాలని అటువంటి వారిని డి అడిక్షన్ కేంద్రంలో కౌన్సిలింగ్ ఇచ్చి మత్తు పదార్థాలు మానిపించే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలియజేశారు. గంజాయి ఇతర మత్తు పదార్థాలను స్వీకరించిన, రవాణా చేసిన పండించిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. మాదక ద్రవ్యాలను అరికట్టడంలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. మత్తు పదార్థాలకు బానిసలుగా మారి యువత మా భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని దాని వలన వారి జీవితాలు విచిన్నం కావడమే కాకుండా వారి కుటుంబ సభ్యులు మానసిక క్ష భకు గురవుతారని అన్నారు. గంజాయి మత్తు పదార్థాల నిర్మూలనకు ప్రజలందరూ ముందుకు వచ్చి తోడ్పాటును అందించాలని కోరారు. నిషేధిత మత్తు పదార్థాలను ఎవరైనా వినియోగించిన, రవాణా చేస్తున్న వారి వివరాలను పోలీసులకు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలను గొప్యంగా ఉంచుతామని తెలిపారు. గంజాయి రహిత జిల్లా కోసం అధికారులు సిబ్బంది కృషి చేయాలని ఎస్పీ సూచించారు.

## ప్రమాదవశాత్తు వ్యవసాయ బావిలో పడి యువకుడు మృతి



**కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 24 (నినాదం న్యూస్)**
కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా లింగాపూర్ మండలం వంజరి గూడ గ్రామానికి చెందిన ముండే బాలాజీ( 28) ప్రమాదవశాత్తు వ్యవసాయ బావిలో పడి మృతి చెందినట్లు లింగాపూర్ ఎస్సై ప్రవీణ్ కుమార్ తెలిపారు.వివరాల్లోకి వెళితే, మంగళవారం రోజున ఇంటి నుండి బయటకు వెళ్లిన బాలాజీ రాత్రి ఇంటికి రాకపోయేసరికి కుటుంబ సభ్యులు గ్రామస్తులు కలిసి చుట్టుపక్కల ప్రాంతాలలో గాలించారు వెతికారు ఆచూకీ లభించలేదు. బాలాజీకి మతిస్థిమితం లేకపోవడంతో ఎవటైనా వెళ్లిపోయాడని అనుకున్నారు. గురువారం రోజున ఉదయం నాగోష సంజీవ్ పొలంలోని బావిలో శవం కనిపించడంతో కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. ప్రమాదవశాత్తు వ్యవసాయ బావిలో పడి చనిపోయినట్లు నిర్ధారించారు. బాలాజీ తండ్రి శేషారావు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు లింగాపూర్ ఎస్సై ప్రవీణ్ తెలిపారు.


## మేడే ఉత్సవాలకు కార్మికులంతా కదిలిరావాలి



**మంథని, ఏప్రిల్ 24 (నినాదం న్యూస్)**
మే 1న కార్మిక దినోత్సవం పురస్కరించుకొని నిర్వహించే మేడే ఉత్సవాలకు మంథని నియోజకవర్గ పరిధిలోని కార్మికులంతా కదిలి రావాలని గౌతమి కార్మిక సంఘం వ్యవస్థాపకులు కొండేల మారుతి కోరారు. బుధవారం మంథని ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కార్మికుల సమస్యలు పరిష్కరించుకునేందుకు ఐక్యమత్యంగా ముందుకు రావాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన పేర్కొన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల కోసం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నప్పటికీ వాటి పట్ల కార్మికులకు అవగాహన లేకపోవడంతో అవి దరి చేరడం లేదని ఆయన పేర్కొన్నారు. దీని దృష్టిలో పెట్టుకొని హైదరాబాద్ చెందిన బ్రహ్మం స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులచే కార్మికుల దినోత్సవం రోజున ప్రభుత్వ సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించనునట్లు ఆయన పేర్కొన్నారు. ఈ విలేకరుల సమావేశంలో కార్మిక సంఘాల ప్రతినిధులు రామడుగు మారుతీరావు, రంగు శంకర్, తాటి బుచ్చన్న గౌడ్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

### మున్సిపల్ అవుట్సోర్సింగ్ ఉద్యోగి...

# అక్రమ ఆస్తులపై మొదలైన విచారణ



**కరీంనగర్ పోలీస్ కమిషనర్‌ను ఆశ్రయించిన మున్సిపల్ ఉద్యోగి బాధితులు - విచారణ చేపడితే మరిన్ని అక్రమాలు బయటికి**

**కరీంనగర్ ప్రత్యేక ప్రతినిధి, ఏప్రిల్ 23 (నినాదం న్యూస్):** హుజురాబాద్ నియోజకవర్గంలోని జమ్మికుంట మున్సిపా లిటీలో ఔట్సోర్సింగ్ ఉద్యోగిగా పని చేస్తున్న ఒక వ్యక్తి మున్సిపల్ పరిధిలోని కొత్తపల్లి గ్రామానికి చెందిన ఒక రైతు భూమితో పాటు పట్టణానికి చెందిన ఒక ప్రైవేటు ఉద్యోగి నివేషణ స్థలాన్ని అక్రమంగా ఆక్రమించుకొని వారిని ముప్పు తిప్పలు పెడుతుండడంతో ఆ మున్సిపల్ ఔట్సోర్సింగ్ ఉద్యోగిపై కరీంనగర్ కమిషనర్‌కు ఫిర్యాదు చేసిన బాధితులు. వివరా ల్లోకి వెళితే మున్సిపల్ పరిధిలోని కొత్తపల్లి గ్రామానికి చెందిన పిట్టల సురేష్ అనే రైతు ఆబాది జమ్మికుంట రోడ్డులోని తన వ్యవసాయ భూమిని అక్రమంగా తనకు తెలియకుండానే మున్సిపాలిటీలో పని చేస్తున్న ఒక ఔట్సోర్సింగ్ ఉద్యోగి కొంతమంది అవినీతి అధికారుల అండదండతో అక్రమ పట్టా చేయించుకోవడానికి రంగం సిద్ధం చేసుకుని పహానిలో ఎక్కించుకొని రైతు సురేష్ ను గత కొన్ని సంవత్సరాలుగా ఇబ్బందులకు గురి చేస్తూ తన భూమిని తానకు ఇవ్వకుండా బెదిరింపులకు గురి చేస్తున్నాడని ఎన్నిసార్లు అడిగినా స్పందించకపోవడంతో విసుగు చెందిన సురేష్ కరీంనగర్ పోలీస్ కమిషనర్ అభిషేక్ మహంతి ని కలిసి తన సమస్యను వివరించగా స్పందించిన సీపీ ఆ భూమిపై విచారణకు ఆదేశించారు. అది విచారణ కొనసాగుతుండగానే జమ్మికుంట పట్టణానికి చెందిన సట్ల రమేష్ అనే వ్యక్తి కి సంబంధించిన నివేషణ స్థలాన్ని ఇదే ఔట్సోర్సింగ్ ఉద్యోగి అక్రమంగా కబ్జా చేసుకుని ఇంటిని కూడా నిర్మించుకున్నాడని ఎన్నిసార్లు అధికారులకు మొరపెట్టుకున్న తనకున్న పలుకుబడితో అతను ఇంటి నిర్మాణాన్ని చేపట్టి తనని ఇబ్బందులకు గురి చేశాడని తనకు న్యాయం చేయాలని సట్ల రమేష్ కరీంనగర్ సిపిని ఆశ్రయించగా ఈ విషయంపై స్పందించిన సిపి వెంటనే సట్ల రమేష్ వద్ద ఉన్న ఆధారాలను తీసుకొని మున్సిపల్ ఔట్సోర్సింగ్ ఉద్యోగి పై విచారణకు ఆదేశించారు. సట్ల రమేష్ తన నివేషణ స్థలం కోసం కోర్టు నుండి ఇంజక్షన్ ఆర్డర్ తీసుకున్నప్పటికీ ఆ ఆర్డర్ ను సైతం లెక్కచేయకుండా స్థానిక అధికారుల అండదండలతో అప్పటి రాజకీయ నాయకుల పలుకుబడితో ఇంటి నిర్మాణం పూర్తి చేసుకొని తన అన్యాయం చేశారని గతంలోని ఆయన ఫిర్యాదు చేసినప్పటికీ అప్పటి అధికారులు ఎవరూ స్పందించలేదని అందుకే కరీంనగర్ సిపి అభిషేక్ మహంతి ని సంప్రదించి న్యాయం చేయాలని కోరగా ఈ విషయంపై ఉన్నతాధికారులతో విచారణకు ఆదేశించినట్లు తెలిసింది. ఈ ఔట్సోర్సింగ్ ఉద్యోగి ఇలా ప్రైవేటు వ్యక్తుల భూములే కాకుండా పట్టణంలోని చాలా చోట్ల ప్రభుత్వ భూములను ఆక్రమించుకొని తనకున్న పలుకుబడితో మున్సిపల్ కార్యాలయం నుండి ఇంటి నెంబర్లను తీసుకొని లక్షల రూపాయల విలువైన భూమిని అమ్ముకున్నట్లు స్థానికంగా జోరుగా చర్చ జరుగుతుంది. ఈ ఉద్యోగిపై ఉన్నత అధికారులు విచారణ చేపడితే విస్తుపోయే నిజాలు మరిన్ని బయటపడతాయని స్థానికులు చెబుతున్నారు. ఇలాంటి భూ అక్రమదారులపై కరీంనగర్ సిపి స్పందిస్తున్న విధానానికి బాధితులు చేతులెత్తి మొక్కుతున్నారు. ఆ అవుట్ సోర్సింగ్ ఉద్యోగి పై అవినీతి ఆరోపణలు బాగానే ఉన్నాయని తాను ఒక నియంత లా వ్యవహరిస్తూ కోట్లాది రూపాయల ఆస్తులు కూడబెట్టినట్లు స్థానికంగా చర్చ జరుగుతుంది. అధికారులు నిష్పక్షపాతంగా విచారణ జరిపితే మరిన్ని నిజాలతో పాటు ప్రభుత్వ భూములను కూడా కాపాడిన వారు అవుతారని ప్రజలు అంటున్నారు.

### ఉపాధ్యాయుల ప్రోత్సాహం

# ఎప్పటికీ మరువలేను

- గీతం హైస్కూల్‌లో చదవడంతోనే 3వ ర్యాంకు సాధించగలిగా
- యూపీఎస్సీ సివిల్ సర్వీసెస్ 3వ ర్యాంకర్ అనన్యరెడ్డి
- అనన్యరెడ్డికి ఘనసన్మానం చేసిన గీతం స్కూల్ యాజమాన్యం





**ఉమ్మడి మహబూబ్‌నగర్ బ్యూరో, ఏప్రిల్ 24 (నినాదం న్యూస్):** ఉన్నత విద్యను గీతం హైస్కూల్ చదవడంతో తన ఐఎఎస్ కల నెరవేరేందుకు ఇక్కడి నుండే బీజం పడిందని, ఈ పాఠశాల యాజ మాన్యం, ఉపాధ్యాయుల చూపిన ప్రోత్సహం ఎప్పటికీ మరువలేనిదని యూపీఎస్సీ సివిల్ సర్వీసెస్ ఆల్ ఇండియా 3వ ర్యాంకర్ దోనూర్ అనన్యరెడ్డి తెలిపారు. బుధవారం జిల్లా కేంద్రంలోని గీతం హైస్కూల్ యాజమాన్యం ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమంలో ఆమె పాల్గొన్ని మాట్లాడారు. తన ఐఏఎస్ కల సాకారం అయ్యేందుకు పాఠశాల యాజమాన్యం,ఉపాధ్యాయులు ఎంతగానో ప్రోత్సహిం చారని, ఇలాంటి పాఠశాలల్లో చదవడం తనకు ఎంతగానో కలిసివచ్చిందని ఆమె తెలిపారు. చదువుతోపాటు ప్రతి పోటీల్లో తాను పాల్గొనేందుకు ఉపాధ్యాయులు ప్రోత్సహిస్తూ ఉండేవారని దీంతో తన గెలుపుకు ఇది ఎంతగానో సహకరించిందని ఆమె తెలిపారు. అంతేకాకుండా తన తల్లిదండ్రుల ప్రోత్సహం కూడా వెలకట్టలేనిదని, ఆర్థిక ఇబ్బందులు ఉన్నా తాను ఐఏఎస్ చదివే వరుకు తన తల్లిదం డ్రులు వెన్నంటూ ఉంటూ నిత్యం ప్రోత్సహించే వారని ఆమె తెలిపారు. అంతేకాకుండా జీవితంలో మంచి స్నేహితులు కూడా ఉండడం ముఖ్యమని, మన గెలుపులో వారి పాత్ర కూడా ఉంటుందని ఆమె తెలిపారు. నమ్మకంతో ఒక లక్ష్యన్ని ఏర్పాటు చేసుకుని అందుకు అనుగుణంగా కష్టపడితే జీవితంలో ఏదైన సాధించవచ్చని ఆమె అన్నారు. చదువులో మార్కులను కొలబద్ధగా చేసుకుని చదవకూడదని అన్నారు.

**అనన్యరెడ్డి మా పాఠశాలకే గుర్తింపు తెచ్చింది : గీతం హైస్కూల్ ప్రిన్సిపల్ క్రిష్ణ**

అనన్యరెడ్డి మొదటి నుంచి చురుకైన విద్యార్థిని అని, చదువులో ఎప్పటికీ నెంబర్‌వన్‌గా ఉండేదని ఆమె కష్టపడే తత్వం ఉండడంతో నేడు యూపీఎస్సీ జాతీయస్థాయి 3వ ర్యాంక్ సాధించి తన తల్లిదండ్రులతోపాటు ఆమెకు విద్య నేర్పిన పాఠశాలకు గుర్తింపు తీసుకువచ్చిందని గీతం పాఠశాల ప్రిన్సిపాల్ క్రిష్ణ హర్షం వ్యక్తం చేశారు. అనన్యరెడ్డి 6వ తరగతి నుండి 10వ తరగతి వరకు మా పాఠశాలల్లో చదివిందని, ప్రతి విషయంలో అనన్యరెడ్డి చూరుకుగా ఉండేదని, అందుకే జాతీయ స్థాయిలో 3వ ర్యాంకు తమకు గర్వకారణంగా ఉందని ఆయన తెలిపారు.

## పెద్దపల్లిలో 13 నామినేషన్లు దాఖలు



**పెద్దపల్లి, ఏప్రిల్ 24( నినాదం న్యూస్):** పెద్దపల్లి (ఎస్.సి.) పార్లమెంటు స్థానానికి బుధవారం 13 నామినేషన్లు దాఖలు చేసినట్లు అధికారి, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ఒక ప్రకటనలో తెలిపారు. బీజేపీ అభ్యర్థి గోమాస శ్రీనివాస్( రెండు సెట్లు) స్వతంత్ర అభ్యర్థులుగా రాచర్ల రాజేశం (రెండవ సెట్), నీరటి శంకర్ , నవీన్ నూకల (రెండవ సెట్) , దుర్గం రాజ్ కుమార్ (రెండవ సెట్), కుర్మ మహేందర్, మోటం రవీందర్, బూడిద తిరుపతి, కాశీ సతీష్ కుమార్, చందనగిరి శ్రీనివాస్, పిరమిడ్ పార్టీ ఆఫ్ ఇండియా అభ్యర్థిగా ఇరుగురాల భాగ్య లక్ష్మి, యువతరం పార్టీ అభ్యర్థిగా చిలుక ఆనంద్ (రెండవ సెట్) ఒక్కొక్క ఒక సెట్ నామినేషన్ పత్రాలను సమర్పించారని తెలిపారు. ఆరు రోజుల్లో 41 మంది అభ్యర్థులు 55 సెట్ల నామినేషన్ లు దాఖలు చేసినట్లు పేర్కొన్నారు.


## అనుమతి లేని ప్రైవేట్ ఆసుపత్రులపై కఠిన చర్యలు

- ప్రైవేటు ఆసుపత్రులలో సి సెక్షన్ ఆపరేషన్లు తగ్గించాలి
- లింగ నిర్ధారణ పరీక్షల నిర్వహణ చట్టరీత్యా నేరం
- డీఎంహెచ్ఓ ప్రమోద్ కుమార్



**పెద్దపల్లి ప్రతినిధి, ఏప్రిల్ 24 (నినాదం న్యూస్):** జిల్లాలోని ప్రైవేట్ ఆల్లోపతి, ఆయుష్ సంబందిత ఆసుపత్రులు, క్లీనిక్ లు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని జిల్లా వైద్యాధికారి ప్రమోద్ కుమార్ స్పష్టం చేశారు. రిజిస్ట్రేషన్, రిన్యూవల్ చేయించుకోని ఆసుపత్రులలో రెగ్యులర్ గా కాని, కన్సల్టేంట్ గా ఎవరైన డాక్టర్లు పనిచేస్తున్నట్లు తమ దృష్టికి వస్తే వారిపై చర్యలు తీసుకునేలా మెడికల్ కౌన్సిల్ కు సిఫారసు చేస్తామని ఒక ప్రకటనలో తెలిపారు. ఏదైనా స్కానింగ్ సెంటర్ లో లింగ నిర్ధారణ, గర్భస్రావాలు చేస్తే మూడు సంవత్సరాల జైలు శిక్ష, రూ.50 వేలు జరిమానా విధిస్తామని హెచ్చరించారు. ప్రైవేట్ ఆస్పత్రులలో సి సెక్షన్ ప్రసవాల సంఖ్య తగ్గించాలని తెలిపారు. నార్మల్ ప్రసవాలను ప్రోత్సహించాలని, సి-సెక్షన్ 50 శాతం కంటే తక్కువ తగ్గించాలన్నారు. సరియైన కారణం లేకుండా సి-సెక్షన్ చేసిన డాక్టర్ల పై చర్యలకు మెడికల్ కౌన్సిల్ కు సిఫారసు చేస్తామన్నారు. ప్రైవేటు ఆసుపత్రిలో రిజిష్టర్ కాకుండా అల్ట్రా సౌండ్ స్కానింగ్, 2డి ఎకో పరీక్షలు నిర్వహించడం నేరమన్నారు. జిల్లాలోని కొన్ని ప్రైవేట్ హాస్పిటల్ లలో కొంతమంది స్పెషలిస్ట్ డాక్టర్ (విజిటింగ్ డాక్టర్) జిల్లా సందర్శన సమయంలో అనధికారికంగా (అనుమతులకు విరుద్దంగా) 2డి ఎకో పరీక్షలు నిర్వహిస్తున్నారని జిల్లా యంత్రాంగం దృష్టికి వచ్చిందన్నారు. పోర్టబుల్ స్కానింగ్ మిషన్ అనుమతి లేకుండా ఒక ఆసుపత్రి నుండి మరొక ఆసుపత్రికి తీసుకెళ్లి వినియోగించడం చట్ట ప్రకారం నేరమని తెలిపారు. సంబంధిత ఆసుపత్రి పై, ఉపయోగించిన వైద్యుని పైన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

## కార్తీ సర్దార్‌కు సీక్వెల్



పీఎస్ మిత్రన్ దర్శకత్వంలో కార్తీ హీరోగా ద్విపాత్రాభినయం చేసిన చిత్రం 'సర్దార్'. 2022లో విడుదలై సూపర్ హిట్ జాబితాలో నిలిచింది. వసూళ్ల పరంగా రూ.100 కోట్లు సాధించింది. మినరల్ వాటర్ పేరుతో విక్రయించే తాగునీటిలో ఉండే శరీరానికి హాని కలిగించే అంశాలు, వాణిజ్య పరమైన రాజకీయాలను దర్శకుడు కళ్ళకు కట్టినట్టు చూపిం చారు. ఇందులో హీరో కార్తీ పోలీస్ ఆఫీసర్‌గా, రా ఏజెంట్‌గా నటించి, ప్రేక్షకుల మనసులను గెలుచుకున్నారు. యాక్షన్, థ్రిల్లర్ కోణంలో సాగిన ఈ చిత్రంలో రజీషా విజయన్, రాశీఖన్నా, లైలా,చుంకీపాండే ప్రధాన పాత్రలను పోషించగా జీవీ ప్రకాష్ కుమార్ సంగీతం సమకూర్చారు. ఈ నేపథ్యంలో ఈ చిత్రానికి సీక్వెల్ సర్దార్ 2 రూపొందనుంది. కార్తీజ న్మదినం సందర్భంగా మే 25న ఈ సినిమా షూటింగ్ ప్రారంభం కాను న్నట్లు తెలుస్తోంది. దీపావళికి ఫస్ట్ లక్ రిలీజ్ చేసి వచ్చే ఏడాది సంక్రాంతికి విడుదల చేసేందుకు మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు. ఈ దఫా సిని మాలో డ్రగ్స్ అక్రమ రవాణాను ప్రధానాంశంగా చేసుకుని 'సర్దార్-2'ను తెరకెక్కించాలని దర్శకుడు పీఎస్ మిత్రన్ ప్లాన్ చేసినట్టు సమాచారం. ముఖ్యంగా సమాజానికి, యువతకు మాదకద్రవ్యాలు ఏ విధంగా హాని కలిగిస్తున్నాయే అంశంతో యవతలో చైతన్యం, అవగాహన కల్పించేలా ఈ కథను సిద్ధం చేసినట్టు తెలుస్తుంది. అయితే, ఈ ప్రాజెక్టుపై అధికారికంగా ప్రకటన వెలువడాల్సి ఉంది.


## 'ఆవేశం' చూసి భయపడిన సమంత!



దక్షిణాదిలో విలక్షణ నటుడిగా పేరు సంపాదించుకున్నారు ఫహాద్ ఫాజిల్. పాత్రల పరంగా ఎలాంటి రిస్క్ తీసుకోవడా నికైనా సిద్ధపడుతుంటారాయన. హీరోగా మలయాళంలో బిజీగా ఉంటూనే పుష్పతో పాటు పలు సినిమాల్లో విలన్ గా నటించి మెప్పించారు. పుష్ప మూవీతో తెలుగు లో మంచి ఫేమ్ కూడా దక్కించుకున్నారు. ఇప్పుడు పుష్ప-2లో భన్వర్ సింగ్ షెకావత్ గా మరికొద్ది రోజుల్లో అలరించనున్నారు. ఇటీవల ఫహాద్ ఫాజిల్ లీడ్ రోల్ లో నటించిన చిత్రం ఆవేశం రిలీజ్ అయిన విషయం తెలిసిందే. ఏప్రిల్ 11వ తేదీన ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద మంచి విజయాన్ని అందుకుంది. 2024లో మాలీవుడ్ లో హైయెస్ట్ కలెక్షన్స్ రాబట్టిన నాలుగో మూవీగా నిలిచింది. ఇప్పటి వరకు రూ.100 కోట్ల వసూళ్లను అందు కుంది. ఫహాద్ కెరీర్ లో రూ.100 కోట్ల మార్క్‌ను సాధించిన తొలి మూవీగా రికార్డ్ క్రియే ట్ చేసింది. గ్యాంగ్ స్టర్ కమ్ కామెడీ జోనర్ లో తెరకెక్కి థియేటర్లలోకి వచ్చిన ఈ సిని మాను రొమాంచం ఫేమ్ జీతూ మాధవన్ తెరకెక్కించారు. రంగా అనే గ్యాంగ్ స్టర్ క్యారె క్టర్‌లో ఫహాద్ ఫాజిల్ అద్భుతంగా నటించారు. ముఖ్యంగా ఆయన బాడీ లాంగ్వేజ్‌తో పాటు కామెడీ టైమింగ్ కు సినీ ప్రియులు ఫిదా అయ్యారు. నెట్టింట ప్రస్తుతం ఈ సినిమాతో పాటు ఫహాద్ కోసం అంతా మాట్లాడుకుంటున్నారు. ఇదే సమయంలో నటి సమంత కూడా రివ్యూ ఇచ్చింది. "ఆవేశం మూవీ అన్ని రకాల మ్యాడ్ నెస్ తో కూడుకున్నది. ఆ మ్యాడ్ నెస్ నాకెంతగానో నచ్చేసింది. ఈ మూవీ అన్ని రూల్స్ ను బ్రేక్ చేసింది. సీన్, సీన్‌కు మధ్య జానర్లు మార్చేశారు. ఈ మూవీ చూసి భయపడ్డాను, నవ్వుకున్నాను. కొన్ని సీన్స్ కు భయపడుతూ నవ్వు కున్నాను. కొన్ని సినిమాలను కచ్చితంగా థియేటర్లలో చూడాల్సిందే. అలాంటి వాటిలో ఆవేశం ఒకటి. ఫహాద్ ఫాజిల్ సినిమాలను ఎవ రూ మిస్ కాకండి" "ఫహాద్ ఫాజిల్ సినిమాలు కచ్చితంగా వినో దాన్ని పంచుతాయి. ఆవేశం టీమ్ అందరికీ కంగ్రాట్స్. మీరంతా ఎంతో మంది ఇన్స్పిరేషన్‌గా నిలిచారు" అని సామ్.. ఆవేశం పోస్టర్‌ను షేర్ చేస్తూ తన ఇన్ స్టా స్టోరీలో పోస్ట్ పెట్టింది. ఇక సమంత పోస్ట్ ప్రస్తు తం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. అయితే సమంత త్వరలో సిటాడెల్ హనీ బన్నీ వెబ్ సిరీస్ తో ప్రేక్ష కుల ముందుకు రానుంది.


**నినాదం సినిమా**

## లవ్‌మీ చిత్రం విడుదల వాయిదా



టాలీవుడ్ యువ నటులు ఆశిష్, వైష్ణవి చైతన్య జంటగా నటిస్తున్న తాజా చిత్రం 'లవ్‌మీ'. 'ఇఫ్ యు డేర్' ఉపశీర్షిక. దిల్ రాజు ప్రొడక్షన్స్ పతాకంపై హర్షిత్ రెడ్డి, హన్షిత, నాగ మల్లిడి ఈ సినిమాను నిర్మిస్తుండగా.. అరుణ్ భీమవరపు దర్శకత్వం వహిస్తున్నాడు. ఓ కుర్రాడు దెయ్యాన్ని ప్రేమించాలనుకుంటే ఎలా ఉంటుంది..ఏమవుతుందనే డిఫరెంట్ కాన్సెప్ట్‌తో ఈ సినిమా రాబోతుంది. ఇప్పటికే మూవీ నుంచి టీజర్ విడుదల చేయగా ప్రేక్షకులను ఆకట్టుకుంది. అయితే ఈ సినిమాను మొదట ఏప్రిల్ 27న విడుదల చేయనున్నట్లు ప్రకటించిన విషయం తెలిసిందే. అయితే అనుకోని కారణాల వల్ల సినిమా తేదీ వాయిదా పడింది. ఇప్పుడు తాజాగా మరో కొత్త విడుదల తేదీని ప్రకటించింది. ఈ సినిమాను మే 25న విడుదల చేయనున్నట్లు ప్రకటించింది. ఈ చిత్రానికి కెమెరా: పీసీ శ్రీరామ్, సంగీతం: కీరవాణి, నిర్మాణ సంస్థ: దిల్‌రాజు ప్రొడక్షన్స్.ప్రస్తుతం రెండు రాష్ట్రాల్లో ఎన్నికల హంగామా, విపరీతమైన ఎండలు, దానికి తోడు ఐపీఎల్ క్రికెట్ మ్యాచులు ఒక దానితో పోటీ పడి మరోటి ఇలా చాలా అడ్డంకులు ఎదురవుతుండడంతో సినిమా చూడటానికి ప్రేక్షకులు వస్తారా అని చిన్న సందేహంతో వాయిదా వేసినట్టుగా తెలుస్తోంది. ఈ హడావుడి అంతా ముగిశాక మే 25న లవ్ మీ సినిమాను ప్రపంచ వ్యాప్తంగా భారీ స్థాయిలో విడుదల చేయనున్నట్లు అధికారికంగా ప్రకటించారు.

## విశ్వక్‌సేన్ గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి



టాలీవుడ్ మాస్ కా దాస్ విశ్వక్‌సేన్ ప్రస్తుతం వరుస సినిమాలతో దూసుకుపోతున్నాడు. ఇప్పటికే గామి సినిమాతో హిట్ కొట్టిన ఈ కుర్ర హీరో తాజాగా మరో సినిమాను విడుదలకు రెడీ చేశాడు. విశ్వక్‌సేన్ ప్రధానపాత్రలో వస్తున్న తాజా చిత్రం గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి ఈ మూవీకి ఛల్ మోహన్ రంగ ఫేం కృష్ణ చైతన్య దర్శకత్వం వహిస్తుండగా.. డీజే టిల్లు ఫేం నేహాశెట్టి హీరోయిన్‌గా నటిస్తోంది. ఈ సినిమాను తెలంగాణ లోక్‌సభ ఎన్నికల అనంతరం మే 17న ఈ సినిమాను విడుదల చేయనున్నట్లు ప్రకటించారు. ఇక విడుదల తేదీ దగ్గరపడుతుండటంతో మేకర్స్ టీజర్ అప్‌డేట్ ఇచ్చారు. ఈ సినిమా టీజర్‌ను ఏప్రిల్ 27 సాయంత్రం 4.01 గంటలకు విడుదల చేయనున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. ఈ చిత్రాన్ని శ్రీకర స్టూడియోస్ సమర్పణలో సితార సంస్థ బ్యానర్‌తో కలిసి ఫార్చ్యూన్ ఫోర్ బ్యానర్‌పై తెరకెక్కిస్తున్నారు. అంజలి మరో ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. విశ్వక్‌సేన్ మరోవైపు ‡ూ10లో కూడా నటిస్తున్నాడు. ఈ చిత్రంలో మీనాక్షి చౌదరి ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది.

## దేవరకొండతో ప్రశాంత్ నీల్ భేటీ

### సినిమా కోసమేనా అన్న ఊహాగానాలు

కెరీర్ పరంగా బిగ్గెస్ట్ సక్సెస్ కోసం ఎదురుచూస్తున్నారు నటుడు విజయ్ దేవరకొండ ఇటీవల 'ఫ్యామిలీస్టార్'గా ప్రేక్షకుల ముందుకు వచ్చినప్పటికీ ఆశించిన ఫలితాన్ని అందుకోలేకపోయారు. ప్రస్తుతం ఆయన దృష్టి గౌతమ్ తిన్ననూరి ప్రాజెక్ట్‌పైనే ఉంది. ఇదిలా ఉండగా, ఇటీవల హైదరాబాద్ వచ్చిన ప్రముఖ దర్శకుడు ప్రశాంత్ నీల్ ఆయన్ని కలిశారు. దీంతో వీరిద్దరి కాంబోలో కొత్త ప్రాజెక్ట్ ఉండొచ్చని పలు కథనాలు చక్కర్లు కొట్టాయి. అయితే, అందులో నిజం లేదని వాళ్ల టీమ్స్ క్లారిటీ ఇచ్చాయి.'సలార్'తో గతేడాది విజయాన్ని అందుకున్నారు దర్శకుడు ప్రశాంత్ నీల్. ప్రభాస్ హీరోగా నటించిన ఈ చిత్రం ప్రపంచవ్యాప్తంగా దాదాపు రూ.700 కోట్లకు పైగా వసూళ్లు రాబట్టి ఘన విజయాన్ని అందుకుంది. దీనికి సీక్వెల్‌గా 'సలార్ శౌర్యంగపర్వం' రూపుదిద్దుకోనుంది. ఎపిక్ యాక్షన్ మూవీగా సిద్ధం కానున్న ఈ ప్రాజెక్ట్‌లో విజయ్ దేవరకొండ అతిథి పాత్రలో కనిపించనున్నట్లు ప్రచారం జరుగుతోంది. 'సలార్ 2' చివర్లో కనిపిస్తారని.. ఆయన రోల్ సినిమాలో ఆసక్తిగా ఉండనుందని టాక్. దీనిపై టీమ్ నుంచి ఇప్పటి వరకూ ఎలాంటి అధికారిక ప్రకటన వెలువడలేదు. ఈ నేపథ్యంలో వీరిద్దరూ కలిసింది కొత్త సినిమా కోసం కాదని.. 'సలార్ 2' కోసమేనని పలువురు అంటున్నారు.

## దీపక్ పరంబోల్‌తో అపర్ణాదాస్ ఏడడుగులు



'ఆదికేశవ'తో తెలుగువారికి సుపరిచితురాలైన నటి అపర్ణాదాస్. హీరో సోదరి పాత్రలో నటించి, ఇక్కడి ప్రేక్షకులను అలరించారు. తాజాగా వివాహ బంధంలోకి అడుగుపెట్టారు. 'మంజుమ్మెల్ బాయ్స్'తో ఇటీవల విజయాన్ని అందుకున్న మలయాళీ నటుడు దీపక్ పరంబోల్‌తో ఆమె ఏడడుగులు వేశారు. కేరళలోని గురువాయూర్ దేవాలయంలో బుధవారం ఉదయం వీరి పెళ్లి ఘనంగా జరిగింది. ఇరు కుటుంబాల పెద్దలు, సన్నిహితులు ఈ వేడుకకు హాజరయ్యారు. దీనికి సంబంధించిన ఓ ఫొటో తాజాగా నెట్టింట వైరల్‌గా మారింది. నెటిజన్లు కొత్త జంటకు శుభాకాంక్షలు చెబుతున్నారు. 'నాన్ ప్రకాశన్'తో నటిగా తెరంగేట్రం చేశారు అపర్ణాదాస్. 2019లో విడుదలైన 'మనోహరమ్' హీరోయిన్‌గా ఆమెకు మంచి పేరు తెచ్చిపెట్టింది. ఈ సినిమా చిత్రీకరణ సమయంలోనే దీపక్ పరంబోల్‌తో ఆమెకు పరిచయం ఏర్పడింది. అది ప్రేమగా మారి.. పెద్దల అంగీకారంతో ఇప్పుడు పెళ్లి చేసుకున్నారు. 2023లో విడుదలైన 'డాడా' అపర్ణాదాస్ కెరీర్‌లో సూపర్‌హిట్‌గా నిలిచింది. ప్రస్తుతం ఆమె మలయాళంలో తెరకెక్కుతోన్న 'ఆనంద్ శ్రీబాల' కోసం వర్క్ చేస్తున్నారు.

Printed, Published & Owned by B. Srinivas, Printed at Sree Seshasai EnterprisesPlot no. 98/1, Co-operative Industrial Estate,Gandhi Nagar, near Balanagar Medchel -Malkajgiri Dist.Hyderabad 500037 (T.S). Published at Plot S11, 3rd Floor, Ballard estate Margadarshi building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B. Srinivas, RNI NO. APTEL /2003/11288, CELL : +91 80742 79741